




19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 01-02-2026 పేజీలు : 26


# ఘనంగా ముగిసిన విశాఖ ఉత్సవాలు

- లోపాలు ఉంటే సరిదిద్దుకుంటాం... భవిష్యత్తులో మరింత ఘనంగా నిర్వహిస్తాం
- వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం, అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేత
- అలరించిన ఆర్పీ పట్నాయక్, మాళవిక కన్సర్ట్

2 లో



## అంబటి పై దాడి

## తీవ్రంగా ఖండిస్తున్నాం

- ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే దాడి చేస్తారా
- నాడు వంగవీటి రంగా, ముద్రగడ..నేడు అంబటిపై దాడి
- తిరుమల లడ్డూ అంశాన్ని డైవర్ట్ చేయడానికే ఈ దాడి
- పోలీసులు బందోబస్తుకు వచ్చారా? లేక టీడీపీకి సహకరించారా?



2 లో

## సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

- వెదురుపల్లిలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ..



4వ పేజీలో

# జీవీఎంసీలో గబ్బిలాలు

- ఇదీ జీవీఎంసీ ఇంజినీర్ల తీరు
- కార్పొరేషన్‌ని వదిలివెళ్లేందుకు ఇష్టపడని ఉద్యోగులు
- డీఈలుగా ప్రమోషన్ వచ్చినా వదులుకుంటున్న వైనం
- ఒకే విభాగంలో ఏళ్ల తరబడి పాతుకుపోయిన సిబ్బంది

(వార్త 6వ పేజీలో )



## డిప్యూటీ సీఎం వద్దకు చేరిన కేజీహెచ్ పంచాయతీ..!!

- కేజీహెచ్ వైద్యుల నిర్వాకం పై డిప్యూటీ సీఎం కు బాధితురాలు ఫిర్యాదు
- వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తన బిడ్డ మృతి చెందాడని ఆరోపణ
- తనకు న్యాయం చేయాలని వినతి
- స్పందించిన డిప్యూటీ సీఎం
- సోమవారం తన కార్యాలయానికి బాధితురాలిని తీసుకు రావాలని అధికారులకు ఆదేశం

2వ పేజీలో



# డిప్యూటీ సీఎం వద్దకు చేరిన కేజీహెచ్ పంచాయతీ..!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖ కేజీహెచ్ లో వరుసగా జరుగుతున్న సంఘటనల పై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చిపడుతున్నాయి.ముఖ్యంగా కిందిస్థాయి సిబ్బంది నిర్వాకం పై ఆరోపణలు వస్తున్నాయి.కేజీహెచ్ కు వచ్చే రోగుల నుంచి బలవంతంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు పలువురు భాదితులు బహిరంగంగా ఆరోపణలు చేయడం జరిగింది. కేజీహెచ్ సూపరింటెండెంట్ అక్కడ జరుగుతున్న వ్యవహారాల పై స్పందించకుండా , అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి పై తగు చర్యలు తీసుకోకుండా మేరహక వైఖరి ప్రదర్శిస్తుండటం ఇప్పుడు పలు విమర్శలకు తావిస్తోంది.ఇటీవల అక్కడ ఓ మహిళ డెలివరీ సమయంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా బిడ్డ మృతి చెందడం పై భాదితులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తమకు న్యాయం జరగాలని ఆందోళన చేసిన ప్రయోజనం లేకుండా పోయింది.సమయానికి సరైన వైద్యం అందించక పోవడంతో బిడ్డ గర్భంలోనే మృతి చెందినట్లు బాధిత మహిళ తీవ్రంగా ఆరోపించారు.అయితే ఇదిలావుండగా మూడు రోజుల క్రితం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశాఖ పర్యటనకు వచ్చి,తన పర్యటన ముగించుకుని తిరిగి వెళ్తున్న సమయంలో విమానాశ్రయంలో భాదితురాలు కలసి తనకు జరిగిన అన్యాయాన్ని తెలియజేసి, తనకు న్యాయం చేయాలని అభ్యర్థించడం జరిగింది.దీని పై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం రాష్ట్ర సచివాలయంలో గల తన కార్యాలయానికి ఆమెను తీసుకు రావాలని అధికారులను ఆదేశించడం జరిగింది.బాధిత మహిళతోపాటు ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి గర్భస్థ శిశువు మృతికి సంబంధించి వివరాలు తెలుసుకొనున్నారు.



### కేజీహెచ్ సిబ్బంది నిర్లక్ష్యంతో నా బిడ్డను కోల్పోయాను..

విశాఖ కేజీహెచ్ వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా కారణంగా గర్భంలోనే తన శిశువు మృతి చెందిందని బాధిత మహిళపట్నాల ఉమాదేవి డిప్యూటీ సీఎం ముందు వాపోయింది.గత ఏడాది డిసెంబర్ మొదటి వారంలో కాన్పు నిమిత్తం కేజీహెచ్ లో చేరగా.. వైద్యులు, సిబ్బంది తన పట్ల, తన కుటుంబ సభ్యుల పట్ల నిర్లక్ష్యంగా, ఎంతో అమానవీయంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారు. కాన్పుకి ఇచ్చిన గడువు పూర్తయ్యిందని తెలిపినప్పటికీ సాధారణ కాన్పు పేరిట నరకం చూపించారని, తన పరిస్థితి అందోళనకంగా ఉందని కుటుంబ సభ్యులు పదేపదే చెప్పినా వినిపించుకోలేదని తెలిపారు. పైగా తన కుటుంబ సభ్యులను తీవ్ర పదజాలంతో దూషించారని, కాన్పు సమయంలో తన గుండెల పైకి ఎక్క కూర్చుని సాధారణ కాన్పు పేరిట అమానవీయంగా ప్రవర్తించారని వాపోయారు. చివరి నిమిషం వరకు సిజేరియన్ నిర్ణయం తీసుకోకపోవడం కారణంగా మృత శిశువుకి జన్మనివ్వాల్సి వచ్చిందని ఆమె చెప్పారు. కేజీహెచ్ సిబ్బంది తీరుతో శారీరక హింసతోపాటు జీవితకాలం మనో వేదన మిగిల్చిందంటూ తన గోడు వెళ్లబోసుకున్నారు. తన లాంటి దుస్థితి మరో మహిళకు రాకుండా వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. ఆ మహిళ వేదన విని చలించిన పవన్ కళ్యాణ్ ప్రభుత్వం తరఫున తగిన భరోసా ఇవ్వాలని నిర్ణయించారు.

### అసలేం జరిగిందంటే ?..

సింహాచల ప్రాంతానికి చెందిన పట్నాల ఉమాదేవి డెలివరీ నిమిత్తం గోపాలపట్నం లో గల గవర్నమెంట్ హాస్పిటల్ కి డిసెంబర్ ఒకటో తేదీన వెళ్లడం జరిగింది. అక్కడ డెలివరీ లేట్ కావడంతో డాక్టర్ పరీక్షించగా, డెలివరీ డేట్ దాటిందని ఖచ్చితంగా కేజీహెచ్ కి వెళ్తే అక్కడ అన్ని సౌకర్యాలు ఉంటాయి అక్కడికి వెళ్ళమని డాక్టర్ సిఫార్సు చేయడం జరిగింది. వెంటనే ఆమె స్థానిక ఆశా వర్కర్ సహాయంతో అంబులెన్స్ లో కేజీహెచ్ కి రావడం జరిగింది. లో వైద్య సిబ్బంది ఆమెకు అన్ని రకాలుగా పరీక్షలు నిర్వహించి కొన్ని ఇంజక్షన్ లు ఇవ్వడం జరిగింది.అలాగే మరికొన్ని పరీక్షల కోసం రక్తం తీస్తుండగా బయటకు ఎక్కువ రక్తం పోవడంతో ఆమె ఆందోళన చెందింది.అదే విషయం ఆమె తల్లి గట్టిగా నిలదీసి అడిగేసరికి అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ఆమె తల్లిని చివాట్లు పెట్టి బయటకు పంపించేశారు.అక్కడ వార్డులో ఉన్న డాక్టర్ కి ఆమె తల్లి ఈ విషయమై ఫిర్యాదు చేయడం జరిగింది.అయినా వారి గోడు ఎవరు వినిపించుకోలేదు.తర్వాత ఆ మహిళ ఇబ్బందులు పడుతుంటే సరిగా పట్టించుకోలేదని ఆమె బంధువులు వైద్య సిబ్బందిని గట్టిగా నిలదీసి అడిగారు. అక్కడ ఉన్న మహిళా వైద్య సిబ్బంది చాలా దారుణంగా మాట్లాడుతూ మీకు నచ్చితే ఇక్కడ ఉంచండి లేకపోతే వెంటనే ఆమెను బయటికి తీసుకెళ్ళిపోండంటూ చాలా వ్యంగంగా మాట్లాడడం జరిగింది. తర్వాత డెలివరీ కోసం ప్రయత్నం చేస్తున్న సమయంలో బేబీ హెడ్ బయటికి రాపోవడంతో వైద్య సిబ్బంది చాలా అవస్థలు పడ్డారు.అప్పటికే ఆ మహిళకు చాలా నొప్పులు రావడం జరిగాయి.తన కడుపులో ఉన్న బేబీ మూమెంట్స్ తనకు స్పష్టంగా తెలుస్తూనే ఉన్నాయి. బేబీ హెడ్ బయటికి రాకపోవడంతో తన కడుపుపైకి ఎక్కి 15 నిమిషాల పాటు గట్టిగా నొక్కడం జరిగిందని ఆమె సూపరింటెండెంట్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆ సమయంలో తనకు సరిగా ఊపిరి అందలేదని తనకు ఆక్సిజన్ పెట్టడం కూడా జరిగిందన్నారు.తర్వాత సీనియర్ డాక్టర్ వచ్చి బిడ్డను బయటకు తీయడం జరిగిందని తెలియజేశారు.అయితే అప్పటికి బిడ్డ బ్రతికి ఉంది లేదో తనకు తెలియజేయలేదని అన్నారు. కాసేపటి తర్వాత బిడ్డ చనిపోయినట్లు తమకు తెలియజేశారని వెల్లడించారు.ఇందులో ఇద్దరు వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు పుట్టిన బిడ్డ చనిపోయినట్లు ఆమె ఆరోపించారు. ఈ విషయమై కేజీహెచ్ సూపరింటెండెంట్ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు.దీంతో జిల్లా కలెక్టర్ కు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అలాగే మెయిల్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అదేవిధంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.తనకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని ఆమె తెలిపారు.

### నేరుగా డిప్యూటీ సీఎం కు పిర్యాదు..

అయితే అటు జిల్లా కలెక్టర్ కానీ, కేజీహెచ్ సూపరింటెండెంట్ కానీ తన పిర్యాదు పై కనీసం స్పందించకుండా నిర్లక్ష్యం వహించడం పై న్యాయ పోరాటం సాగించారు. ఆమె పోరాటానికి ప్రజల నుంచి కూడా మద్దతు వచ్చింది.విపక్ష పార్టీలు కూడా ఆమెకు న్యాయం చేయాలని నినదించడం జరిగింది. కానీ అటు ప్రభుత్వం కానీ, కేజీహెచ్ యాజమాన్యం కానీ స్పందించకుండా విధులలలో నిర్లక్ష్యం వహించిన వైద్య సిబ్బందిని వెనుకేసుకురావడం జరిగింది. అయినప్పటికీ ఆమె తన పోరాటాన్ని ఆపలేదు.విశాఖ పర్యటనకు వచ్చి తిరివి వెళ్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను విమానాశ్రయంలో కలిసి ఆమె తన గోడు వెళ్లబోసుకోవడం జరిగింది. పవన్ కళ్యాణ్ ఆమె చెప్పిందంతా విని తప్పకుండా ఆమెకు న్యాయం జరుగుతుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ నెల 2 వ తేదీన రాష్ట్ర సచివాలయంలో తన కార్యాలయానికి ఆమెను తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. పవన్ కళ్యాణ్ స్పందనతో ఇప్పటికైనా అనేక న్యాయం జరుగుతుందా లేదా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# అంబటి పై దాడి తీవ్రంగా ఖండిస్తున్నాం

- అంబటిపై దాడి ఘటనలో పవన్ కళ్యాణ్ స్టాండ్ చెప్పాలి
- డీజీపీ కార్యాలయానికి సమీపంలోనే దాడి జరగడం శాంతిభద్రతల వైఫల్యం
- మాజీ మంత్రి ఇంటిపైనే దాడి జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటి?
- ప్రశ్నించే కంఠాన్ని మూయాలనే ప్రయత్నాన్ని వైయస్ఆర్‌సీపీ సహించదు
- సద్దాం, గడ్డాఫీ గతే చంద్రబాబుకు కూడా తప్పదు

**విశాఖ సిటీ, జనవరి 31, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడిని వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన ఆయన, అంబటి రాంబాబు నివాసంపై టీడీపీ గూండాలు చేసిన దాడి రాష్ట్రంలో జంగిల్ రాజ్ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను అణిచివేయాలనే ఉద్దేశంతోనే ఈ దాడి జరిగిందని ఆయన ఆరోపించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ గూండాలు, కార్యకర్తలు దాడి చేసి ఆయన కుటుంబ సభ్యులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేశారు. ఆయన నివాసం ఎదురుగా ఉన్న పార్టీ కార్యాలయాన్ని పూర్తిగా ధ్వంసం చేసి, ఈ రాష్ట్రంలో మళ్లీ జంగిల్ రాజ్ నడుస్తోందని స్పష్టంగా చూపించారని ఆయన మండిపడ్డారు.



### మొన్న వంగవీటి..

### ఇవాళ అంబటి రాంబాబు..

వైయస్ఆర్‌సీపీ ఆవిర్భావం నుంచి అంబటి రాంబాబు పార్టీ వాయిస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారన్న కారణంతో ఆయన్ను హతమార్చాలని కుట్రలు చేస్తున్నారు. 1988లో ప్రతిపక్షంలో ఉన్న వంగవీటి మోహన్‌రంగా అప్పటి టీడీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే హత్య చేశారు. 2016లో తునిలో ముద్రగడ పద్మనాభం టీడీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టి వేధించారు. ఆయన భార్య, పిల్లలను బూతులు తిట్టి, ఆయన్ను చంపేందుకు ప్రయత్నించారు. ఇవాళ అదే తరహాలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని ప్రశ్నిస్తున్నారని అంబటి రాంబాబును హత్య చేయాలని ప్రయత్నించారని గుడివాడ ఆరోపించారు.

### హత్య చేసేందుకే ఇంట్లోకి వచ్చారు

తిరుమల లడ్డూ అంశంపై ప్రశ్నించినందుకు లేనిపోని తప్పుడు కేసులు పెట్టారు. వాటిని డైవర్ట్ చేయడానికి ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలపై ప్రశ్నలు లేవనెత్తితే, చివరికి అంబటి రాంబాబును హత్య చేసేందుకు టీడీపీ మూకలు ఇంట్లోకి వచ్చి దాడికి దిగారు. ఇంటిలోపలికి పచ్చమూకలు చొరబడి అంబటి భార్య, పిల్లలను తీవ్ర భయాందోళనకు గురి చేశారు. పోలీసులు అక్కడికి బందోబస్తు కోసం వచ్చారా? లేక హత్య జరుగుతుంటే టీడీపీ శ్రేణులకు సహకరించేందుకే వచ్చారా? ఈ ఘటనపై పవన్ కళ్యాణ్ స్పందించాలి. జనసేన స్టాండ్ ఏంటో చెప్పాలి

### సామాన్యుల పరిస్థితి ఏంటి?

గుంటూరు నగరంలో, రాజధానికి కూతవేటు దూరంలో, డీజీపీ కార్యాలయానికి సమీపంలోనే ఈ స్థాయిలో దాడులు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు. మాజీ మంత్రి ఇంటిపై దాడి చేసి హత్య చేయాలని ప్రయత్నిస్తే సామాన్యుల పరిస్థితి ఏంటి? రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఏమిటి?. ప్రతి దానికి ఖర్మఫలం ఉంటుంది. అది తిరిగి మీవైపే వస్తే ఎలా ఉంటుందో వైయస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చాక రుచి చూపిస్తాం. అంబటి రాంబాబుపై దాడిని వైయస్ఆర్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ ఘటనను విడిచిపెట్టే ప్రసక్తే లేదు అని అంబటి రాంబాబు ఎప్పుడూ తప్పుడు మాటలు మాట్లాడలేదు. ఆయన మాటల్లో వ్యంగ్యం ఉంటుంది తప్ప ఎవరినీ కించపరచరు. ఇటీవల సంక్రాంతి రోజున ఈ ప్రభుత్వ విధానాలను ఎండగట్టే కార్యక్రమం చేపట్టారు. ఆయన విడుదల చేసిన పాటపై ఈ ప్రభుత్వానికి కోపం వచ్చి, ప్రశ్నించే కంఠాన్ని మూయాలనే ఉద్దేశంతో ఈ దాడికి పాల్పడ్డారు. సద్దాం హుస్సేన్‌కు, గడ్డాఫీకి పట్టిన గతే చంద్రబాబుకు కూడా తప్పదు అని గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు.

# ఘనంగా ముగిసిన విశాఖ ఉత్సవాలు



**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** మొదటినుండి నిర్వహణ లోపాలతో అనేక ఆరోపణలు ఎదుర్కొంటూ అత్యంత కేవలం గా నిర్వహించిన విశాఖ ఉత్సవాలు ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు శనివారం సాయంత్రం బీచ్ రోడ్ లో ప్రధాని వేదిక వద్ద జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగాయి స్థానిక కళాకారులు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఆర్పి పట్నాయక్ మాళవిక ఆధ్వర్యంలో సాగిన కాన్సెప్ట్ ప్రజలను ఉరవృతలోగించి విశేషంగా ఆకర్షించారు 8 రోజులపాటు నిర్వహించిన ఉత్సవాలలో పాల్గొన్న వివిధ కళాకారులను సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టూరిజం శాఖ మంత్రి కందులు దుర్గేష్ ఆదేశాల మేరకు ఆహ్లాదకర వాతావరణంలో అధికారుల సమన్వయంతో విశాఖ ఉత్సవాలు నిర్వహించామని ఎక్కడైనా చిన్నచిన్న లోపాలు జరిగి ఉంటే వాటిని గమనించి సరిదిద్దుకుంటామని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఏర్పాట్లతో విశాఖ ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆర్.కె. బీచ్ తో పాటు, భీమిలి బీచ్ లో ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. రంగోలి, వంటల పోటీలు, వాలీబాల్, కబడ్డీ వంటి బీచ్ స్పోర్ట్స్, కిడ్స్ ఒలింపియాడ్, పడవ పోటీలు నిర్వహించామని ప్రజలు ఉత్సాహంగా భాగస్వామ్యం అయ్యారని గుర్తు చేశారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వేడుకల నిర్వహణలో సహకరించిన, కీలకంగా వ్యవహరించిన అధికారులకు, నిర్వాహకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆయనతో పాటు రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి. విజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# వాల్తైర్ డివిజన్ కి నైన్ బెస్ట్ ఎఫిషియెన్సీ షీల్డ్స్



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 31, మేజర్‌న్యూస్:** వాల్తైర్ డివిజన్ నైన్ బెస్ట్ ఎఫిషియెన్సీ షీల్డ్స్‌ను సాధించింది. ఈస్ట్ కోస్ట్ రైల్వే, భువనేశ్వర్ "విసిష్ట్ రైల్ సేవ పురస్కార్--2025" ఉత్తమ ఎఫిషియెన్సీ షీల్డ్స్‌ను 20 విభాగాలలో ప్రకటించింది. వాల్తైర్ డివిజన్ వివిధ కార్యాచరణ సేవా డొమైన్‌లలో తన శ్రేష్టతను ప్రతిబింబిస్తూ, నైన్ బెస్ట్ ఎఫిషియెన్సీ షీల్డ్స్‌ను సాధించింది. అదనంగా, వాల్తైర్ డివిజన్‌లోని వివిధ విభాగాలకు చెందిన 18 మంది ఉద్యోగులు తమ తమ రంగాలలో చేసిన అత్యుత్తమ సేవలు అద్భుతమైన సహకారాన్ని గుర్తించి ప్రతిష్టాత్మక విశిష్ట్ రైల్ సేవ పురస్కార్--2025 కోసం ఎంపికయ్యారు. డివిజనల్ రైల్వే మేనేజర్, వాల్తైర్, లలిత్ బోహ్రా, డివిజన్ తరపున సంబంధిత బ్రాంచ్ అధికారులతో కలిసి ఉత్తమ ఎఫిషియెన్సీ షీల్డ్స్‌ను అందుకుంటారు. వాల్తైర్ డివిజన్‌కు లొగ్గున షీల్డ్స్ బెస్ట్ మెయింటెనెడ్ రన్నింగ్ రూమ్ - రాయగడ/వాల్తైర్ సివిల్ ఇంజనీరింగ్ షీల్డ్ పర్సనల్ షీల్డ్ సేల్స్ మేనేజ్మెంట్ షీల్డ్, సెక్యూరిటీ షీల్డ్, స్టోర్స్ డిపో ఆఫ్ ఎలక్ట్రిక్ లోకో షెడ్, వాల్తైర్ ట్రాక్ మెషిన్ షీల్డ్ వాల్తైర్ డివిజన్ ఇతర డివిజన్లతో కలిసి ఉత్తమ ఎఫిషియెన్సీ షీల్డ్స్‌ను సాధించారు. సిగ్నల్ టెలికాం డి ఆర్ ఏం లలిత్ బోహ్రా అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన షీల్డ్ గ్రహీత విభాగాలందరినీ అభినందించారు.

# బీపీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- భవన యజమానులు నేరుగా లేదా టెక్నికల్ పర్సన్ ద్వారా బిపిఎస్ పోర్టల్ దరఖాస్తు చేసుకునే అవకాశం
- బిపిఎస్ పథకానికి ఆఖరు తేది 2026 మార్చి 11
- జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర్ రావు



**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** నగరంలో అనధికారికంగా , అనుమతి లేకుండా నిర్మించిన భవనాలకు , అనుమతి పొందిన విరుద్ధంగా నిర్మించిన భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం భవనాల క్రమబద్ధీకరణ పథకం--2025ను అమలులోకి తీసుకువచ్చిందని, ఈ అవకాశాన్ని భవన యజమానుదారులు వారి భవనాల క్రమబద్ధీకరణకు లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్స్ ద్వారా లేదా ఇప్పుడు ప్రత్యేకించి భవన యజమానుదారులు నేరుగా బీపీఎస్ పోర్టల్ (bps.ap.gov.in) ద్వారా దరఖాస్తు చేసుకునే సదవకాశాన్ని ఆఖరు తేదీ అయిన మార్చి 11 లోగా దరఖాస్తు చేసుకొని ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్ రావు పత్రిక ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. ఈ పథకం 1జనవరి85 తర్వాత మరియు 31ఆగస్టు 2025కు ముందు నిర్మించబడిన భవనాలకు వర్తిస్తుందని, ఇది అన్ని మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర్ పంచాయతీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలోని గ్రామ పంచాయతీలు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ పరిధిలో అమలులో ఉంటుందన్నారు. అలాగే నగర ప్రజలు లైసెన్స్ పొందిన టెక్నికల్ పర్సన్ ద్వారా లేదా నేరుగా బీపీఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. పెనాల్టీ రుసుము వివరాల కొరకు ఆన్లైన్ పోర్టల్‌లోని ద్వారా గాని లేదా మీ సచివాలయ వార్డ్ ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రటరీ ను సంప్రదించాలని ఆయన తెలిపారు. మీ యొక్క దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా కనీస రుసుము రూ.10,000/- చెల్లించి సమర్పించాలని, దరఖాస్తు సమర్పించు సమయంలో భవన ప్లాను వివరాలు అందుబాటులో లేనిచో తరువాత జతపరిచే వెసులుబాటు ఉందన్నారు. BPS-2025 లో దరఖాస్తు సమర్పించడానికి ఆఖరి తేది 11మార్చి. అర్హులైన భవన యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని చీఫ్ సిటీ ప్లానర్ నగర ప్రజలకు తెలియజేశారు.

# జీవీఎంసీలో 13 మంది ఉద్యోగుల పదవీ విరమణ

- ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి
- జీవీఎంసీ అదనపు కమిషనర్ పీ.ఎం. సత్యవేణి





**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ పి ఎమ్.సత్యవేణి పేర్కొన్నారు. శనివారం ఆమె మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులను జీవీఎంసీ అదనపు కమిషనర్ (రెవెన్యూ) డి.వి రమణమూర్తి, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్. శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్. వి.నరేష్ కుమార్ లతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ పీఎం. సత్యవేణి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబము కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న రెవిన్యూ ఆఫీసర్ ఎం శ్రీకాంత్, పర్యవేక్షకులు ఇ.వి. శ్రీనివాసరావు, ఎం.మణిభూషణ్ రావు లతో పాటు వివిధ హోదాలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న మొత్తం 13 మంది ఉద్యోగ విరమణ పొందారని, వారందరి శేష జీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ ఆఫీసర్ శ్రీకాంత్, పర్యవేక్షకుల శ్రీనివాసరావు, మణిభూషణరావు సేవలను గుర్తు చేస్తూ వారి అపారమైన అనుభవం జీవీఎంసీ కి ఎంతో అవసరమని, అవసరమైతే తోటి ఉద్యోగులకు వారి సూచనలు సలహాలు ఇవ్వాలని ఆమె కోరారు. అలాగే నగర పరిశు భ్రతకు పారిశుధ్య కార్మికుల కృషి ఎనలేనిదని, వారి వల్లనే నగరం పరిశు భ్రత చెందుతుందని తెలిపారు. అనంతరం అదనపు కమిషనర్ (రెవిన్యూ) డి. వి. రమణమూర్తి మాట్లాడుతూ జీవీఎంసీ ఉన్నతకి సుదీర్ఘకాలం పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరూ తమ శేష జీవితాన్ని ఎంతో సంతోషంగా గడపాలని ఆయన తెలిపారు. తదుపరి డిసిఆర్ మాట్లాడుతూ దిగువ స్థాయి నుండి పై స్థాయి వరకు నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులు వారి వారి స్థాయిని బట్టి జివిఎంసి కి ఎంతో సేవ చేశారని కొనియాడారు. అలాగే ఉద్యోగ విరమణ పొందిన తర్వాత ప్రతి ఒక్కరూ తమతమ అభిరుచులకు అనుగుణంగా సమాజసేవ, దైవత్వం లేదా ఏదైనా పని కల్పించుకొని తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలన్నారు. ఉద్యోగుల సేవలను తెలియజేస్తూ జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి తదితరులు తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్లు చేతుల మీదుగా ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ సుమారు రూ. 92 లక్షల 48 వేలను అందించి పూలమాలలతో సత్కరించి, నూతన వస్త్రాలను, జ్ఞాపికలతో అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి సూపరింటెండెంట్ లు రియాజ్, సన్యాసిరావు, శ్రీనివాసరావు, జెమ్స్ యూనియన్ నాయకులు, జివిఎంసి ఉద్యోగులతో పాటు మాజీ ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి కొళాయి ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఆరిలోవ, జనవరి 31, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు పెదగదిలి కొండవాలు ప్రాంతం ఈశ్వరదేవి నగర్ లో 6 లక్షలు రూపాయలు తో నిర్మించిన వాటర్ పైలట్ స్కీమ్ ను ప్రారంభించారు. ఈ ప్రాంతంలో కొళాయి లుద్వారా వచ్చిన నీరు సరిపోవుట లేదని నీటి కొరకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్య ను శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కు తెలియజేసిన వెంటనే వాటర్ సప్లయ్ అధికారులు కు వెంటనే ఈ ప్రాంతం లో సుమారు 6 లక్షలు రూపాయలు తో వాటర్ పైలట్ స్కీమ్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టు వలన కొండపైన ఉంటున్న వారికి మంచి నీటి సమస్య తీరుతుంది అని రోడ్లు, కాలువలు, రిటైనింగ్ వాల్స్ పనులు జరుగుచున్నాయని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నాదృష్టికి తెస్తే వెంటనే పరిస్థితిలో ఇస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసి రావు, అధ్యక్షులు, ఒమ్మి అప్పలరాజు,వార్డు ఇంచార్జి గాడి సత్యం, పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, సెక్రటరీ పోతిన భరత్, 13 వ వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, నాయ కులు కాకి గంగరాజు, బుడుమూరి గోవింద్, పరదేశి ఆనంద్, జనసేన నాయకులు దూళి రఘు, బాదురు బాలరాజు, ఒమ్మి రాజు, దువ్వి సంతోష్, రాపర్తి గణపతి,అదికసంఖ్యలో మహిళలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## 12 వ వార్డు లో పెన్షన్లు అందజేత

**- ఎమ్మెల్యే వెలగపూడి**



**ఆరిలోవ, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లును జీవీఎంసీ,12వ వార్డు సాలిపేటలో శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు లబ్ధిదారులు ఇంటికి వెళ్లి బోర సాయి తేజ (వికలాంగుడు) 6 వే లరూపాయలు కొయ్యన కొండమ్మ (విడో)కు 4వేల రూపాయలు కాలనీలో ఉన్న పెన్షన్ లబ్ధిదారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసి రావు, వార్డు అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, వార్డు సెక్రటరీ పోతిన భరత్, వార్డ్ ఇంచార్జి గాడిసత్యం, పార్లమెంట్‌ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, 13 వ వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, కాకి గంగరాజు, బుడుమూరి గోవింద్, దూళిరఘు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్థ సారథి మిశ్ర ఐఏఎస్ రచించిన యూత్ అండ్ ట్రూథ్ పుస్తకాన్ని వి సి ఆవిష్కరణ




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 31, మేజర్‌న్యూస్:** డా. పార్థ సారథి మిశ్ర ఐఏఎస్ రచించిన యూత్ అండ్ ట్రూథ్ పుస్తకాన్ని శనివారం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి.రాజశేఖర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. డా. పార్థ సారథి మిశ్ర ఐఏఎస్ ప్రస్తుతం ఒడిశా ప్రభుత్వంలో పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ కమ్ అడిషనల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా డా. పార్థ సారథి మిశ్ర మాట్లాడుతూ ప్రస్తుత జనరేషన్ నూతన విద్యావిధానం కు అనుగుణంగా ఎప్పటికప్పుడు వారి నిపుణతను మరింతగా మెరుగు పరుచుకుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు సిద్ధం గా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రగతిని డాక్టర్ పార్థసారథి మిశ్రాకు ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్ వివరించారు. డా.పార్థ సారథి మిశ్ర ను ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున సత్కరించారు. ఈ కార్యాక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య హరనాథ్ మరియు ఎన్.ఎస్.ఎస్ సమన్వయ కర్త ఆచార్య సింహాచలం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## యలమంచిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా

**- పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిది, జనవరి 31, మేజర్‌న్యూస్:** యలమంచిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొని నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రాజనా మాణిక్యాల రావు కు వృద్ధాప్య పించను కింద 4000/- వేల రూపాయలు రాజనా వరలక్ష్మి కి దివ్యాంగుల పెన్షన్ కింద 6,000/- వేల రూపాయలు, నక్క కాంతం కు వితంతు పెన్షన్ కింద 4,000/- వేల రూపాయలు, లబ్ధిదారురాలకు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక బద్రత పథకం కింద అందజేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి నెలా ఒకటవ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, ఫిబ్రవరి 1వ తేదీన ఆదివారం సెలవు దినం కావడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందుగానే శనివారం జనవరి 31 శనివారం నాడు పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,54,881 మంది లబ్ధిదారులకు 107.86 కోట్లు రూపాయలు పింఛన్ల రూపంలో అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం. ప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్ట్ మేనేజర్ ( పించన్లు) రత్న ప్రభ, తహసిల్దార్ వరహాల రావు , ఎంపీడీఓ కొండలరావు, ఎంపీపీ శేషగిరిరావు, గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



**పరవాడ, జనవరి 31, మేజర్‌న్యూస్:** పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామంలో వృద్ధులు, వితంతువులకు మరియు వికలాంగుల పెన్షన్ లబ్ధిదారుల ఇంటి ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంచకర్ల. ఫిబ్రవరి ఒకటవ తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పంచకర్ల అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ నాయుడు, సెక్రటరీ రజినీ , సచివాలయం సిబ్బంది, ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బుగుడి రామ గోవింద్ మరియు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

# సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

**- వెదురుపల్లిలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ..**

**: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూనే మరోవైపు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శనివారం అనకాపల్లి జిల్లా, నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు గ్రామంలోని ఇంటింటికీ స్వయంగా వెళ్లి, అవ్వాతాతలను, ఇతర లబ్ధిదారులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. రేపు ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను లబ్ధిదారుల చేతికి అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా ఒకటవ తేదీనే పింఛన్లు అందించడాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, సెలవు రోజులు వచ్చినప్పటికీ పేదలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని వివరించారు. నాతవరం మండలం, వెదురుపల్లి పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పీకర్ తెలిపారు. వెదురుపల్లి గ్రామంలో ఇప్పటికే మూడు రోడ్ల నిర్మాణానికి రూ. 88 లక్షలు వెచ్చించి పనులు పూర్తి చేశామన్నారు. నాతవరం మండలంలో సిసి రోడ్లు, డ్రైన్లు, స్మశానాల అభివృద్ధికి సంబంధించి 167 ఉపాధి హామీ పనులకు సుమారు రూ. 15 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. తాజాగా నాతవరం మండలానికి రూ. 5 కోట్ల 24 లక్షలు కేటాయించగా, అందులో వెదురుపల్లి పంచాయతీకి రూ. 12 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 62,94,832 మంది పింఛనుదారులకు నెలకు రూ. 2,724 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు స్పీకర్ వివరించారు. అనకాపల్లి జిల్లాలో 2,54,881 మందికి రూ. 107.87 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలో 41,372 మందికి రూ. 17.58 కోట్లు, నాతవరం మండలంలో 10,961 మందికి రూ. 4.58 కోట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఒక్క వెదురుపల్లి పంచాయతీలోనే 234 మంది లబ్ధిదారులకు రూ. 9.52 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. వెదురుపల్లి గ్రామంలో మొత్తం 1516 జనాభా ఉండగా, వీరిలో పురుషులు 743, మహిళలు 773 మంది ఉన్నారు. గ్రామంలో 561 ఇళ్లు, 546 రేషన్ కార్డులు ఉన్నాయని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, గ్రామ పార్టీ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన హోం మంత్రి అనిత





**పాయకరావుపేట, జనవరి 31, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ పనులకు శనివారం రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూఎన్నికల సమయంలో రహదారి విస్తరణ పనులు చేస్తానని మాటిచ్చానని ఇచ్చిన మాట ప్రకారం రహదారి విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ. 5.25 కోట్ల నిధులతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల తరపున విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేట వై జంక్షన్ నుండి చూస్తే గౌతమ్ థియేటర్ జంక్షన్ కనిపించాలనేదే తన కల అని అన్నారు. పాయకరావుపేట అభివృద్ధిని అడ్డుకునే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. త్వరలోనే పాయకరావుపేట పట్టణంలో డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని అలాగే చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి అన్ని విధాల న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పాయకరావుపేట ప్రధాన రహదారి విషయంలో పార్టీలకు అతీతంగా అంతా సహకరించాలని కోరారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు పాయకరావుపేట శెట్టి బలిజ పేటలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో హోమ్ మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టి బాబు, టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, జనసేన నియోజకవర్గం కన్వీనర్ గెడ్డం బుజ్జి, టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,జనసేన సీనియర్ నాయకుడు తోట నగేష్,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు,సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్,బిజెపి నియోజకవర్గ కన్వీనర్ శ్రీ రంగం రమేష్,మజ్జూరి నారాయణరావు,గూటూరు శ్రీను,గొర్రెల రాజబాబు,మండల యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చెరకు పంట విస్తీర్ణం పెంచడానికి చర్యలు

**– ప్రభుత్వం ద్వారా సహకారం అందించడానికి కృషి – ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్**





**విజయనగరం, జనవరి 31 మేజర్ న్యూస్ :** జిల్లాలో చెరకు పండించే రైతులకు అవగాహన కలిగించి, చెరకు విస్తీర్ణాన్ని పెంచడానికి కృషి చేస్తామని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గతంలో చెక్కర కర్మాగారాలు పని చేసేటప్పుడు జిల్లాలో విరివిగా పండించే వారని, తిరిగి ఆ ప్రాంతాల్లో రైతులంతా చెరకు పండించేలా అవగాహన కలిగించవలసిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయ పడ్డారు. రైతుకు చెరకు సాగు వలన నష్టం జరగదు అనే భరోసా లభిస్తే ముందుకు వస్తారని, అందుకోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి చెరకు సాగు, రైతుల పరిస్థితులపై సంకిలి చెక్కర కర్మాగారం ప్రతినిధులు, చెరకు పండించే ప్రాంతాల్లోని ప్రజా ప్రతినిధులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంకిలి కర్మాగారం ఈ ఏడాది మూసివేస్తారనే వదంతులు వచ్చాయని, అది ఉత్తరాంధ్రకు భారీ నష్టమని, ఆ ఫ్యాక్టరీ కొనసాగాలంటే చెరకు ఉత్పత్తి పెరగవలసిన అవసరం ఉందని అన్నారు. రైతులకు అవగాహన కలిగించి ఈ ఏడాది 4 లక్షల టన్నుల వరకు కర్మాగారానికి వచ్చేలా కృషి చేస్తామని కర్మాగారం నుండి అందించవలసిన ఇన్పుట్స్ అందించాలని కోరారు. ముఖ్యమంత్రి దృష్టికి చెరకు రైతుల పరిస్థితుల్ని తీసుకువెళ్ళి ప్రభుత్వం నుండి సహకారం అందేలా కృషి చేస్తానని, త్వరలో మరో సమావేశం నిర్వహించు కొని ముందుకు వెళ్దామని తెలిపారు. సంకిలి కర్మాగారం ప్రతినిధులు మాట్లాడుతూ విజయనగరం, శ్రీకాకుళం, మన్యం జిల్లాల్లో చెరకు సాగు క్రమంగా తగ్గుతూ వస్తోందని, చెరకు నిర్వహణా వ్యయం అధికంగా ఉంటోందని, చేతికి డబ్బులు వచ్చే సరికి ఏడాది పాటు ఎదురు చూడవలసి వస్తోందని, రైతులుకు ఎక్కువ ఆదాయం వచ్చే మొక్క జొన్న, ఆయిల్ పామ్ వంటి పంటల వైపు మరలుతున్నారని వివరించారు. తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాల్లో డి.బి.టి ద్వారా రైతులకు ప్రభుత్వం నగదు జమ చేస్తోందని,మన రాష్ట్రంలో కూడా ఆ విధంగా ప్రోత్సహిస్తే రైతులు ముందుకు వస్తారని వివరించారు. మంచి విత్తనం, సబ్సిడీ, రుణాలు, రవాణా, లేబర్ తదితర సౌకర్యాలు కల్పించవలసి ఉందని తెలిపారు. చెరకు వాతావరణ పరిస్థితుల్ని తట్టుకొని నిలిచే పంట కనుక అన్ని విధాలుగా ప్రభుత్వం నుండి రైతుకు సహకారం అందిస్తే ముందుకు వస్తారని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ నుండి రైతుకు కొంత సహాయం అందించేవారని, దానిని నిలిపివేయడం వల్లనే రైతు ఆసక్తి చూపడం ఏదని అన్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వం కలిసి చర్చించుకొని, రైతుకు సహకారం అందిస్తేనే చెరకు రైతుకు మేలు జరుగు తుందని, అప్పుడే ఫ్యాక్టరీ ని నిలబెట్టుకోగలమని అన్నారు. మొక్కజొన్న పంట వలన లాభం ఉన్నప్పటికీ ఈ ఏడాది మార్కెట్ పడిపోయిందని, చెరకు రైతుకు ప్రోత్సాహం అందిస్తే స్థిరమైన లాభం వస్తుందని అభిప్రాయ పడ్డారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుకు, కర్మాగారానికి ఇద్దరికీ లబ్ది చేకూరేలా ఉండాలని, పంటల మార్పిడి వైపు రైతును మళ్ళించాలని, అందుకోసం అవగాహన కలిగిస్తామని తెలిపారు. విజయనగరం, శ్రీకాకుళం, మన్యం 3 జిల్లాల్లో 4000 హెక్టార్లలో చెరకు సాగు చేస్తున్నారని, అయితే కనీసం 10 వేల హెక్టార్లకు పెంచాలని, గతంలో సాగు చేసే ప్రాంతాల పై ఎక్కువ దృష్టి పెట్టాలని అన్నారు. నరసన్నపేట శాసన సభ్యులు బగ్గ రమణ మూర్తి మాట్లాడుతూ గతం లో రైతులతో సమావేశాలు నిర్వహించేవారని, ఫ్యాక్టరీ నుండి ఆర్థిక సహాయం అందించే వారని, ఇప్పుడు సకాలం లో కటింగ్ జరగడం లేదని, రైతుకు నమ్మకం పోయిందని, అందుకే చెరకు ఉత్పతి తగ్గిపోతోందని అన్నారు. రాజాం శాసన సభ్యులు కోండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ రైతుకు భరోసా కలిగించా లని, మంచి సీడ్ ఇవ్వాలని, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం కూడా అందించాలని ,అప్పుడే రైతుకు నమ్మకం కలిగి చెరకు సాగు చేస్తారని అన్నారు. బొబ్బిలి శాసన సభ్యులు బేబీ నాయన మాట్లాడుతూ 20 ఎకరలో తానూ చెరకు పండిస్తున్నానని, అనేక సమస్యలు ఎదుర్కోవడం జరుగు తుందని, సన్న, చిన్న కారు రైతులు ఇంకా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫిబ్రవరి లోనే ప్లాంటింగ్ చేయాలనీ, ఈ సమావేశం చాల ఆలస్యం అయ్యిందని, ఎప్పటికప్పుడు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలనీ తెలిపారు. జిల్లాలో ఏకైక వాణిజ్య పంట చెరకు అని, దీనిని ప్రోత్సహించవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో జేసి సేదు మాధవన్, శ్రీకాకుళం, మన్యం జేసిలు వర్చువల్‌గా హాజరైనారు. మూడు జిల్లాల వ్యవసాయ అధికారులు తారక రామారావు, అన్నపూర్ణ, త్రినాధ స్వామి, కేన్ డిప్యూటీ కమీషనర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నగర పంచాయతీ సమస్యలపై కౌన్సిలర్ల ఏకరువు



**నెల్లిమర్ల, జనవరి 31, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ సమస్యలపై కౌన్సిలర్లు ఏకరువు పెట్టారు. నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా మెప్మా, విద్యుత్, టిడ్కో అధికారుల తీరుపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, లెంక హైమావతి,కింతాడ కళావతి, నల్లి కృష్ణవేణి, తుమ్ము భారతి మాట్లాడుతూ మెప్మా లో అవినీతి ఆరోపణలపై తొలగించిన ఆర్ పి ని తిరిగి నియమించడం ఏమిటని ప్రశ్నించారు. అంతే కాకుండా గత సంవత్సరం తొలగించిన ఆర్పీ పాత సిఎంఎం తనపై దాడి చేసి డబ్బులు అడిగాడని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని చెప్పారు. అదేవిధంగా ఆర్పీ సంఘాల వద్ద డబ్బులు తీసుకుందని ఫిర్యాదు పై తొలగించినట్లు తెలిపారు. అయితే తొలగించిన అవినీతి కి పాల్పడ్డ ఆర్పీని కౌన్సిలర్లకు తెలియకుండా తిరిగి ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. కాగా ఆర్పీ వద్ద డబ్బులు తీసుకొని తిరిగి నియమించారని, ఆర్పీని తొలగించాలని కౌన్సిల్ తీర్మానం చేసినట్లు తెలిపారు. అలాగే ఆర్పీలకు కనీసం కౌన్సిలర్ల అంటె గౌరవం లేదన్నారు. అలాగే టిడ్కో 144లబ్ది దారులకు ఇల్లు క్యాన్సిల్ చేసిన వారికి ఇంతవరకు డబ్బులు చెల్లించలేదని, కాన్సిల్ చేసినప్పటికీ బ్యాంకు వారు నెలా వారి చెల్లింపులు జరపాలని ఒత్తిడి తీసుకు వస్తున్నారని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ నుంచి పూర్తి చేసిన ఇళ్లకు రూ. 2కోట్ల బిల్లులు చెల్లించలేదని కొత్త గా మంజూరైన ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని ఎలా అడుగుతారని ప్రశ్నించారు. జరజాపు పేట (పాత జగనన్న కాలనీ) ఎన్టీఆర్ కాలనీలో రెండు సార్లు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు దొంగతనం జరిగిందని దీనిపై విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టక పోవడం వల్ల కాలనీ వాసులు చీకటిలో మగ్గుతున్నారని వైస్ చైర్మన్ సముద్రపు రామారావు వెల్లడిం చారు. జరజాపుపేట గ్రామీణ గ్రంథాలయ భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కౌన్సిలర్లు కోరారు. మొయిద జంక్షన్‌లో చీకటిగా ఉన్న నేపథ్యంలో మధ్యలో పోల్ ఏర్పాటు చేసి లైట్లు వేయాలని కోరారు. సమా వేశంలో కమిషనర్ జనార్ధన రావు, వైస్ చైర్మెన్ సముద్రపు రామారావు పాల్గొన్నారు.

కూటమి నాయకులు తిరుమల లడ్డూ ప్రసాదాన్ని

# రాజకీయం చేయడం సిగ్గుచేటు

**– మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ**



**నెల్లిమర్ల, జనవరి 31, మేజర్ న్యూస్ :** కూటమి నాయకులు పవిత్ర తిరుమల లడ్డూ ప్రసాదాన్ని రాజకీయం చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయ బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. రామతీర్థంలో శనివారం పాప పరిహార పూజలు నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యి కల్తీ విషయంలో నిజాలు నిర్ధారించుకోకుండా తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేయడానికి చంద్రబాబు వెనకాడలేదన్నారు. తిరుమల ప్రతిష్ఠ, హిందువులు, కోట్లాది మంది భక్తులు మనోభావాలను ఫణంగా పెట్టి చంద్రబాబు రాజకీయాలు చేశారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి తిరుమల లడ్డూ తయారీ చేసే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అంటూ ఆధారాలు లేకుండా మాట్లాడటం దారుణమన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశంలోనే ప్రముఖమైన ఎన్ డిడిబి, ఎన్ డిఆర్ఐ ల్యాబ్ లలో నిర్వహించిన పరీక్షలలో కూటమి నాయకులు ఆరోపించిన విధంగా లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో గొడ్డు కొవ్వు, పందికొవ్వు గాని కలవలేదని వెల్లడించిందన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యి కల్తీ అయినట్లు చేసిన ప్రచారానికి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ బాధ్యత వహించాలని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం.. విద్యార్థులకు శాపం

**బైరెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల తొలగింపుపై అధికారుల వింత పోకడలు**

**శిథిలావస్థకు చేరిన పాఠశాల విద్యార్థులకు దిక్కు**




**భోగాపురం, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్) :** భోగాపురం మండలం బైరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జరిగిన అన్యాయం విద్యాశాఖ అధికారుల వల్లే జరిగిందంటూ పలు ఆరోపణలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ పాఠశాల భవనం విమానాశ్రయ స్థల సేకరణలో పోవడంతో మరోచోట స్థలం చూపించేందుకు ఇటు రెవిన్యూ అటు విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి విద్యార్థులకు శాపంగా మారింది. సుమారు 35 మందికి విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో 30 ఏళ్లకు పైబడి ఉన్న శిదిల భవనాన్ని వీరికి కేటాయించడంపై విద్యార్థుల తల్లిదండ్రుల సైతం తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే పెచ్చులూడి నేలకూలుతున్న భవనంలో విద్యార్థుల చదువుల మాట ప్రశ్నార్థకంగా మారింది. చదువులు మాన్పించి ఇంటి దగ్గరే తమ పిల్లల్ని ఉంచుకోవడం మంచిదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు బాహాటంగానే చెబుతున్నారు. తక్షణమే రెవెన్యూ, విద్యాశాఖ చొరవ తీసుకొని విద్యార్థులకు పక్కా భవనాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జీవీఎంసీలో గబ్బిలాలు

**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** అందరూ ప్రమోషన్ కోసం ఎదురూచూస్తుంటారు. కానీ విచిత్రంగా జీవీఎంసీలో మాత్రం.. ప్రమోషన్ వద్దు.. ఉన్న సీటే ముద్దు అంటున్నారు. జీవీఎంసీలో ప్రధాన ఇంజనీర్ కార్యాలయంలో పుష్కరకాలంగా పనిచేసేందుకు ఇష్టపడుతున్నారు. ఇందుకోసం పదోన్నతులను సైతం వదులుకోడానికి సిద్ధపడుతున్నారు. గ్రేటర్‌ని వదిలి పదోన్నతిపై వేరే కార్పొరేషన్ లేదా మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లడానికి ఇష్టపడడం లేదు. మహా విశాఖ నగర పాలక సంస్థ.. ఏటా వందల కోట్ల నిధులు ఖర్చు చేసే సంస్థ. రాష్ట్రంలో అతి పెద్ద కార్పొరేషన్. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులతో కలిపి అత్యధికమంది విధులు నిర్వర్తిస్తున్న కార్పొరేషనూ ఇదే. స్మార్ట్ సిటీ, అమృత్‌గా ఎంపికైన తర్వాత.. పనులతో పాటు నగరం కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఫలితంగా రాష్ట్రం చూపు విశాఖ నగరంవైపు పడింది. దీంతో.. జీవీఎంసీకి ప్రాధాన్యం పెరిగింది. దీంతో.. పాడి ఆవులాంటి ఈ సంస్థని వదిలి వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లాలన్నా, తాము పనిచేస్తున్న జోన్ నుంచి వేరే జోన్‌కు వెళ్లాలన్నా ఇష్టపడటం లేదు. ముఖ్యంగా ఇంజినీరింగ్ విభాగంలో ఈతరహా కులాసారాయుళ్లు రాజ్యమేలుతున్నారు. సాధారణంగా కార్పొరేషన్‌లో ఒక చోట మూడు నుంచి మూడున్నరేళ్లు మాత్రమే పనిచెయ్యాలి. కానీ.. ఏళ్ల తరబడి.. ఒకే విభాగంలోనే ఉండిపోతూ అంతా తమ కనుసన్నల్లో నడిపిస్తున్నారు.

## వారు చెప్పిందే వేదం...

ఓ స్థాయి పదోన్నతి లభిస్తే చాలు.. ఆ కుర్చీ నుంచి కదిలేందుకు ససేమిరా అంటున్నారు. ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తూ.. అందులో లోటుపాట్లు, ఇతర విషయాలపై పూర్తి పట్టుసాధించి శాసిస్తున్నారు. ఉన్నతాధికారుల్ని సైతం ఏమార్చుతూ అవకతవకలకు పాల్పడుతున్నారు. ఎటు వైపు నుంచి కార్పొరేషన్‌కు ఆదాయం వస్తుంది, దాన్ని తమ జేబులకు ఎలా పంపించుకోవాలన్న అంశమే వీరి ప్రధాన వృత్తిగా మలచుకుంటున్నారు. మెకానికల్‌లో, నీటి సరఫరాలో అదే హోదాలో కొనసాగుతూ కాంట్రాక్ట్‌ల విషయంలో చక్రం తిప్పుతున్నారు. దీర్ఘకాలంగా కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పబ్లిక్‌వర్క్సులోని ఓ ఇంజినీర్ ఆ విభాగంలో ఉన్న లొసుగుల్ని క్యాష్ చేసుకుంటున్నారు. టెండర్ల విషయంలో ఉన్నతాధికారుల్ని సైతం తప్పుదారి పట్టించి.. తాము చెప్పిందే వేదమన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

## పదోన్నతులు వదులుకుంటూ..?

ఎవరైనా ఉద్యోగికి పదోన్నతి వస్తే ఎగిరి గంతేస్తారు. ప్రమోషన్ వచ్చిన చోటికి ఆగమేఘాల మీద వెళ్లిపోయేందుకు ప్రయత్నిస్తారు. కానీ.. కార్పొరేషన్‌లో పనిచేసే ఉద్యోగులు మాత్రం ప్రమోషన్ వచ్చినా పట్టించుకోరు. దాన్ని వదులుకొని జీవీఎంసీలోనే కొనసాగేందుకు లాబీయింగ్ చేస్తూ ప్రమోషన్‌ను సైతం రద్దు చేసుకుంటున్నారు. ప్రధాన కార్యాలయంలో ఒక అధికారికి ప్రమోషన్ వచ్చింది. వేరే ప్రాంతానికి బదిలీపై వెళ్లాల్సి ఉంది. కానీ.. అనారోగ్యం కారణాల సాకుతో ప్రమోషన్‌ను రద్దు చేయించుకొని కార్పొరేషన్‌లోనే కొనసాగుతున్న సంఘటనలు ఉన్నాయి. ఇంజినీర్‌కు బదిలీ అయితే.. ట్రాన్స్‌ఫర్ అయిన ప్రాంతానికి వెళ్లిన నెలరోజుల్లోనే తిరిగి ఇక్కడ పోస్టింగ్ సంపాదించుకుంటూ అదే కుర్చీకి అతుక్కుపోతున్నారు. ఈ తరహాలో ఐదుగురు ఇంజినీర్లు.. ట్రాన్స్‌ఫర్‌పై ఇలా వెళ్లి అలా తిరిగి వచ్చేశారు. ఇలా కార్పొరేషన్‌లో ఎటు చూసినా.. తిష్టవేసిన అధికారులే ఇష్టారాజ్యంగా పనిచేస్తూ.. నిజాయితీగా పనిచేస్తున్న వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా వచ్చిన కమిషనర్ అయినా.. ఏళ్ల తరబడి తిష్టవేసిన ఉద్యోగుల జోన్లలో మార్పులు చేర్పులు చేపడతారని అంతా భావిస్తున్నారు.

# కూచిపూడి నృత్యంతో అలరించిన శ్రాఘవి



**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖ రత్న కళాపరిషత్ ఆధ్వర్యంలో శనివారం ద్వారకా నగర్ పౌర గ్రంథాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా దూళిపాల శ్రాఘవి ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అబాలగోపాలాన్ని అలరించింది. పాటకు తగిన నృత్య రీతులు ప్రదర్శిస్తూ, చక్కని హావభావాలు కనబరుస్తూ ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అతిథుల చేతుల మీదుగా సంక్రాంతి పురస్కారం అందుకోవడం జరిగింది. ఇప్పటి వరకు శ్రాఘవి ఎన్నో వేదికల పై పలు నృత్య ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రాఘవి మాట్లాడుతూ ఈ వేదిక పై తను నృత్యాన్ని ప్రదర్శించే అవకాశం కల్పించిన నిర్వాహకులు పి.ఏ. భాస్కర్ కు కృతజ్ఞతలు తెలిపింది. ఇప్పటి వరకు ఎన్నో నృత్య పోటీలలో పాల్గొని పలు అవార్డులు స్వీకరించడం జరిగిందని తెలిపింది. తన ఉన్నతికి అన్ని విధాలుగా సహకరిస్తూన్న కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొంది.

# 4 దశాబ్దాల సేవలకు ఘన వీడ్కోలు

- **పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులకు సీపీ శంఖభ్రత బాగ్చి సత్కారం**
- **ప్రజాసేవకు అంకితమైన జీవితం**
- **పోలీస్ శాఖకు గర్వకారణమైన సిబ్బంది**





**(విశాఖ క్రైం, మేజర్ న్యూస్)**

విశాఖ పోలీసు శాఖలో నాలుగు దశాబ్దాలకు పైగా క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజల భద్రతకే జీవితం అంకితం చేసి పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులకు విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ డా. శంఖభ్రత బాగ్చి ఘనంగా వీడ్కోలు పలికారు. కమిషనర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కుటుంబ సభ్యులు, పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో వారిని శాలువాలతో సత్కరించి, హృదయపూర్వక పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ అనేక సవాళ్లను ఎదుర్కొని, ప్రజల రక్షణకు అహర్నిశలు కృషి చేసిన అధికారుల సేవలను సీపీ గారు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి అంకితభావం రాబోయే తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. 40 ఏళ్లకు పైగా సుధీర్ఘ సేవ – అరుదైన ఘనత ఈ సందర్భంగా సీపీ శంఖభ్రత బాగ్చి మాట్లాడుతూ పోలీసు శాఖలో నలభై ఏళ్లకు పైగా సుదీర్ఘ సేవ చేయడం ఎంతో అరుదైన ఘనత. మీరు ప్రజల భద్రత కోసం చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివి” అని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. శుక్రవారం పదవీ విరమణ పొందిన వారు: ఎన్. విష్ణు అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్స్) కే. శ్రీనివాస రాజు రిజర్వ్ ఎస్సై జి. రాజా రావు ఎస్సై శ్రీ ఏ. రమణా రావు హెడ్ కానిస్టేబుల్ కుటుంబాల త్యాగాలకు గుర్తింపు పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులతో సీపీ ప్రత్యేకంగా మాట్లాడి, పోలీసు విధుల్లో కుటుంబాల సహకారం అమూల్యమని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే కష్టాలను ఓర్పుతో భరించిన కుటుంబాల త్యాగాలను కూడా ఈ సందర్భంగా కొనియాడారు. గౌరవంతో వీడ్కోలు – స్మరణీయ ఘడియలుకార్యక్రమం చివరలో నగర పోలీసు శాఖ తరపున పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన వీడ్కోలు పలికారు. పోలీసు శాఖలో వారి సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలుస్తాయని, యువ సిబ్బందికి ప్రేరణగా మారుతాయని పలువురు పోలీసు అధికారులు అభిప్రాయపడ్డారు.



# అంబటి పై ప్రణవ్ ఫైర్



**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** విఎంఆర్డి ఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ప్రతిపక్ష నేత అంబటి రాంబాబు పై తీవ్ర విమర్శలు చేశారు. మీడియా తో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి అంబటి రాంబాబు 24 గంటల్లో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పక పోతే ఉత్తరాం ధ్రలో వైసీపీ నాయకుల ఇళ్ల వద్ద ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు. వైసీపీ అరాచక రాజకీయాలకు తెరతీసిందని ఆయన ఆరోపించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ పురోగతిని చూసి ప్రతిపక్ష నాయకత్వం అసహనం వ్యక్తం చేస్తోందని, ఉద్దేశపూర్వకంగా కొందరిని రెచ్చగొట్టి ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందని పేర్కొ న్నారు. ముఖ్యమంత్రి పై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే సహించబోమని స్పష్టం చేశారు.

# పినాకిల్ లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు

## – హాజరైన పార్లమెంట్ సభ్యులు పురందేశ్వరి





**ఆరిలోవ, జనవరి 31, మేజర్‌న్యూస్:** జీర్ణాశయక్యాన్సర్ వ్యాధిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమర్ధవంతంగా వైద్యం అందించడానికి పినాకిల్ హాస్పిటల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అభినందనీయమని రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. కేంద్రీకృతమైన న్నారో బ్యాండ్ ఇమేజింగ్, జూమ్ ఎండోస్కోపీపై హెల్త్ సిటీలో పినాకిల్ ఆసుపత్రి ఏర్పాటుచేసిన శిక్షణ అవగాహన శిబిరాన్ని ఎంపీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జపాన్ టెక్నాలజీని మన రాష్ట్రంలో మొదటిసారిగా పినాకిల్ ఆస్పత్రి వినియోగం తేవడం క్యాన్సర్ రోగులు పాలిట వరమన్నారు. పినాకిల్ ఆసుపత్రి గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్, సదస్సు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఈ కొత్త టెక్నాలజీ వలన ఎండోస్కోప్ సహాయంతో జీర్ణాశయంలో ఉన్న అతి సూక్ష్మమైన క్యాన్సర్ కణాలను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ తరహా వర్క్ షాప్ ఆంధ్రప్రదేశ్ తొలిసారిగా పినాకిల్ హాస్పిటల్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా గ్యాస్ట్రో ఇంటెస్టినల్ (జీర్ణవ్యవస్థ) క్యాన్సర్లను వ్యాపించక ముందే గుర్తించడం, వాటిని ఎండోస్కోపిక్ చికిత్స ద్వారా సమర్ధ వంతంగా చికిత్స చేయడంపై ఈ వర్క్ షాప్ లో చర్చించడం జరుగుతుం దన్నారు. జపాన్ దేశం నుండి డాక్టర్ నో రియా ఉయేడో తన విలువైన సూచనలు అందించడానికి రావడం మంచి పరిణామం అన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, బిహార్ రాష్ట్రాల నుంచి వైద్య ప్రతినిధులు ఈ వర్క్ షాప్లో పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ లో పుణేకు చెందిన డా. అమోల్ బాపాయే, హైదరాబాద్ కు చెందిన డా. జహీర్ నబీ పాల్గొన్నారు.

# వార్డులో సమస్యలపై సమావేశం

## – కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్



**ఆరిలోవ, జనవరి 31, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10వ వార్డు లో గల రాజీవ్ నగర్ నుంచి రవీంద్ర నగర్ వరకు ఉన్న గ్రామ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ పాల్గొన్నారు. అనంతరం సమస్యలపై మాట్లాడుకున్నారు. రవీంద్ర నగర్, రాజీవ్ నగర్ నేషనల్ హైవే రోడ్డు వరకు పర్మినెంట్ రోడ్డు నిర్మించాలని 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేశారు. సమస్యలను త్వరలోనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఆమె హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో 10 వ వార్డు టిడిపి అధ్యక్షులుగాడు అప్పలనాయుడు, గ్రామ సంఘ ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఫ్లెక్సీల రగడకు ముగింపు ఎప్పుడు??

**– తొలగింపు తాత్సారంపై ఫిర్యాదారుడు ఆవేదన**



**నరసన్నపేట, జనవరి 31, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏర్పరచిన ప్రచార ఫ్లెక్సీలను తొలగిస్తామన్న మేజర్ పంచాయతీ ఈవో నేటికీ తొలిగించలేదని ఫిర్యాదుదారుడు యాళ్ల మల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22 రోజులుగా ఫ్లెక్సీల వివాదాన్ని గ్రామపంచాయతీ అధికారులు ముందుకు తీసుకెళుతున్నారని, జిల్లా కలెక్టర్ తొలగించమని సూచించినా, డిపిఓ తొలగించమన్నా, మండల స్థాయి అధికారులు చెప్పినా నేటికీ గ్రామపంచాయతీ అధికారులు తాత్సరం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజల ప్రాణాలపై పంచాయతీ అధికారులకు లెక్క లేకపోవడం, ప్రజాస్పందనను గుర్తించకపోవడం శోచనీయం అన్నారు. గ్రామపంచాయతీలో సమస్యలపై స్పందించి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎవరిని ఎక్కడా మానసికంగా వేధించలేదని, ప్రజా ప్రతినిధులు అధికారులు గమనించాలన్నారు. తనపై అనవసరపు వ్యాఖ్యలు చేయకుండా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజా భద్రతకు రక్షణకు సంక్షేమానికి ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. రహదారిపై రాకపోకలకు ఇబ్బందులుగా ఉన్న, ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలియజేశారు. తాను చేసిన ఫిర్యాదు పై ఆయన స్పందిస్తూ వ్యక్తిగతంగా ఎవరి మీద కక్ష లేదని ప్రజారక్షణకు, ప్రజల భద్రత కోసమే ఫ్లెక్సీలు తొలగించాలని విజ్ఞప్తి అధికారులు స్పందించాలని, మరోసారి విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

**– కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



**పాతపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని కేవిఎం ప్లాజాలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శాఖల వారీ సమీక్షా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఎకనామిక్ విజన్ ప్లాన్ 2047లో భాగంగా ఐదు మండలాల్లో ప్రస్తుతం జరుగుతున్న పనుల పురోగతిని ఈ సందర్భంగా కలెక్టర్ క్షుణ్ణంగా సమీక్షించారు. ముఖ్యంగా ఉద్దానం ఫేజ్–2 జల్ జీవన్ మిషన్ పనులపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. తాగునీటి సరఫరా ప్రాజెక్టులతో పాటు వంశధార రిజర్వాయర్ ఆయకట్టు అభివృద్ధి, బి.ఆర్.ఆర్ బ్యారేజీ బ్రిడ్జి పనులు, ఎత్తిపోతల పథకాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా రైతులకు సత్వరమే ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అధికారులకు సూచించారు. ఆర్.డబ్ల్యూ.ఎస్, పంచాయతీ రాజ్, రోడ్లు–భవనాలు, విద్యాశాఖ, విద్యుత్ శాఖల వారీగా పనుల వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ డి.సత్యనారాయణ, ఆర్డీఓ కృష్ణమూర్తి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డుపై కూటమి నేతలు దుష్ప్రచారం తగదు

**- రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు**



**పలాస, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రుల ఆరాధ్య దైవం అయిన శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం పై కూటమి నాయకులు చేస్తున్న దుష్ప్రచారం తగదని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా పలాస లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం కూటమి నాయకులు చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా పరిహార పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందంటూ సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సహా కూటమినేతలు చేస్తున్న అసత్య,బాధ్యతా రాహిత్యమైన విష ప్రచారం అబద్ధమని కోర్టుకు సమర్పించిన ఛార్జ్ షీట్ లో అది స్పష్టమైందని అయినప్పటికీ నేటికీ అబద్ధాలను ప్రచారం చేస్తూ కోట్లాదిమంది హిందూ భక్తుల మనోభావాలను గాయపరచడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు.న్యాయస్థానంలో నిజాలు వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా రాజకీయ లబ్ధి కోసం తిరుమల లడ్డు వంటి పవిత్రమైన అంశాన్ని వాడుకుని ప్రజలను రెచ్చగొట్టే చేస్తున్న ప్రయత్నం మంచిది కాదని అన్నారు. దేశంలో 140 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తిరుమల దేవస్థానం లడ్డుపై విషప్రచారం చేసిన చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సిబిఐ ఆధ్వర్యంలో వేసిన సిట్ విచారణలో నిజం నిగ్గు తేలిన తర్వాత కూడా చంద్రబాబు పవన్ కళ్యాణ్ వక్రబుద్ధి ప్రజల గమనిస్తున్నారని అన్నారు.కార్యక్రమానికి మునుపు పలాస ఉల్లాస పేటలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అనంతరం వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలను కొట్టారు.నేటికైనా కూటమినేతల బుద్ధి మారాలని గోవిందా గోవిందా అంటూ అందరూ నినదించారు.కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు దొర, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య యాదవ్, వైసీపీ పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు పి గురయ్య నాయుడు, వైసీపీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మడియా రామకృష్ణ,వైసీపీ యువజన నేత,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ కుమార్,వైసిపీ జిల్లా మహిళా నేత బల్ల కుమారి, వైసిపి నేతలు మల్లా సురేష్ నర్తు వెంకటరమణ, ఆర్ఫ్ లక్ష్మణ, దున్నసత్యం,తమ్మినాన శాంతారాం, గౌరీ త్యాడి, మందస మండల వైసీపీ నేతలు బాడ జగన్నాయకులు, తలగాన హరికృష్ణ,చెరుకుపల్లి ఎల్లమ్మ లక్ష్మణ్ రావు,పలాస పట్టణ నేతలు తూముల సంతోష్, యాళ్ళ సంతోష్,వైసీపీ పలాస రూరల్ అధ్యక్షులు దువ్వాడ రవి మున్సిపల్ కౌన్సిలర్ లు కర్రి మాధవరావు, బెల్లాల శ్రీనివాసరావు,దువ్వాడ సత్యవతి తదితరులు ఉన్నారు.




# బోర్డు బంగ్లా స్థల ఆక్రమణ పై ఎమ్మెల్యే ఆవేదన

**– కలెక్టర్ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి**



**నరసన్నపేట, జనవరి 31, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎదురుగా ఉన్న బోర్డు బంగ్లా స్థలాన్ని ఆక్రమించుకోవడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణమని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా, మండల పరిషత్ ఆస్తి అయిన బోర్డు బంగ్లాను కూటమి నేతలు తప్పుడు పత్రాలతో కోర్టులను తప్పుత్రోవ పట్టించి కాజేసేందుకు ప్రయత్నించడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణకు ప్రభుత్వ అధికారులే బాధ్యత వహించాలని, శాసనసభ్యుడిగా పలుమార్లు జిల్లాస్థాయి నుండి అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేకపోవడమే నేటి ఆక్రమణకు ప్రధాన కారణమని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వంలో ఆక్రమణ ప్రయత్నించినప్పుడు అధికారులు అడ్డుకున్నారని, ప్రస్తుతం మళ్లీ ఆక్రమించేందుకు కొంతమంది ప్రయత్నించడం, వారు కూటమినేతలు కావడం పట్ల అత్యంత ఆవేదన వ్యక్తం చేశారు. తన దగ్గర కూడా వారు రావడం జరిగిందని అలా కుదరదని చెప్పడం, జిల్లా కలెక్టర్ కు, జడ్పీ సీఈఓ కు, స్థానిక ఎంపీడీవోకు, గ్రామపంచాయతీ ఈ. ఓ కు తెలియపరచడం జరిగిందని, అయినా ఆక్రమణ అడ్డుకోలేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. శాసనసభ్యుడు ఫిర్యాదుకే స్పందించకపోవడం పట్ల తీవ్ర ఆవేదన గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు ఆక్రమణ అడ్డుకోవాలని, ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

# హిందూ మనోభావాలను దెబ్బతీశారు..

**– ఎంపీపీ ఆరంగి మురళీధర్**



**నరసన్నపేట, జనవరి 31, మేజర్‌న్యూస్:** తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు, పంది కొవ్వు, చేప నూనె కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సిబిఐ సమర్పించిన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేయడం జరిగిందని ఎంపీపీ ఆరంగి మురళీధర్ అన్నారు. కోట్లాదిమంది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతో పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఏడుకొండల వాడిని దర్శించుకుని ప్రాయశ్చిత్తం పొందాలని ఎంపీపీ అన్నారు. కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్న సందర్భంగా శనివారం జిల్లా పార్టీ అధ్యక్షులు కృష్ణదాస్ ఆదేశాల మేరకు యువ నాయకులు కృష్ణ చైతన్య సూచనల మేరకు నరసన్నపేట పట్టణం లో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కలియుగ దైవం శ్రీ వెంటేశ్వర స్వామి కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని, కోరుతూ 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నరసన్నపేట నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సంభాన సత్యంనాయడుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**బలిజిపేట జనవరి 31 మేజర్ న్యూస్ :** ఇటీవల మృతి చెందిన బలిజిపేట మండలం పలగర గ్రామానికి చెందిన మాజీ మండల అధ్యక్షులు సంభాన సత్యంనాయడుకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శనివారం నివాళు లర్పించారు. సత్యంనాయడు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆ గ్రామానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సత్యంనాయడు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సత్యంనాయడు గ్రామానికి అందించే సేవలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర గుర్తు చేసుకున్నారు.

## ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారాలి

**– అక్షరాస్యతతోనే ఉజ్వల భవిష్యత్తు – చదువుతోనే సామాజిక మార్పు సాధ్యం – జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి**






**గరుగుబిల్లి, జనవరి 31, మేజర్ న్యూస్ :** గ్రామంలోని నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈ కేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. గుమ్మలక్ష్మీపురం మండలం మండ గ్రామంలో 'అక్షర ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈసందర్భంగా చదువు ప్రాముఖ్యతను, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను కలెక్టర్ వివరించారు.ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారాలని, చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు మరియు ఇతర వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యా రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత శాతం పెరగాలని ఆకాంక్షించారు.చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై కూడా ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోకపోవడం వల్ల వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తఈకార్యక్రమంలో వయోజన విద్య అసిస్టెంట్ డైరెక్టర్ టి.వైకుంఠరావు, వెలుగు ఏపిఎం కొప్పల సతీష్ కుమార్,స్థానిక వయోజనులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గ్రామాల్లో విస్తృతంగా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాలు

**– డాక్టర్ హేమాక్షి**



**సీతానగరం, జనవరి 31 మేజర్ న్యూస్ :** సీతానగరం మండలంలోని పలు గ్రామాల్లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు బూర్జ, ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాల వైద్యాధికారిణి డాక్టర్ టి. హేమాక్షి వెల్లడించారు. ఈ మేరకు పాపమ్మ వలస గ్రామంలో శనివారం ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ హేమాక్షి పలువురికి ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా వాత వ్యాదులు, దగ్గు, పడిశము, ఆస్తమా, జీర్ణకోశ సమస్యలు, మలబద్ధకం, చర్మ సంబంధిత సమస్యలకు పరీక్షించి ఆయుర్వేద మందులు అందజేశారు. అలాగే మందులు వినియోగించే విధానాన్ని వివరించారు. అనంతరం డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల్లో ఆయుర్వేద వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయుర్వేద వైద్యం, ప్రయోజనాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ స్టాఫ్ పద్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు నిరుపేదలకు వరం

## బలిజిపేట మండలం అంపావళిలో ఎన్టీఆర్ పెన్షన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర







**బలిజిపేట జనవరి 31 మేజర్ న్యూస్ :** సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు నిరుపేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం రూ. 4,000/- అందిస్తున్నదని ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదలకు వరంలా నిలుస్తున్నదని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. బలిజిపేట మండలం అంపావల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేసారు. అదికారులు, టీడీపీ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే, పెన్షన్ దార్లను కలిసి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్ మొత్తాన్ని వారికి అందచేసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విదంగా పెద్దమొత్తంలో పెన్షన్లు అందచేస్తోందని తెలిపారు. ప్రతీ నెలా ఒకటో తేదీన కాకుండా ఒకటో తేదీన ఆదివారమైతే శనివారం నాడే అధికారులు ఇంటివద్దకే వెళ్లి పెన్షన్లు అందించడం దేశంలో మొదటిసారి అని పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్దులు, వికలాంగులు, వితంతువులకు కొండంత భరోసానిస్తున్నాయని వెల్లడించారు. ప్రజల కష్టాలు తెలిసిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని, సమాజంలో ప్రతీఒక్కరు ఎదగాలని నిరంతరం తపన పడుతుంటారని తెలిపారు. గత మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలాలను, భూములను కబ్జా చేసి సుమారు రూ.500 కోట్లకు పైగా ఆస్తులను అక్రమంగా సంపాదించారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర రైతులకు చెందిన పట్టాదార్ పాస్ పుస్తకాలపై అతని ఫోటోలు వేయించికొని, వాటిని కాజేందుకు కుట్ర పన్నారన్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రజలు ఎంతో చైతన్యంతో వైసీపీని ఓడించారన్నారు. ఈ సందర్భంగా అంపావల్లి గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, సిమెంట్ కాలువల నిర్మాణానికి నిధులు మంజూరుకు అత్యంత ప్రాధాన్యత నిచ్చామన్నారు . ప్రజా సమస్యలు కూడా అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా గ్రామంలోకి అడుగుపెట్టిన ఎమ్మెల్యేను గ్రామీణ మహిళలు ప్రజలు ఘన స్వాగతం పలికి కుంకుమ కర్పూర హారతితో ఘన స్వాగతం పలికారు

# మహా సత్సంగంతో పాలకొండలో ఆధ్యాత్మిక శోభ





**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక వడమ రోడ్డులోని తుమ్మగుంట శంకర్ రావు గృహ ప్రాంగణం ఆధ్యాత్మిక చైతన్యంతో పులకించి పోయింది. శనివారం ఇక్కడ నిర్వహించిన 'మహా సత్సంగం' భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా సాగింది. సత్యసాయి భక్తులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లాయి.ఈ కార్యక్రమం కంచు రామ్మోహన్ రావు పర్యవేక్షణలో, ఎన్.వి. రమణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. తుమ్మగుంట శంకర్ రావు, తుమ్మగుంట నాగరాజు, జల్లు నారాయణరావు కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. సమావేశంలో పాల్గొన్న వక్తలు ఆధ్యాత్మిక అంశాలపై తమ ప్రసంగాలతో భక్తులను పరవశింపజేశారు. వక్తలందరికీ ప్రత్యేక గౌరవ సూచికంగా సన్మానం చేసి, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. వారిలో ఉత్తమ ప్రసంగాలు చేసిన ముగ్గురికి నగదు బహుమతులు ప్రధానం చేశారు. ఈ ఆధ్యాత్మిక సదస్సులో చల్లా భాస్కర నాయుడు, జి.దామోదరరావు, ఎన్.వి. రమణ, కంచుమోజు రామమోహనరావు, డి.యోగేశ్వరరావు, ఎస్.త్రినాథస్వామి, వై.శ్రీనివాస్, జల్లు నారాయణ రావు, తుమ్మగుంట శంకర్ రావు, బి. హరి ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు ఆధ్యాత్మిక వేత్తలను ఘనంగా సన్మానించారు. అనంతరం విచ్చేసిన భక్తులందరికీ భారీ స్థాయిలో 'నారాయణ సేవ' (అన్నదానం) నిర్వహించారు. భక్తితో పాటు సేవా దృక్పథాన్ని చాటిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

## సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేసిన సివిల్ జడ్జి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక సబ్ జైలును పాలకొండ జూనియర్ సివిల్ జడ్జి చందక హరిప్రియ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె జైల్లో ఉన్న ఖైదీల వద్దకు నేరుగా వెళ్లి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. జైల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఖైదీల ఆరోగ్యంగా శ్రద్ధ వహించాలని జైలు సూపరింటెండెంట్ బి.జోగులుకు ఆమె సూచించారు. ఈ తనిఖీలో హెడ్వార్డర్ జి.రమణయ్య, నాగరాజు, పోలీస్ గార్డు హరికృష్ణ, న్యాయవాది ఎమ్. వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# సేవా భావమే స్ఫూర్తిగా...



## పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పించిన బావిశెట్టికి వైకాపా అధ్యక్ష కిరీటం
## పార్టీ అందించిన పదవిని బాధ్యతాయుతంగా నిర్వహిస్తానన్న బావిశెట్టి

**పూసపాటిరేగ, జనవరి 31, మేజర్ న్యూస్ :** చిన్నతనం నుంచే సమాజ సేవ చేయడమే కాకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకొని సమాజంలో గుర్తింపు తెచ్చుకున్న బావి శెట్టి నారాయణరావుకు వైకాపా మండల యువజన అధ్యక్షుడిగా ఎంపిక చేయడం పట్ల సర్వత్ర హర్షత్రేఖాలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలోని కొప్పెర్ల పంచాయతీకి చెందిన బావిశెట్టి నారాయణరావు గత ఐదేళ్ల కాలం నుంచి చిన్న వయసు నుంచే అనేక సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబం వారు పడే ఆర్థిక ఇబ్బందులను తెలుసుకొని నిత్యవసర వస్తువులను నారాయణ రావు తన సొంత సొమ్మును వెచ్చించి అందించారు. అదే విధంగా గత శాసనసభ ఎన్నికల్లో వాలంటీర్ల వ్యవస్థను నిలిపివేయడంతో కొప్పెర్ల పంచాయతీకి చెందిన వాలంటీర్లు పడే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రెండు నెలలు పాటు ఒక్కో వాలంటీరుకు రూ. 5000 లు చొప్పున అందించి నారాయణరావు మానవత్వాన్ని చాటుకున్నారు. అదే విధంగా దేవీ నవరాత్రుల పర్వదినాల్లో కూడా అన్నదానం వంటి బృహత్కర కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చిన నారాయణరావు అదేవిధంగా కుష్టి వ్యాధిగ్రస్తులను కూడా ఆప్యాయంగా ప్రేమించి వారి కోసం ప్రతి నెల పౌష్టికాహారాన్ని అందిస్తూ వస్తున్నారు. ఇన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్న నారాయణరావుకు వైకాపా కేంద్ర కార్యాలయం నుంచి పూసపాటిరేగ మండల యువజన అధ్యక్షులుగా ఎంపిక చేయడం వలన తనకు మరింత బాధ్యత పెంచినట్లు అయిందని నారాయణరావు ఈ సందర్భంగా ' సూర్య'కు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఫిబ్రవరి 12 న జాతీయ సమ్మె జయప్రదం చేయండి : కార్మిక రైతు సంఘాలు



**బొబ్బిలి, జనవరి 31: మేజర్ న్యూస్ :** బొబ్బిలి వేణుగోపాల స్వామి కళ్యాణ మండపం పై సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శంకరరావు అధ్యక్షతన శనివారం సదస్సు జరిగింది. ఈ సదస్సులో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డి.వర్మ ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎం.గోపాలం, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం. శ్రీనివాస్ రైతు సంక్షేమ సంఘం నాయకులు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టాక నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన ద్రోహం చేస్తుందని కట్టు బానిసలుగా మారుస్తుందని అన్నారు. మహాత్మా గాంధీ ఉపాధ హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి గ్రామాల్లో గ్రామీణ పేదలను ఆత్మహత్యలు చేసుకునే స్థితికి మోడీ ప్రభుత్వం సిద్ధపడిందని అన్నారు. రైతు చట్టాలు మార్పు చేసి కిట్టుబాటు ధర లేకుండా విత్తన చట్టం చేసి వ్యవసాయాన్ని దెబ్బ తీసి కార్పొరేట్లకు అప్పజెప్పాలని దుర్మార్గమైనటువంటి ఆలోచన ఈ బీజేపీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు విద్యుత్తు చట్టం ద్వారా దేశంలో విద్యుత్ రంగాన్ని ఆదానికి అప్పజెప్పడానికి చూస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు బ్యాంకులు ఇన్సూరెన్స్ కంపెనీలు బిఎస్ఎన్ఎల్ తో సహా అన్ని ప్రైవేటు వాళ్లకి అప్పజెప్పడానికి సిద్ధమైందని అన్నారు. దేశద్రోహానికి పాల్పడుతూనే దేశభక్తులుగా చాలామంది అవుతున్న మోడీ ప్రభుత్వానికి కార్మిక వర్గం బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని ఫిబ్రవరి 12 బొబ్బిలి వేణుగోపాలస్వామి కోవుల సెంటర్ నుండి జరిగే మహా ప్రదర్శనలో శ్రమజీవులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సదస్సులో పెన్షనర్ సంఘం జిల్లా నాయకులు వి.శేషగిరి బి.యుగంధర్ రామకృష్ణ జె.కామేశ్వరి కార్మికులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వద్దు : డీడీఓ



**చీపురుపల్లి జనవరి 31 (మేజర్ న్యూస్) :** సచివాలయం ఉద్యోగులు విధుల్లో అలసత్వం వహించవద్దని చీపురుపల్లి డివిజన్ అభివృద్ధి అధికారి కొత్తకోట హేమసుందరరావు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందజేయాలన్నారు. శనివారం మండలంలోని పెదనడిపల్లి, చిన్ననడిపల్లి గ్రామాలు, సచివాలయం ను ఆయన పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అవసరమైన సేవలను అందజేయడం కొరకు ప్రభుత్వం నియమించిన ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో లేకపోతే ప్రభుత్వ లక్ష్యం దెబ్బతింటుందని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. ప్రత్యేకించి సచివాలయ వ్యవస్థపై జిల్లా కలెక్టర్ కూడా ప్రత్యేక దృష్టి సారించి ఉద్యోగుల పనితీరుపై ఆరా తీస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. సచివాలయాన్ని విడిచి ఫీల్డ్ విజిట్ పేరుతో బయటికి వెళ్లే ప్రతి ఒక్కరు కదలిక రికార్డ్ లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా సచివాలయాల ద్వారా అందుతున్న ప్రతి ఒక్క సేవలకు సంబంధించి రికార్డులు ప్రతిరోజు కచ్చితంగా నిర్వహించాలని ఆయన సూచించారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు అందుబాటులో లేనట్లు ఫిర్యాదులు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకోక తప్పదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అనంతరం చీపురుపల్లి మండలంలోని పలు పంచాయతీలలో గల పెన్షన్ దారులకు ఈ సందర్భంగా ఆయన పెన్షన్ అందజేశారు. ఆయనతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్లు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సుజయ్ నాయన



**బొబ్బిలి, జనవరి 31 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి మండలం,గొర్లె సీతారాంపురం గ్రామంలో, సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన రాష్ట్ర మాజీమంత్రి మరియు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు (సుజయ్ నాయన). ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్లను అందజేయడం జరుగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అల్లాడ భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల డైరీని ఆవిష్కరించిన కలెక్టర్



**విజయనగరం, జనవరి 31: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం ప్రచురించిన 2026 డైరీని, పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి శనివారం తమ ఛాంబర్లో ఆవిష్కరించారు. వ్యవసాయ అధికారులకు తమ విధి నిర్వహణలో ఈ డైరీ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విజయనగరం యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ జెడి విటి రామారావు, జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుడు కె .ప్రకాష్ , జిల్లా సెక్రెటరీ మజ్జి శ్యాంసుందర్, సంఘ కోశాధికారి బి.శ్యామ్ కుమార్, సంఘ సభ్యులు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## విడో పింఛను అందించిన మాజీ సర్పంచ్



**మెరకముడిదాం జనవరి 31 మేజర్ న్యూస్ :** మండలంలో బైరిపురం గ్రామ సచివాలయంలో పరిధిలో భర్తలు చనిపోయిన విడోలకు బైరిపురం మాజీ సర్పంచ్, జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షుడు కె.ధనుంజయ చేతులు మీదగా శనివారం పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. పింఛను పొందిన పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేశారు.

### ఒక్క రోజు ముందుగానే
## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**బాడంగి, జనవరి 31 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతోముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒక రోజు ముందుగానే శనివారం ఉదయం నుంచే ప్రారంభించారు. లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని ఎరుకల పాకలు గ్రామంలో వైస్ ఎంపీపీ, రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు, సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో పింఛన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ల మొత్తాన్ని పెంచడంతో పాటు ప్రతి నెల ఒకటో తేదీన ఉదయం నుంచే పింఛన్దారుల ఇళ్లకు వెళ్లి నేరుగా పింఛన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత సంక్షేమ పథకాలు ప్రజలకు నిజమైన భరోసాగా మారాయన్నారు. అదేవిధంగా బాడంగి గ్రామంలో ఎంపీటీసీ దేవరపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ కండి రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## అర్హత ప్రామాణికంగా సామాజిక పింఛన్లు



**పూసపాటి రేగ, జనవరి 31, మేజర్ న్యూస్ :** అర్హత ప్రామాణికంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని కనిమట్ట ఉపసర్పంచ్ కూనిశెట్టి గోవింద అన్నారు. మండలంలోని కని మెట్ట, గుండపరెడ్డి పాలెం గ్రామాలలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రహసనంగా శనివారం జరిగింది. స్థానిక సర్పంచ్ ప్రతినిధి, ఉప సర్పంచ్ గోవింద అధికార సిబ్బందితో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోవింద మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో పింఛన్లు పారదర్శకంగా, అర్హత కలిగిన వారికే అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఫిబ్రవరి 1 ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించడం ఎన్ డి ఏ ప్రభుత్వ తీరుకు నిదర్శనమని ఈ సందర్భంగా గోవింద స్పష్టం చేశారు.

# నేడే సీతాగుండం యాత్ర



**రామభద్రపురం మేజర్ న్యూస్ 1 ఫిబ్రవరి :** మండల పరిధిలో కోట శిర్లాం పంచాయితీ మధుర పాడివనివలస గ్రామ సమీపంలో కొండల్లోని సీతామహాలక్ష్మి అమ్మ జన్మించింది అక్కడ ప్రతి ఏటా మాఘ పౌర్ణమి రోజున సీతామహాలక్ష్మియాత్ర అతి వైభవంగా జరుగు తున్నది నేటికీ 82 సంవత్సరాల నుండి ఈ యాత్ర జరుగుచున్నారు పాడిన వలస గ్రామా నికి చెందిన క్రీస్తు శేషులు బోను కృష్ణమూర్తి నాయుడు గాఢ నిద్రలో సీతఅమ్మఆయన లేపి అడుగు పడమర దిశ యందు పర్వత శ్రేణులు యందు సీతారాములు వెలిసినమని అమ్మ చెప్పినది అతని వెళ్లి చూడగా ఆ ఆవాళ్లకు ఒక వెండి రూపాయి ఉన్నది అతని ఎంతో సంతోషించి అక్కడ సీతారామ లక్ష్మణ భరత శత్రువుల పట్టాభిషేకం ఆలయం నిర్మించి ప్రతి ఏట మాఘ పౌర్ణమి రోజున యాత్ర అతి వైభవంగా జరుపుతున్నారు ఉదయం 6 గంటల నుండి అమ్మ వారికి ప్రత్యేక అభిషేకాలతో పూజలు నిర్వహిస్తారు ఈ యాత్రకు చుట్టుపక్క గ్రామాలు కోటసిర్లం పాతరేగకొత్తరేగకుంటిని వలస జక్కువ నరసాపురం దూప్పులపూడి గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారు దర్శనానికి భక్తులు వస్తుంటారు సాయంకాలం పలు సంస్కృతి కార్యక్రమం నిర్వహిస్తారు భక్తులు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తుంటారు.

## మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం రద్దును నిరిసిస్తూ నిరసన దీక్ష



**నెల్లిమర్ల, జనవరి 31, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకు రావడాన్ని శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో గాంధీ విగ్రహం వద్ద జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పురం అప్పారావు, సిపిఐ నెల్లిమర్ల మండల కార్యదర్శి మొయిద పాపారావుతో కలిసి సామూహిక నిరసన దీక్ష చేపట్టారు. వారు మాట్లాడుతూ కోట్లాదిమంది పేదలకు సంబంధించిన ఈ పథకాన్ని ఒకేసారి ఎత్తివేస్తే తిరుగుబాటు వస్తుందన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చట్టాలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం కేంద్రంలో నరేంద్ర మోడీ తీసుకొచ్చిన ఈ కొత్త చట్టాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందని అన్నారు. ప్రతి ఒక్క వ్యవసాయ కూలీకి 200 రోజులు పని దినాలు కల్పింపిచాలని రోజు కూలి రూ.700 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షలో పోలిపల్లి సూరి, యడ్ల పైడినాయుడు, తాలాడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువత, విద్యార్థులకు వాలీబాల్ కిట్లు పంపిణీ



**చీపురుపల్లి జనవరి 31(మేజర్ న్యూస్):** యువకులు, విద్యార్థులను మొబైల్ అలవాట్ల నుంచి దూరంగా ఉంచేందుకు మిత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో వాలీ బాల్ కిట్స్ పంపిణీ చేశారు. గరివిడి మండలం శివరాం గ్రామంలో యువత, విద్యార్థులు సెల్ ఫోన్లకు అలవాటు పడకుండా, శారీరక ఆరోగ్యం, క్రీడా నైపుణ్యం, పోటీ తత్వం పెంపొందించాలనే ఉద్దేశ్యంతో మిత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో యువతకు వాలీ బాల్, నెట్ తదితర క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా మిత్ర సేవా సంఘం ప్రతినిధులు, అధ్యక్షులు గవిడి రామకృష్ణ మాట్లాడుతూ నేటి యువత ఎక్కువ సమయం మొబైల్స్, సోషల్ మీడియాకు కేటాయించడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెరుగుతాయన్నారు. గ్రామంలో క్రీడా సంస్కృతి అభివృద్ధి చెందాలని, యువతను మంచి మార్గంలో నడిపించాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర సేవా సంఘం సభ్యులు, యువత పాల్గొన్నారు.

### చెరకు రైతుల సమస్యల పరిష్కారానికి

## పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జనవరి 31 (మేజర్ న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి అధ్యక్షతన, గౌరవ మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ సమక్షంలో శనివారం కలెక్టరు కార్యాలయంలో సంకిలి (ఈ.ఐ.డి ప్యారీ) చక్కెర ఫ్యాక్టరీ యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) పాల్గొని, చెరకు రైతుల సమస్యల పరిష్కారం మరియు చెరకు పంట విస్తరణ కొరకు పలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.

# నాలుగైదు రోజుల్లో కమిషనర్‌గా బాలస్వామి రాక?




**విజయనగరం కార్పొరేషన్, జనవరి 31: మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ గా బి. బాలస్వామి నాలుగైదు రోజుల్లో బదిలీపై వస్తారని తెలిసింది. ఈమేరకు రెండు మూడు రోజుల్లో ఉత్తర్వులు జారీ కానున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ గా పని చేస్తున్నారు. ఇంతవరకు ఇక్కడ కమిషనర్ గా పని చేసిన పల్లి నల్లనయ్య జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ గా బదిలీ అయిన సంగతి తెలిసిందే. అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజుకు ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ నేపథ్యంలో బాలస్వామి ఇక్కడికి బదిలీపై వస్తారని తెలిసింది. ఈమేరకు ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు సుముఖంగా ఉన్నట్లు తెలిసింది.

**ప్రసాద్‌కు బ్రేకులు పడినట్లే! :** శ్రీకాకుళం నగర పాలక సంస్థ కమిషనర్ పివివిడి ప్రసాద్ విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ గా బదిలీపై వస్తారని ప్రచారం జరిగింది. గతంలో ఆయన ఇక్కడ అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేశారు. గత కమిషనర్ నల్లనయ్య బదిలీ అయిన వెంటనే ప్రసాద్ వస్తారని ఊహాగానాలు వినిపించాయి. ఆయన ఇక్కడికి రావడానికి చాలా ప్రయత్నాలు చేశారు. అయితే ఊహించని విధంగా అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి పేరు తెరపైకి వచ్చింది.

## దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం



**గుర్ల, జనవరి 31 (మేజర్ న్యూస్) :** మండలంలో ఎస్ఎస్ ఆర్ పేట గ్రామంలో జరుగుతున్న ఉచిత పశువైద్య శిబిరం దానా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది.అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమణాచలం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దానా ఫౌండేషన్ వైద్యాధికారులు లిఖిత,శిరీష పాడి రైతులతో మాట్లాడారు.పశువులు సంరక్షణ వాటి పరిరక్షణ తదితర అంశాలపై రైతులకు అవగాహన నిర్వహించారు, అక్కడికొచ్చిన రైతులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.తమ సంస్థ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.ఈ మేరకు డాక్టర్ రమణాచలం మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 98 పశువులకు సాధారణ చికిత్సలు,53 ఆవులు 22 పెయ్యలకు డివార్మింగ్ మందులను పంపిణీ చేసామన్నారు.8 పశువులకు చూడి తనిఖీలు,12 పశువులకు గర్భకోశ చికిత్సలు,600 గొర్రెలకి మేకలుకి నులిపురుగుల నివారణ మందులు వేశామని శిబిరంలో 22 మంది రైతులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామం, పెద్దలు, వల్లాపురం పశువైద్య అధికారి,డా.కె.శ్రీలక్ష్మి, జెవిఓ పిల్లా పైడిరాజు,గోపాల మిత్ర సిబ్బంది మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నోబుల్ టీచర్స్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్‌ను విడుదల చేసిన విద్యాశాఖ అధికారులు



**కొత్తవలస జనవరి 31 (మేజర్ న్యూస్) :** నోబుల్ టీచర్స్ అసోసియేషన్ విజయనగరం జిల్లా కొత్తవలస మండలం నూతనంగా ఏర్పడిన మండల శాఖను కొత్తవలస మండలం విద్యా శాఖ అధికారులు జి శ్రీదేవి 1, బండారు శ్రీనివాసరావు కీ 2 లకు మండల శాఖను పరిచయం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ క్యాలెండర్ను విద్యాశాఖ అధికారులు శ్రీదేవి శ్రీనివాసరావు చేతుల మీదుగా మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే పరిష్కరిస్తామని అలాగే పాఠశాల అభివృద్ధి విషయంలోనూ , విద్యార్థులను బడిలో విరివిగా చేర్చి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి మీరు ప్రయత్నం చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి గోవింద నాయుడు అలాగే కొత్తవలస మండలం అధ్యక్షులు చలుమూరి అప్పారావు, ప్రధాన కార్యదర్శి నీలి సత్య ప్రసాదు గౌరవ అధ్యక్షులు వంగపండు అప్పారావు , అసోసియేట్ ప్రెసిడెంట్ పి.వి .సీతారాం ట్రెజరర్ డెక్క అర్జున్. అదనకు ప్రధాన కార్యదర్శి నాయుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యంగా..

### పింఛన్ల పంపిణీ చేసిన జిల్లా పార్లమెంట్ తెదేపా అధికార ప్రతినిధి నీలాపు



**భోగాపురం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముందుకెళు ్తందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్య క్రమం అర్హులైన వారికి అందించ డమే లక్ష్యంగా పనిచేస్తున్నామని విజయనగరం పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి నీలాపు అప్పలరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని దిబ్బలపాలెం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే తెలుగుదేశం పార్టీయేనని అప్పలరామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు అధ్యక్షులు కొంగరాని రమణ, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గాబు ఆదినారాయణ, దల్లి నర్సింగ్ రెడ్డి, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థినికి కాలేజీ ఫీజు చెల్లింపు



**విజయనగరం టౌన్, జనవరి 31, మేజర్ న్యూస్ :** శ్రీ వాసవి చారిటీ మిత్రుల గ్రూప్ ఆర్థికంగా వెనుకబడిన అమ్మాయికి కాలేజీ ఫీజు 30,000/-లు చెల్లించారు. వరదా శ్రీనివాసరావు కుమార్తె కామేశ్వరి అవంతి ఇంజినీరింగ్ కాలేజీలో వీదీూ చదువుతుంది. ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఫీజు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న విషయం చారిటీ గ్రూప్ సభ్యులకు తెలిసి శుక్రవారం చారిటీ కార్యాలయం వద్ద రూ 30000/-లు అమ్మాయి తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రూప్ అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్ మాట్లాడుతూ చదువుకు ఆర్థిక సమస్యలు ఆటంకం కాకూడదని మా గ్రూప్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డిమ్స్ రాజు, కోశాధికారి సముద్రాల నాగరాజు, బి.వి.పి.ఎస్.రామయ్య, నానాజీ, కుమార్, శంకర్రవు, కట్టమూరి మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుని మాట.. పింఛన్ల పూబాట

### తూడెంలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**భోగాపురం, ఫిబ్రవరి 1, మేజర్ న్యూస్ :** అధినాయకుడు ఇచ్చిన మాట ప్రకారం నెలలో మొదటి రోజే అర్హులకు అందిస్తున్న పింఛన్లు వారి ముంగిటకే వెళ్తున్నాయని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. భోగాపురం మండలం తూడెం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండల ప్రత్యేకాధికారి ఎన్. వెంకటేశ్వర రావు, ఎంపీడీవో డి.డి.స్వరూపరాణి ఆధ్వర్యంలో పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. ప్రతి నెలా 1వ తేదీన ఇంటివద్దే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఆ రోజు ప్రభుత్వ సెలవు ఉంటే ముందుగానే వాటిని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు. సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ దాసరి అప్పలస్వామి, ఎంపీటీసీ ప్రతినిధి కోరాడ తాతారావు, రీసు రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షులుగా సత్యనారాయణ



**నెల్లిమర్ల, జనవరి 23, మేజర్ న్యూస్ :** వైసిపి నెల్లిమర్ల మండల యువజన విభాగం అధ్యక్షులుగా సతివాడ ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సత్య నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం శనివారం ఆదేశాలు జారీ చేసింది. అలాగే నెల్లిమర్ల నగరపంచాయతీ వైసిపి యువజన విభాగం అధ్యక్షులుగా కారుకొండ హరీష్ నియమితులయ్యారు. వైసిపి యువజన విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరుగా నల్లి శివని నియమించారు. వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేస్తామని చెప్పారు. తమకి ఈ పదవి ఇచ్చినందుకు శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీ సురేష్ బాబు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పింఛన్లతో పేదలకు ఆర్థిక భరోసా : ఎమ్మెల్యే కోళ్ల



**కొత్తవలస జనవరి 31. మేజర్ న్యూస్ :** ఏఇతర రాష్ట్రాలలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా కింద అధిక మొత్తంలో పింఛన్ ను ఆర్థిక సహాయం అందజేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. కూటమి ప్రభుత్వము అండగా నిలిచి ఆదుకుంటుందని శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి అన్నారు. ఈ మేరకు ఆమె మండలంలోని. గులివిందాడ .గణిశెట్టి పాలెం. రామచంద్రాపురం . గ్రామాలలో శనివారం దివ్యాంగులు. వృద్ధులకు. వితంతువులకు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా కింద వచ్చిన పింఛన్లను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం అధికారంలోకి రాగానే పింఛన్లను పెంచామని . పేదవాడి కోసం పింఛన్లను మొదలు పెట్టేది టిడిపి హయాములోనేనని గుర్తు చేశారు వృద్ధాప్య పింఛన్ మూడు వేల నుంచి ఒకేసారి నాలుగు వేలు. దివ్యాంగులకు 3000 నుంచి ఒకేసారి 6000 చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అన్నారు ప్రతి ఒక్కరికి పింఛన్లు ఒకటో తారీకు ముందే ఇంటింటికి వెళ్లి అందిస్తున్నామని పేదవాడు సహాయం చేస్తే వచ్చే సంతోషం ఏ పనిలో కూడా ఉండదని అన్నారు. ప్రజల ఆదాయం పెంచి అన్ని విధాల ఆదుకుంటున్నామని కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ. మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ. మాజీ సర్పంచుల కొరకు అప్పారావు బొబ్బిలి రమణ పిల్ల అప్పలరాజు. మాజీ ఎంపీటీసీ మిడతాన కాశి. నాయకులు జామి సూరిబాబు లంక శ్రీను బంగారు రమేష్ నక్కరాజు చిన్న రాము. కోరుబిల్లి ఉపేంద్ర. అప్పికొండ శ్రీను. ఎల్లపు సూరిబాబు. పలువురు ప్రజాప్రతితులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీడీఓ ఎస్ అప్పారావు పదవీ విరమణ సభ



**లక్క వరపు కోట జనవరి 31 (మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండలం ఎంపీడీఓ గా సింగం పల్లి అప్పారావు విధులు నిర్వహిస్తూ శనివారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీఓ కార్యాలయం ఆవరణలో కార్యాలయ ఉద్యోగులు సన్మాన సభ ఏర్పాటు చేసి ఎంపీడీఓ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన ఉద్యోగ ప్రస్థానం పై వక్తలు మాట్లాడారు విజయనగరం జిల్లా జామి మండలం తాండ్రంగి గ్రామం లో సాంబమూర్తి చిన్నమ్మ దంపతులకు సింగం పల్లి అప్పారావు జన్మించారు.

చదువు పూర్తి చేసుకుని కొట్నా పల్లి గిరిజన గ్రామం పంచాయతీ కార్యదర్శి గా 1981 లో ఉద్యోగం లో చేరి అంచె లంచెలుగా ప్రమోషన్ ద్వారా 2006 నుంచి 2022 వరకు ఈ ఓ పి ఆర్ డి గా2023 నుంచి 2025-26 వరకు ఎంపీడీఓ వివిధ హోదాలలో భాద్యతలు నిర్వహించడం జరిగింది అని 37 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగ ప్రయాణం లో అయన తన ధైన శైలి లో తన ఉద్యోగ ధర్మం నిర్వహించడం ద్వారా అందరి మన్ననలు ఏన్నో అవార్డు లు అందుకున్నారు అని కొనియాడారు 2009 2018 లో ఉత్తమ ఈఓపిఆర్డిగా 2025లో ఉత్తమ ఎంపీడీఓగా సేవా పురస్కారాలు అందుకున్నారు ఆని ఈ మొత్తం సర్వీస్ లో ఎక్కడా రిమార్క్ రాకుండా తన విధులు నిర్వహించడం జరిగింది ఆని అయన సేవలను తోటి ఉద్యోగులు కొనియాడారు ఎల్ కోట మండలం కి ఎంపీడీఓ గా వచ్చి అనేక ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకున్నారు ఆని మండల అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా అయన కృషి చేశారు ఆని ఇటు ఉద్యోగులను అటు అధికార పార్టీ నాయకులను ప్రతి పక్ష పార్టీ నాయకులను సమన్వయము చేసుకుని గ్రామాలలో అభివృద్ధి ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగేలా ఉద్యోగ బాధ్యత నిర్వహించడం ద్వారా ఎంపీడీఓ అప్పారావు అందరి మన్ననలు పొందారు.

ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ తన ఈ ఉద్యోగ ప్రయాణం లో తన కి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు ముఖ్యం గా ఎల్ కోట మండల ప్రజలు నాయకులు చాలా మంచి వారు ఆని అన్నారు ఎంత గొప్ప అధికారికి అయినా పదవి విరమణ తప్పదు ఆని తన ఉద్యోగం తద్వారా తాను చేసిన ఎన్నో పనులు తనకు సంతృప్తి ఇచ్చాయి ఆని అన్నారు ఈ సన్మాన కార్యక్రమం లో ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు వైస్ ఎంపీపీ శ్రీను రాజు అలాగే మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి ఎంపీటీసీ లు సర్పంచ్ లు ఏం ఈ ఓ కూర్మారావు తహసీల్దార్ టీ రమేష్ ఇతర మండలం అధికారులు సచివాలయ ఉద్యోగులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతపై చంద్రబాబుది కపట నాటకం : వైసీపీ



**చీపురుపల్లి జనవరి 31 (మేజర్ న్యూస్) :** తిరుమల లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి నేతలు చేసిన విష ప్రచారం పూర్తిగా అసత్యమని సిబిఐ విచారణలో తేలిపోయిందని వైసీపీ జిల్లా అధ్యక్షులు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్న కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ పార్టీ ఆదేశాల మేరకు శనివారం స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాజకీయ స్వార్థం కోసం తిరుమల వేదికగా ఆడిన నాటకం బట్టబయలైందన్నారు.

కోట్లాది మంది భక్తులు ఆరాధించే వేంకటేశ్వర స్వామిని, పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకోవడం అత్యంత నీచమైన చర్యన్నారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇంతటి దుర్మార్గపు ప్రచారాన్ని ఎన్నడూ చూడలేదని మండిపడ్డారు. చంద్రబాబు చేసిన దుష్ప్రచారాన్ని సాక్షాత్తు తిరుమల వేంకటేశ్వర స్వామియే తిప్పికొట్టారని, సుప్రీంకోర్టు వ్యాఖ్యలతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలతో ఆటలా, కేవలం రాజకీయ లబ్ధి కోసం భక్తుల సెంటిమెంట్లను దెబ్బతీస్తూ, పవిత్ర ఆలయ ప్రతిష్టను మసకబార్చేలా చంద్రబాబు వ్యవహరించారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను కాపాడటంలో రాజీ పడలేదని, చంద్రబాబు అలవాటు ప్రకారం చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ నాయకులు ఇప్పిలి అనంతం, మీసాల వరహాలనాయుడు, బెల్లాన వంశీ, పతివాడ రాజారావు, మంగళగిరి సుధారాణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్లాబ్ కల్వర్టు సి.సి రోడ్ ప్రాంభించిన ఎమ్మెల్యే బేబి నాయన



**తెర్లాం జనవరి 31 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని కొరటాం గ్రామంలో స్లాబ్ కల్వర్టు సి.సి. రోడ్ ను బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు బేబి నాయన శనివారం లాంచన ప్రాయంగా ప్రారంభించారు. జిల్లా పరిషత్ సాధారణ నిధులు తో చేపట్టిన పనులు గ్రామ యాత వీధి వద్ద నిర్మించిన స్లాబ్ కల్వర్టు మరియు సి.సి. రోడ్ ను ప్రారంభించిన బేబీ నాయన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బొబ్బిలి నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్య క్రమాలు చేస్తున్న సంగతి గ్రహించాలన్నారు. ముఖ్యంగా పల్లెలకు సాగు తాగనీటి పథకాలు అమలు కోసం చేస్తున్న విషయం కూడా లేకపోలేదు అని వివరించారు. కార్యక్రమంలో ఆయన తో పాటు బొబ్బిలి ఎ.ఎం.సి. చైర్మన్ నర్సుపల్లి వెంకట నాయుడు గ్రామ సర్పంచ్ క్లస్టర్ ఇంచార్జీ మర్రాపు శంకర రావు రెడ్డి గౌరి నాయుడు కరణం రమేష్ చేపే న శశి భూషణ్ అమరపు శ్రీధర్ (సురేష్) గులివిందల శ్రీను సాకేటి జగ్గారావు అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కిత్తన్న పేటలో స్పర్శ (కుష్టి ) వ్యాధిపై అవగాహనా సదస్సు



**లక్క వరపు కోట జనవరి 31 (మేజర్ న్యూస్) :** మండలం లోని కిత్తన్న పేట గ్రామంలో శనివారం స్పర్శ కార్యక్రమం లో భాగంగా కుష్టి వ్యాధి నివారణ పై అవగాహనా కార్యక్రమం ఎల్ కోట పి ఎచ్ సి వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించడం జరిగింది కుష్టి అనేదిమైక్రో భక్తీరియం లేప్రే అనే బాక్టీరియా వలన వ్యాప్తి చెందుతుంది ఆని ఈ వ్యాధి నివారణకి మందులు అందుబాటులో వున్నాయి ఆని ముందుగా గుర్తిస్తే నివారణ సులభం అని అన్నారు గాంధీ జి కుష్టు రోగులకు చేసిన సేవ కు గుర్తింపుగా గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు అవగాహనా కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుంది ఆని డాక్టర్ తెలిపారు ముదురు గోధుమ రంగు లో లేదా రాగి రంగులో స్పర్శ లేని మచ్చ కుష్టి వ్యాధి కి నిదర్శనం చెప్పొచ్చు అన్నారు చెవులు పై వీపు పై నొప్పి లేని బోడిపెలు కాళ్ళు చేతులు తిమ్మిర్లు కాళ్ళు వంకర పోవడం కను రెప్పలు మూసి తెరవ లేక పోవడం వంటి లక్షణా లు కనిపిస్తే వెంటనే డాక్టర్ ని సంప్రదించాలి ఆని ముందుగా వ్యాధి ని గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చు ఆని అన్నారు 15 రోజులు ప్రతి గ్రామంలో స్పర్శ పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామి వారి కళ్యాణం

**తోటపల్లి ఈవో బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి**

**అందరి సహకారంతో వైభవంగా స్వామివారి కళ్యాణం నిర్వహణ**



**గరుగుబిల్లి, జనవరి 31,మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి మరియు పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవమును అందరి సహకారంతో ఘనంగా నిర్వహించా మని దేవస్థానం కార్యనిర్వహణాధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడించారు. ఈమేరకు తోటపల్లి దేవస్థా నంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. శ్రీవెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవంకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొనడం జరిగిందన్నారు. కళ్యాణ మహోత్సవశీకు హాజరయ్యే భక్తులు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యంకు గురి కాకుండా ఉండేలా తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవారి కళ్యాణం జరిపించుకున్న భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేయడం జరిగిందని ఈవో బండ్లమూడి శ్రీనివాస్ తెలిపారు.కళ్యాణ మహో త్సవమును దేవస్థానంతో పాటు, తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సమన్వయంతో నిర్వ హించడం జరిగిందని ఈవో శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ముగిసిన పశు ఆరోగ్య శిబిరాలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరారాలు శనివారంతో ముగిశాయి. మండలంలోని 32 గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. 1419 పశు వులకు వివిధ వ్యాధులకు చికిత్సలు, 2598 దూడలకు ఏలిక పాముల నివారణ 8618 పశువులకు నట్టలనివారణ మందులతో పాటు, 29308 గొర్రెలకు, మేకలకు సామూహిక నట్టల నివారణ మందులను వేశారు. ఈ మొత్తం శిబిరాలలో 2221 మంది రైతులు లబ్దిపొందారు. ఈ శిబిరాలను జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శివ్వాలా మన్మధరావు పర్యవేక్షణలో స్థానిక పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభామాణిక్యరావు మండలం పశువైద్యధికారి చైతన్య శంకర్ ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రాస్ ప్రోగ్రాం ప్రారంభించిన ఎంపీపీ బి ప్రమీల



**పాచిపెంట, జనవరి 31, మేజర్ న్యూస్ :** వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చేసేందుకు ముందు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బి ప్రమీల సూచించారు. మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం క్రాస్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఎంపీపీ బి ప్రమీల ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ముఖ్యంగా ఏజెన్సీ గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అలాగే బోర్లు మరమ్మతులకు గురైనట్లయితే తక్షణమే మరమ్మతు చేపట్టి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని తెలిపారు. అలాగే బావిలలో శుభ్రం చేసి నీటి ఎద్దడి లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి పాచిపెంట వీరం నాయుడు, ఎంపీటీసీ గండి ఏడుకొండల రావు, ఎంపీడీవో బి వి జె పాత్రో మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ముగిసిన పశువైద్య శిబిరాలు

**– డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, డాక్టర్ అలజంగి స్రవంతిలు – విజయవంతంగా పశువైద్య శిబిరాల నిర్వహణ**





**గరుగుబిల్లి, జనవరి 31, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాలు శనివా రంతో ముగిశాయని పశుసంవర్ధక శాఖ వైద్యాధికారులు డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, డాక్టర్ అలజంగి స్రవంతిలు తెలిపారు.మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాలు ముగిసిన నేపథ్యంలో శనివారం వివరాలు వెల్లడించారు.ఈసందర్భంగా పశు వైద్యాధి కారులు డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ డాక్టర్ అలజంగి స్రవంతిలు మాట్లా డుతూ ఆయా గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాల్లో దాదాపు 993 పశువులకు తనిఖీలు నిర్వహించడం జరిగింద న్నారు.అదే విధముగా 1843 పెద్ద పశువులకు, 837 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరి గిందని తెలిపారు.7280 గొర్రెలు మరియు మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని పేర్కొన్నారు.7005 పౌల్ట్రీ పక్షులకు టీకాలు వేయడం జరిగిందని తెలి పారు. ఈపశు వైద్య శిబిరాలలో రైతులకు శాస్త్రీయ పశు పోషణ,పశు యాజమాన్య పద్ధతులు,పశు వ్యాధుల నివారణ చర్యలపై విస్తృతంగా అవగాహన కల్పించడం జరిగిందని చెప్పారు.పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు పాల ఉత్పత్తి పెంపు, రైతుల ఆదాయ అభివృద్ధికి ఈపశు వైద్య శిబిరాలు ఎంతగానో దోహద పడటం జరిగిం దని తెలిపారు.మండలంలో నిర్వ హించిన ఉచిత పశు వైద్య శిబిరాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులుతోపాటు పశు వైద్య సిబ్బంది, రైతులు తమ వంతు సహా య సహకారాలు అందించడం జరి గిందని డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, డాక్టర్ అలజంగి స్రవంతిలు తెలిపారు.

# మట్టి నమూనాల సేకరణ యాప్‌పై శిక్షణ



**పాచిపెంట, జనవరి 31, మేజర్ న్యూస్ :** నేలలో భూసారంగా పిలవబడే సేంద్రియ కార్బనాన్ని పెంచాల్సిన బాధ్యత ప్రకృతి సేద్య సిబ్బందిపై ఉందని మట్టి నమూనాలను జాగ్రత్తగా సేకరించి విశ్లేషణ ఫలితాల ఆధారంగా సేంద్రియ కర్బనాన్ని పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించాలని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. సాలూరు డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి మట్టి నమూనా సేకరణ యాప్‌పై ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ మట్టి నమూనాలను సేకరించేటప్పుడు గట్ల దగ్గరలో, పెంట కుప్పల దగ్గరలో చెట్టు నీడలో సేకరించకూడదని అన్నారు. ఒక ఎకరంలో ఐదు లేదా ఆరు చోట్ల మట్టిని సేకరించి కలిపి నీడలో ఆరబెట్టి మెత్తని మట్టిని క్వాడ్రింట్ పద్ధతిలో అరకిలో మెత్తటి మట్టిని సేకరించి లేబరేటరీకి పంపించాలని తెలిపారు. మట్టి నమూనా సేకరించేటప్పుడు క్యూఆర్ కోడ్ తప్పనిసరి అని సేకరించిన మట్టి నమూనాలను ఫిబ్రవరి 20వ తారీకు లోగా పార్వతీపురం మట్టి నమూనా పరీక్ష కేంద్రానికి పంపించాలని సూచించారు.

అనంతరం విశ్వనాథపురం గ్రామం రైతు క్షేత్రాలలో మట్టి నమూనా సేకరణ మరియు యాప్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రకృతి సేద్య ఎన్ఎఫ్ఏ అన్నపూర్ణ, ఏ ఈ ఓ నాగమణి మరియు ప్రకృతి సేద్య సిబ్బంది హాజరయ్యారు.

# కేంద్ర ప్రభుత్వం విధానాలపై ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె : సీఐటీయూ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** కార్మికుల, రైతాంగ హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన సమ్మెని విజయవంతం చెయ్యాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులకు భంగం కలిగించే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, 8 గంటల పని విధానాన్ని అమలుచేయాలని, రవాణా రంగంలో పెంచిన చాలానులు, టోల్ గేట్, ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ చార్జీలు తగ్గించి, సంక్షేమ పథకాలు అమలుచేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా కనీస వేతనం 26 వేలు చెల్లించాలని, స్కిం వర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రైతాంగ పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని చేయాలని, నిత్యావసర సరుకుల ధరలు, కరెంటు చార్జీలు తగ్గించాలని, పాత చట్టం ఉపాధి హామీని అమలుచేసి 200 రోజుల పనిదినాలు, రోజు వేతనం 600 చెల్లించాలని, కౌలు రైతులకు భూ యజమానితో సంబంధం లేకుండా పంట రుణాలు, పంట నష్టపరిహారం చెల్లించాలనే ప్రధాన డిమాండ్లపై ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె చేయాలని 11 కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా 500 రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా నిర్ణయించాయని తెలిపారు. ఈ సమ్మెలో 45 కోట్ల మంది కార్మిక వర్గం పాల్గొనున్నారని, అలాగే ప్రజలు కూడా స్వచ్ఛందంగా సమ్మె లోకి రావడం ద్వారా మోడీ కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.లక్ష్మి, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.గౌరీశ్వరి, ఎం.స్వర్ణ, ఏ.చంద్రకళ, ఎం విలాసమ్మ, బి.విజయమ్మ, కె.హైమావతి, కె.విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమ కట్టడాలపై సబ్ కలెక్టర్ అసంతృప్తి : సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నగర పంచాయతీ పరిధిలో వెంకట రాయుడు కోనేరును సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్ పరిశీలించారు. పార్కు కోసం స్థలశీ పరిశీలించి రెవిన్యూ ప్రకారం ఎంత వరకు ఉంది చూడగా టీచర్ కొలని వాసులు కొంతమంది అక్రమ కట్టడాలు చేపట్టడం తో వారికి ముందుగా నోటీసులు ఇచ్చి ఫైన్ వెయ్యాలని ఇంకా లేకుంటే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరిక జారి చేశారు. అలాగే పార్క్ కు సంబందించి అన్నిరకాలు గా కార్యాచరణ చేపట్టాలని రెవిన్యూ మరియు మున్సిపల్ మరియు పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. ఈయన తో పాటు తహసీల్దార్ రాదకృష్ణ మూర్తి,నగర పంచాయతీ ఎ ఇ, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు శ్రీస్వామివారి శ్రీచక్రతీర్థ స్నానం కార్యక్రమం

– తోటపల్లి ఆలయాల ఈవో బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడి – ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి





**గరుగుబిల్లి, జనవరి 31,మేజర్ న్యూస్ :** తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం పవిత్ర నాగావళి నదిలో శ్రీచక్రతీర్థస్నానం కార్యక్రమంను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని దేవ స్థానం కార్యనిర్వాహణాధికారి బండ్లమూడి శ్రీనివాస్ వెల్లడించారు.తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.

ఉదయం సుప్రభాతసేవ, నిత్యారాధన విశేష హోమములు మంగళశాసనములు తదితర పూజా కార్యక్రమాలు జరగ సున్నాయని తెలిపారు. అనంతరం పవిత్ర నాగావళి నదిలో శ్రీచూర్ణోత్సవం, శ్రీచక్ర తీర్థస్నానములు కార్య క్రమమును ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీ స్వామివారి శ్రీచక్రతీర్థస్నానములు కార్య క్రమం ఆలయ ప్రధాన అర్చకులు వి.వి.అప్పలాచార్యులు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొనాలని ఈవో వివి సూర్య నారాయణ తెలిపారు.

# సంపద కేంద్రాల నుంచి ఆదాయం సమకూర్చుకోవాలి

– పరిశీలించిన ఇఓపిఆర్‌డి ఎల్.గోపాలరావు – పంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్





**గరుగుబిల్లి, జనవరి 31, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద కేంద్ర తయారీ కేంద్రాల ద్వారా గ్రామ పంచాయతీలు ఆదా యమును సమ కూర్చు కోవాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్.గోపాలరావు వెల్లడించారు. మండల పరిధిలోని శివ్వాం గ్రామ పంచాయతీలో శనివారం గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్ తో కలిసి చెత్త నుండి సంపద కేంద్రమును పరిశీలించారు. ఈసందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో గోపాలరావు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.

గ్రామ పంచాయతీల్లో సేకరించిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచా యతీల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాలని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచాయతీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్య మెరుగు పరచడం జరుగుతుందని పేర్కొన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి వేయడం జరుగుతుందన్నారు. పంచాయతీలో ఎప్పటి కప్పుడు పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామని పంచాయతీ కార్యదర్శి నీరస రవికుమార్ పేర్కొన్నారు.

## హిందువుల మనో భావాలతో ఆడుకున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్

# బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలి

– మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు – వైయస్సార్సీపి నిరసనలో ఉద్రిక్తత – తిరుమల లడ్డూ వివాదంపై సిట్ స్పష్టతనిచ్చిందన్న వైయస్సార్సీపి – ఈ నేపథ్యంలో ర్యాలీని అడ్డుకున్న పోలీసులు.. ప్లకార్డుల ప్రదర్శన నిలిపివేత.







**పార్వతీపురం, జనవరి 31, మేజర్ న్యూస్ :** తిరుమల ప్రసాదానికి చంద్రబాబు చేసింది ఘోర అపచారం, ముఖ్యమంత్రి పదవిలో చంద్రబాబు తప్పులు చేశారూ, పవిత్ర తిరుమల ప్రసాదాన్ని రాజకీయాలకు వాడుకున్నాడు. చంద్రబాబు కుట్రల కారణంగా కలిగిన అపచారాల వల్ల రాష్ట్ర ప్రజలకు కష్టం, నష్టం రాకూడదు అందుకే పాప పరిహార పూజలు చేయడం జరిగినది అని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. ఆయన సారథ్యంలో శ్రీనివారం బెలగాం వార్డులలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆయన వైసిపి శ్రేణులు తో కలిసి పాప పరిహార పూజలు నిర్వహించి ఈ కోటప్ప ప్రభుత్వం పెద్దలు చంద్రబాబు పవన్ కళ్యాణ్ కు దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని రాష్ట్ర ప్రజలను హిందువులను కాపాడాలని కోరుకుంటూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో పాప పరిహారం పూజల కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పోలీసులు తీవ్ర అడ్డంకులు సృష్టించినప్పటికీ వాటన్నింటినీ ఎదుర్కొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగినది. పాప పరిహార పూజలు అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక భారీ కుట్ర పూర్తిగా బద్దలైంది. అబద్దాల పునాదులపై, విషప్రచారంతో, చిచ్చును రాజేసి రాజకీయ లాభాలు పొందాలన్న చంద్రబాబు నాయుడు రచించిన కుట్ర చివరకు కూలిపోయింది. నిజం గెలిచింది. అబద్ధం ఓడిపోయింది అన్నారు.తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని వేదికగా చేసుకుని, స్వామివారి ప్రసాదాన్నే ఆయుధంగా మార్చిన చంద్రబాబు నాటకం పూర్తిగా భగ్నమైంది. ఇంత నీచమైన రాజకీయాన్ని ఇంత అమానవీయమైన దుష్ప్రచారాన్ని రాష్ట్ర రాజకీయాల్లో ఎప్పుడూ చూడలేదు అన్నారు.రాజకీయ స్వార్థం కోసం చంద్రబాబు కోట్లాది భక్తుల మనోభావాలతో ఆడుకున్నాడు. ఈ దుర్మార్గపు కుట్రను తిరుమల వెంకన్న స్వామే కూల్చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మూడు మండలాల, పురపాలక సంఘం పార్టీ ప్రజా ప్రతినిదులు చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, మండలాల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, బలగ శ్రీరాములు నాయుడు, పాలవలస మురళీకృష్ణ, జడ్పీటీసీలు అలజంగి రవి కుమార్, మామిడి బాబ్జీ, బలగ నాగేశ్వరరావు, ఎంపీపీలు మజ్జి శోభారాణి, గుడివాడ నాగమణి, బలగ రవణమ్మ, వైఎస్ ఎంపీపీలు సిద్దా జగన్నాథం, బి రవికుమార్, వెలిది సాయిరాం, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిలు పోల సత్యనారాయణ, తప్పిట ప్రసాద్, రాష్ట్ర మాజీ దాసరి కార్పొరేషన్ చైర్మన్ రంగుముద్రి రమాదేవి, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, రాష్ట్ర, నియోజకవర్గ, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన సర్పంచ్ అంబటి రాంబాబు

– అత్యంత పారదర్శకంగా పింఛన్లు పంపిణీ సర్పంచ్ రాంబాబు



**గరుగుబిల్లి, జనవరి 31, మేజర్ న్యూస్ :** ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ లు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగు తోందని...అదే విధంగా పేదల ముఖంలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయమని సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచాయతీలో పేదల సేవలలో భాగముగా ఎన్టీఆర్ భరోసా పింఛ న్లను సర్పంచ్ అంబటి రాంబాబు శనివారం పంపిణీ చేశారు.ఈసం దర్భంగా సంతోషపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ కేవలం సంక్షేమము మాత్రమే కాదని ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుందని తెలి పారు.ప్రతి నెల ఒకటవ తేదీన పింఛన్లను అందజేయడం జరుగుతుందన్నారు. అయితే ఫిబ్రవరి నెలకు సంబంధించి ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంద న్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షే మ పథకాలు అందించడమే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని సర్పంచ్ అంబటి రాంబాబు పేర్కొన్నారు.ఈకార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నగిరెడ్డి వెంకటనాయుడు,దత్తి పరిసినాయుడు, గాడి వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుబయట మద్యం తాగిన ముగ్గురికి

# 15 వందలు ఫైన్ : ఎస్ఐ అమ్మన్న రావు



**సీతంపేట మేజర్ న్యూస్ :** ఆరుబయట మద్యం తాగినా, మద్యం తాగి వాహనం నడిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ ఐ వై అమ్మన్న రావు తెలిపారు. ఆరుబయట మద్యం తాగిన ముగ్గురిని అదుపులోకి తీసుకొని పాలకొండ మెజిస్ట్రేట్ ముందు శనివారం హాజరు పరచగా ఒక్కరికి ఐదు వందలు రూపాయలు వంతున ఫైన్ వేసారని ఎస్ఐ అమ్మన్న రావు స్పష్టం చేసారు. అలాగే అడ్వాంచర్ పార్కు వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు.

# సమస్యను నిన్న చూశారు.. నేడు పరిష్కరించారు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

22వ వార్డులో చురుగ్గా సాగుతున్న పారిశుద్ధ్య పనులు





**పార్వతీపురం, జనవరి 31, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మున్సిపాలిటీలో 22వ వార్డులో నిర్వహించిన వార్డు పర్యటన కార్యక్రమంలో పర్యటించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకు ప్రజలు పలు సమస్యలను చూపించారు. ఆ సమస్యలను చూసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలకు ఇచ్చిన మాటను ఆయన నిలబెట్టుకున్నారు. అందులో భాగంగానే నేడు 22వ వార్డులో కాలువల్లో పూడికలు యుద్ధ ప్రాతిపదికన తీయించారు. వార్డు పర్యటనలో ప్రజలకు ఇచ్చిన మాట తక్షణమే ఆయన నిలబెట్టారు. ఒక్క 22వ వార్డె కాకుండా మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో కూడా ఇదే విధంగా సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే విజయచంద్ర శ్రీకారం చుట్టడంతో పట్టణ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**విబి-జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలి.. బైక్ ర్యాలీ**
**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు**



**సీతానగరం జనవరి 31 మేజర్ న్యూస్ :** మండలకేంద్రంలో బుడ్డి పేట, పెద బోగిల,సీతానగరం,అప్పయ్య పేట, ఆద్వర్యంలో విబి రామ్ జీ పథకాన్ని రద్దు చేసి,పాత ఉపాధిహామీ చట్టాన్ని అమలు చేయాలని బైక్ ర్యాలీ ప్రసారం చేసారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా, కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు మాట్లాడుతూ 2006 సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను వామపక్షాల ఒత్తిడి తో తీసుకు వచ్చారని ఈ చట్టం లో పని హక్కు గ్యారెంటీ ఉందని, రాష్ట్ర ప్రభుత్వాలకు 10/ శాతం నిధులు నుండి 40/ శాతం కు పెంచారని, ఇది రాష్ట్రాల పైన బారం పడుతుందని, కూలీలు కు పని కల్పించడానికి బారం అవుతుందని అన్నారు, మహాత్ముడు గాంధీ పేరు తిసివేయడం అంటే దేశ ప్రజలు ను అవమానించడమేనని , కొత్తగా తీసుకు వచ్చిన చట్టం లో ఫేస్ యాప్ పెట్టారని, రెండు పూటలా పని పెట్టారని, మెట్ లు కు ప్రోత్సాహం తీసివేశారని, టెంట్లు, మెడికల్ కిట్లు, ఇతర సదుపాయాలు తీసివేసారని, భవిష్యత్ లో పేదలకు కడుపునిండా తిండి దొరికే, ఉపాధి హామీ చట్టం ను ఎత్తివేయాడాని వేసిన కుట్ర అని అన్నారు, వెంటనే కొత్త ఉపాధి పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను అమలు చేసి, సంవత్సరానికి 200 రోజులు పని దినాలు పెంచాలని, రోజు కూలీ 600/ రూపాయిలు ఇవ్వాలని పై సమస్యలపరిష్కారం కోసం ఫిబ్రవరి 6న తహసీల్దార్ కార్యాలయం వద్ద జరుగు నిరసన లో పాల్గొవాల్సిందిగా ప్రజలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో జి, వెంకటరమణ, పిట్టల సీతారాం, సిహెచ్, క్రిష్ణ, ఆర్, రాము, వై, రామారావు, పి, చిన్నారావు, ఆర్, సింహాచలం, బి.పాపయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా పింఛన్లు పంపిణీ

**పింఛను పంపిణీ చేసిన నల తిరుపతినాయుడు**
**గరుగుబిల్లిలో పింఛన్లు పంపిణీ చేసిన తిరుపతినాయుడు**



**గరుగుబిల్లి, జనవరి 31, మేజర్ న్యూస్ :** ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ లు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతోందని...అదే విధం గా పేదల ముఖంలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయమని గరుగుబిల్లి తెలుగుదేశంపార్టీ నాయకులు నల్ల తిరుపతినాయుడు అన్నారు.మండల కేంద్రంలో శనివారం పేదల సేవలలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను టీడీపీ నాయకులు నల్ల తిరుపతినాయుడు పంపిణీ చేశారు.ఈసంద ర్భంగా టీడీపీ నాయకులు నల్ల తిరుపతినాయుడు మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ కేవలం సంక్షేమము మాత్రమే కాదని ప్రజల పట్ల ప్రభు త్వానికి ఉన్న బాధ్యతను వ్యక్తం చేస్తుందని తెలి పారు.ప్రతి నెల ఒకటవ తేదీన పింఛన్లను అంద జేయడం జరుగుతుందన్నారు. ఈనెల ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందు గానే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ కుప్పిలి అనూష, టిడిపి నాయకులు గర్భాపు సాంబమూర్తి పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మహాత్మ గాంధీ పేరు తొలగించరాదు

## కాంగ్రెస్ పోరుబాటలో మేము సైతం పెద బొండపల్లి గ్రామస్తులుతో బలోపేతం



**పార్వతీపురం, జనవరి 31, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గం లో బచావో సంగ్రహ్ కార్యక్రమంలో భాగంగా పెద్ద బొశీ డపల్లి గ్రామంలో అరకు పార్లమెంట్ కోఆర్డినేటర్, పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామంలో ఉన్న ఉపాధి కార్మికులు, గ్రామపంచాయతీ పెద్దల సమక్షంలో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధహామీ పథకాన్ని పేరు మార్చి జి రాంజీ వీబీ గా అమలు చేయడానికి కొత్త చట్టాన్ని తీసుకు వచ్చిందని ఈ కొత్త చట్టంతో కార్మికులకు నష్టం జరుగుతుందని కొత్త చట్టంలో ఉన్నలొసుగు లన్నీ ప్రజలకు వివరించారు ఉపాధి కార్మికులంతా మహాత్మా గాంధీజీ పేరును కొనసాగించాలని నినాదాలు ఇచ్చారు 90% నిధులు కేంద్రమే భరించాలని కోరారు ఉపాధి హామీ రక్షణ పోరాటంలో మేము కాంగ్రెస్ వెంట నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించు కుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్వతీపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకర్రావు, పార్వతీపురం మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొక్కాపు వెంకటరమణ, పట్ల సింగు రవికుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు సురేష్ కుమార్ గ్రామపంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసిన పాపం కూటమి నేతలదే



**పాలకొండ, మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారి లడ్డూపై దుష్ప్రచారం చేసిన కూటమి నాయకుల ఘోర అపచారానికి పరిహారంగా పాలకొండలో కార్గిల్ జంక్షన్ వద్ద ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పాలకొండ నియోజకవర్గంకు చెందిన వైయస్సార్సీపీ పార్టీ శ్రేణులు, భక్తులు, ప్రజలతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్ మరియు పాలకొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, పాలకొండ నియోజకవర్గ వైయస్సార్సీపీ పార్టీ ఇంచార్జ్ విశ్వాసరాయి కళావతి ఆధ్వర్యంలో కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి శనివారం నాడు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విక్రాంత్ మరియు పాలకొండ మాజీ ఎమ్మెల్యే కళావతి మీడియాతో మాట్లాడుతూ రాజకీయ స్వార్థం కోసం పరమ పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ తప్పుడు ప్రచారంతో శ్రీవారి భక్తుల్ని మానసిక క్షోభకు గురి చేసిన నారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్, కూటమి శ్రేణులు తక్షణమే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

శ్రీవారి లడ్డూలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని ఎన్.డి.డి.బి, ఎన్.డి.ఆర్.ఐ తేల్చేసినప్పటికీ, ఇంకా నిస్సిగ్గుగా పదే పదే అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను కూటమి నేతలు గాయపరుస్తున్నారని వారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక భారీ కుట్ర పూర్తిగా బద్దలైంది. అబద్దాల పునాదులపై, విషప్రచారంతో, చిచ్చును రాజేసి రాజకీయ లాభాలు పొందాలన్న చంద్రబాబు నాయుడు రచించిన కుట్ర చివరకు కూలిపోయింది. నిజం గెలిచి అబద్ధం ఓడిపోయింది. తిరుమల శ్రీవారి ఆలయాన్నీ వేదికగా చేసుకొని, స్వామి వారి ప్రసాదాన్నే ఆయుధంగా మార్చిన చంద్రబాబు నాటకం పూర్తిగా భగ్నమైంది. ఇంత నీచమైన రాజకీయాన్ని, ఇంత అమానవీయమైన దుష్ప్రచారాన్ని రాష్ట్ర రాజకీయాల్లో ఎప్పుడూ వారు చూడలేదన్నారు.

2024 సెప్టెంబరు 18న, కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో, ముఖ్యమంత్రి హోదాలో ఉండి చంద్రబాబు చేసిన ప్రకటన ఒక మహాపాతకం. "తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసింది" అంటూ ఆధారాలు లేకుండా మాట్లాడటమే ఈ కుట్రకు పునాదిరాయన్నారు. అదే రోజు రాష్టంలో ఈ విష రాజకీయానికి ఆరంభం అయిందన్నారు. ఈ అబద్ధాన్ని చంద్రబాబొక్కడే కాకుండా ఆయన పార్టీ, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ తో పాటూ కూటమికి ఓడిగం చేసే ఎల్లో మీడియా కలిసి విషప్రచారాన్ని రాష్ట్రవ్యాప్తంగా వ్యాపింపజేశారన్నారు. చంద్రబాబుకు రాజకీయాల కోసం దేన్నైనా వాడుకోవడం అలవాటన్నారు. అదే అలవాటుతో కోట్లాది మంది భక్తులు ఆరాధించే తిరుమల శ్రీవారిని, శ్రీవారి ప్రసాదాన్ని, పవిత్ర ఆలయాన్ని కూడా వాడుకున్నాడన్నారు. తిరుమల ఆలయానికి, లడ్డూ ప్రసాదానికి ముఖ్యమంత్రి స్థానంలో ఉండిమరీ చంద్రబాబు ఘోర అపచారం చేసిన కారణంగా, రాష్టానికి ప్రజలకు ఎలాంటి నష్టం, కష్టం రాకూడదని ఆ దేవుడ్ని ప్రార్థిస్తూ పాప పరిహార పూజలు చేశామన్నారు.కూటమి నేతలకు శ్రీవారు మంచి బుద్ధిని ప్రసాదించాలన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంపై అసత్య ప్రచారాలు కూటమి నేతలు మానుకోవాలన్నారు. లేనిపక్షంలో శ్రీవారి ఆగ్రహానికి, భక్తుల ఆగ్రహానికి, ప్రజల ఆగ్రహానికి కూటమి నేతలు, కూటమి పార్టీ శ్రేణులు గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీరితో పాటూ.. పాలకొండ నియోజకవర్గంకు చెందిన నాలుగు మండలాల వైయస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో ఉన్న వైయస్సార్ సీపీ పార్టీ అనుభంద విభాగ కమిటీల అధ్యక్షులు, పార్టీ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేదలకు అన్నప్రసాద వితరణ



**గరుగుబిల్లి, జనవరి 31, మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహన రావు మాస్టారు, సుగుణ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా శనివారం పేదలకు అన్నప్రసాద విత రణ కార్యక్రమంను నిర్వహించారు. ఈమేరకు ప్రధాన రహదారి పరిధి లోని శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద పేదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంను బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు, సుగుణ దంపతుల వివాహ వార్షికోత్సవం సంద ర్భంగా నిర్వహించడం జరిగిందని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అదేవిధంగా వివాహ వార్షికోత్స వం సందర్భంగా పేదలకు అన్న ప్రసాద వితరణ చేయడం తనకు ఎంతో సంతృప్తి నిస్తోందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాధికులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు తెలి పారు.పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవము సందర్భాల్లో పేదలకు అన్నప్రసాద వితరణతో పాటు బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "ముస్తాబు"లో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు




**గరుగుబిల్లి, జనవరి 31, మేజర్ న్యూస్ :** జియ్యమ్మవలస మండలం పెద మేరంగి జంక్షన్‌లోని శ్రీ తిరుమల సాయి హైస్కూల్ లో అమలు చేస్తున్న "ముస్తాబు" కార్యక్రమంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహు మతులను అందజేయడం జరుగుతోందని కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి అన్నారు. పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పెదమేరంగి జంక్షన్ లోని శ్రీ తిరుమల సాయి హైస్కూల్‌లో కరెస్పాండెంట్ రౌతు సరళ కుమారి ఆధ్వర్యంలో "ముస్తాబు" కార్యక్రమమును విజయవంతంగా నిర్వహిస్తు న్నారు. ఈసందర్భంగా శ్రీతిరుమల సాయి హైస్కూల్లో అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమంలో భాగముగా ప్రతి తరగతి నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేసి బహుమతులను అంద జేయడం జరుగుతుందని కరస్పాం డెంట్ సరళకుమారి తెలిపారు. అనంతరం జరిగిన సమావేశంలో శ్రీతిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళకుమారి మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత,మంచి అలవాట్లు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంచే లక్ష్యముతో శ్రీతిరుమల సాయి హైస్కూల్లో అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమమును విజయ వంతం చేయడం జరుగుతోందన్నారు.

# వుడ్‌వర్కింగ్, ఫర్నిచర్ తయారీలో భారత వృద్ధికి ఇండియావుడ్ 2026 కొత్త ఊపిరి

**– భారత్ – ఈయూ 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్'తో మార్కెట్ యాక్సెస్, ఎగుమతులకు భారీ బూస్ట్**

**విశాఖపట్నం, జనవరి 31, మేజర్ న్యూస్:** ఫిబ్రవరి 26 నుంచి మార్చి 2, 2026 వరకు బెంగళూరులోని బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ మరోసారి ప్రపంచ వుడ్‌వర్కింగ్, ఫర్నిచర్ తయారీ పరిశ్రమకు కేంద్రంగా మారనుంది. న్యూరెన్‌బర్గ్ మెస్సే ఇండియా నిర్వహిస్తున్న ద్వైవార్షిక ప్రదర్శన ఇండియావుడ్ 2026 26వ ఎడిషన్‌గా జరుగుతోంది. వుడ్‌వర్కింగ్, ఫర్నిచర్ ఉత్పత్తి, మ్యాట్రెస్ తయారీ రంగాలకు ఇది ఒక గ్లోబల్ సమ్మిట్‌గా నిలుస్తోంది. ఈ కార్యక్రమానికి యూరోపియన్ ఫెడరేషన్ ఆఫ్ వుడ్‌వర్కింగ్ మెషినరీ మాన్యుఫాక్చరర్స్ మద్దతు ఇస్తోంది. ఇప్పటివరకు జరిగిన ఎడిషన్లలోనే అతిపెద్దదిగా నిలవనున్న ఇండియావుడ్ 2026లో 50కుపైగా దేశాల నుంచి 1,000 కిపైగా బ్రాండ్లు పాల్గొననున్నాయి. సుమారు 90,000కిపైగా పరిశ్రమ నిపుణులు హాజరుకానున్నారు. 85,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రదర్శన జరగనుంది. ఇది గత ఎడిషన్‌తో పోలిస్తే 15 శాతం వృద్ధిని సూచిస్తోంది. ఈ విస్తృత అంతర్జాతీయ భాగస్వామ్యం భారత తయారీ సామర్థ్యాలపై పెరుగుతున్న గ్లోబల్ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. అధునాతన తయారీ, ఎగుమతులు, ప్రపంచ సమీకరణ ప్రధాన వృద్ధి శక్తులుగా ఉన్న 'వికసిత్ భారత్' విజన్‌కు ఇది అనుగుణంగా ఉంది. ఈ సందర్భంగా న్యూరెన్‌బర్గ్ మెస్సే ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సోనియా ప్రసార్ మాట్లాడుతూ ఇండియావుడ్ 2026 భారత వుడ్‌వర్కింగ్, ఫర్నిచర్ తయారీ పరిశ్రమలో పెరుగుతున్న ఆత్మవిశ్వాసం, పరిపక్వత, గ్లోబల్ ఆకాంక్షలకు ప్రతీక అన్నారు. ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద ఎడిషన్‌గా, భారత్‌ను విశ్వసనీయ తయారీ గమ్యస్థానంగా ప్రపంచ సరఫరా గొలుసులో కీలక లింక్‌గా మరింత బలోపేతం చేస్తోందన్నారు. బలమైన అంతర్జాతీయ భాగస్వామ్యం, సాంకేతికత, స్థిరత్వం, నైపుణ్యాభివృద్ధిపై ఉన్న దృష్టి పరిశ్రమ అంతర్జాతీయ పోటీతత్వానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

# తిరుపతి లడ్డుపై కూటమి ప్రభుత్వం చేస్తున్న నీచ రాజకీయాలు తగవు

**– వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్**



**ఆమదాలవలస, జనవరి 31, మేజర్‌న్యూస్:** తిరుమల – తిరుపతి పవిత్రమైన లడ్డుపై కూటమి ప్రభుత్వం నీచ రాజకీయాలు చేయడం తగదని వైసిపి ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆరోపించారు. ఆమదాలవలస పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న నీచ రాజకీయాలకు కూటమి నాయకులకు తగిన బుద్ధిని ప్రసాదించాలని శనివారం కొబ్బరికాయలు కొట్టి, స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు అనేది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి, సంప్రదాయానికి, ఆధ్యాత్మిక పవిత్రతకు ప్రతీక. అలాంటి పవిత్ర అంశాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం కూటమి ప్రభుత్వ నీచ మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. తిరుపతి లడ్డు విషయంలో ప్రజల్లో అనవసరమైన అనుమానాలు సృష్టిస్తూ, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా కూటమి ప్రభుత్వం కావాలని తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలనపై దృష్టి పెట్టలేకపోయిన ఈ ప్రభుత్వం, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి తిరుమల లడ్డు లాంటి పవిత్ర అంశాన్ని కూడా రాజకీయ అజెండాగా మార్చడం అత్యంత ఖండనీయమని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తిరుమల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని అత్యంత నీచమైన ఆరోపణకు తెరతీసారని అన్నారు. సి.బి.ఐ ఛార్జిషీట్ తో వాళ్ళ ఆరోపణలు అసత్యమని తిరుపతి లడ్డులో ఎటువంటి జంతు కొవ్వు కలవలేదని తేలిపోవడంతో ప్రజల్లో వారికి ఎదురవుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి చేస్తున్న రాజకీయ కుట్ర మాత్రమేనని స్పష్టం చేశారు. భక్తుల విశ్వాసంతో ఆటలాడే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదని, ఇటువంటి చర్యలను ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. తిరుమల లడ్డు తయారీ, నాణ్యత, పవిత్రతపై శాస్త్రీయమైన, సంప్రదాయబద్ధమైన విధానాలు కొనసాగుతున్నాయని, వాటిపై అనవసర రాద్ధాంతం చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం భక్తుల్లో అయోమయాన్ని సృష్టిస్తోందన్నారు. ఇది పూర్తిగా రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న దుష్ప్రచారమని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం తక్షణమే ఈ నీచ రాజకీయాలు మానేసి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని, తిరుమల లడ్డు వంటి పవిత్ర అంశాలను రాజకీయాలకు అతీతంగా ఉంచాలని చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. లేకపోతే ఆ దేవదేవుడే ప్రజల ద్వారా తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అరకు మారథాన్ చాంపియన్స్ ప్రారంభం

**– క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి – అరకు ఫెస్ట్ కు మరింత వన్నె తెచ్చిన అరకు మారథాన్**

**– అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**




**అరకులోయ, జనవరి 31, మేజర్‌న్యూస్:** క్రీడల్లో రాణించడం వల్ల అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు,ఖ్యాతి లభిస్తుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు.అరకు ఫెస్ట్ సందర్భంగా రవ్వలగుడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంజోడ పైనరీ వరకు 5 కిలోమీటర్ల మేర నిర్వహించిన అరకు మారథాన్ ఛాంపియన్‌షిప్ ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.క్రీడల ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యంతో పాటు పేరు ప్రఖ్యాతులు కూడా లభిస్తాయని ఆయన చెప్పారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో క్రీడల పరంగా ప్రతిభకు కొదవలేదని,క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి ప్రపంచంలో మంచి పేరు తెచ్చే అవకాశం ఉందన్నారు.ఈ ప్రాంతంలో ఉండే వ్యక్తుల శరీర సౌష్టవం,శక్తి భగవంతుడు ఇచ్చిన వరమని వాటిని క్రీడల్లో ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. సంకల్ప బలం ద్వారా ఒలింపిక్స్ లాంటి అంతర్జాతీయ పోటీలలో రాణించే సత్తా ఉన్న క్రీడాకారులు మన ప్రాంతంలో ఉన్నారని,అరకు లాంటి మారథాన్లు ఉపయోగించుకొని మరింతగా మెరుగుపడాలన్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన మారథాన్లో 05 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వరకు 500 మంది క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయడం అరకు ఫెస్ట్ కి మరింత ఉత్సాహాన్ని,అందాన్ని తీసుకువచ్చిందన్నారు.ఒక దేశం ఆర్థికంగా పరిపుష్టంగా లేకపోయినను,మిలటరీ పరంగా శక్తిమంతం కాకపోయినను, క్రీడల ద్వారా మాత్రం ఆ దేశం యొక్క పేరు, గౌరవం, ప్రతిష్ట ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతుందని, అందుకు ఉదాహరణ జమైకా దేశం అని ఆయన తెలిపారు. భారతదేశ ప్రపంచ సంపన్న దేశాలలో మొదటి ఐదు స్థానాల్లో ఉందని,అది మనకు ఎంతో గర్వకారణమన్నారు. భారతదేశం లేకుండా అంతర్జాతీయ వ్యవహారాలు లేవని, ప్రపంచ రాజకీయాలను శాసిస్తుందని, ప్రపంచ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుందని,శాంతి స్థాపనకు దిక్సూచిగా నిలుస్తుందన్నారు.అదే విధముగా రాబోయే ఒలింపిక్స్ లో మనమందరం కూడా కష్టపడి గోల్డ్ మెడల్స్ సాధించి మొదటి మూడు స్థానాల్లో గర్వంగా నిలబడే విధంగా క్రీడా పరంగా అందరూ తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ ప్రాంతంలో చురుకుదనం, వేగం,చైతన్యం కలిగిన ఆణిముత్యాలు ఉన్నారని, వారిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,అధికారులు ప్రతిభ ఉన్న స్థానిక క్రీడాకారులను గుర్తించి పోటీలలో రాణించే విధంగా ప్రోత్సహించాలని ఆయన సూచించారు.రాజకీయాల గురించి,చట్టాల గురించి మాట్లాడే దానికంటే క్రీడల గురించి ఎక్కువగా మాట్లాడే రోజులు రావాలన్నారు.స్థానిక కోచ్ సింహాద్రి వంటి వారు చాలా మంది ఈ ప్రాంతంలో ఉన్నారని, ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి గ్రామంలో ప్రతిభ ఉన్న క్రీడా కారులకు శిక్షణ మెరికల్లా తయారు చేయాలన్నారు. దాని ద్వారా క్రీడలపరంగా అరకు ఖ్యాతి విశ్వవ్యాప్తం అవుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యోగాంధ్ర గురించి ఏ వేదిక మీద నైనా,దావోస్ వెళ్లినా మాట్లాడేటప్పుడు అరకు యోగ ప్రస్తావన లేకుండా ఉండదని,అది మన అరకుకు యోగ పరంగా లభించిన గుర్తింపు అన్నారు. నిర్విరామంగా విద్యార్థులచే 108 సూర్య నమస్కారాలు చేయించడం ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం జరిగిందని,ఈ సందర్భంగా యోగాంధ్రలో అరకు పేరు మార్మోగిందన్నారు. అల్లూరి జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్,ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ యువత క్రీడల వైపు ఆసక్తి కనబరచడం వల్ల దురలవాట్లకు దూరంగా ఉండవచ్చన్నారు. శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండి వారు ఎంచుకున్న ఏ రంగంలోనైనా మెరుగ్గా రాణించగలుగుతారని, శక్తివంతమైన శరీర నిర్మాణం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా అరకు మారథాన్ ఛాంపియన్స్ ను గన్నెల గ్రామానికి చెందిన వి.రమేష్ కు ప్రథమ బహుమతి కింద 15,000 రూపాయలు,రెండో బహుమతి కింద విశాల్ అభిషేక్ కు10,000 రూపాయలు,మూడోవ బహుమతిని వి. అప్పలస్వామికు 5,000 రూపాయలు,నాల్గవ స్థానంలో నిలిచిన జి.అద్ద,వి.మోహన్ రావులకు,ఐదవ బహుమతిని వి.శ్యామ్యూల్ కు అవార్డులు, జ్ఞాపికలు అందజేశారు. మారథాన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర,పెదలబుడు మేజరు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు,పాడేరు డి.ఎస్.పి అభిషేక్,ఇన్చార్జ్ ఆర్డిఓ,టి డబ్ల్యూ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు,జిల్లా పంచాయతీ అధికారి,డి ఎస్ టి ఓ,ఫారెస్ట్ రేంజ్ అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ నిధులకు రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి

**– ఆమదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు**



**ఆమదాలవలస, జనవరి 31, మేజర్‌న్యూస్:** పీఎం కిసాన్ 22వ విడత నిధులు పొందుటకు తప్పనిసరిగా ప్రతీ రైతుకు ఫార్మర్ ఐడి(రైతు గుర్తింపు సంఖ్య) కలిగి ఉండాలని ఆమదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గుర్తింపు సంఖ్య లేని రైతులు తక్షణమే సమీప రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు రైతులందరూ సాగు చేస్తున్న రెండవ పంట వివరాలను ఈ-పంటలో నమోదు చేసుకుని ఈ- కేవైసి చేయించుకోవాలని చెప్పారు. రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవ కేంద్రాల్లో పంట వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

# ముందుగానే సంక్షేమం



**నందిగాం, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఒక రోజు ముందుగానే జరగడం తో పెన్షనర్ల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని తెలుగుదేశం పార్టీ నాయకురాలు మెట్ట పద్మావతి అన్నారు. కృష్ణరాయపురం గ్రామంలో పెన్షన్ పంపిణీ లో భాగంగా...ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేశారు. అలాగే నందిగాం మండలం కవిటి అగ్రహారం, కణితివూరు గ్రామపంచాయతీలో పంపిణీ కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నీటిసంఘము అధ్యక్షులు కవిటి విశ్వనాథం అలానే నీటిసంఘము ు అన్నెపు జనార్ధన , పుచ్చకాయల నాగరాజు , రోనంకి భాస్కరరావు టీడీపీనాయకులు,పంచాయతీ అధికారుల చేతుల మీదుగా పెన్షన్ పంపిణి జరిగింది.

## మూలపేటలో యూరియా పంపిణీ



**మునగపాక, జనవరి 31, మేజర్ న్యూస్:** మండలంలో మూలపేట గ్రామ పంచాయతీ లో ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలు మేరకు మునగపాక రెవెన్యూ పరిధి లో ఉన్న రైతులకి శనివారంయూరియా బస్తాలు జనసేన పార్టీ నాయకులు కాండ్రేగుల గాంధీ చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా కాండ్రేగుల గాంధీ మాట్లాడుతూ మూలపేట పరిధిలో ఉన్న రైతులకి యూరియా కై కొరత ఏర్పడడంతో , ఈ సమస్యను దానికి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ దృష్టికి తీసుకువెళ్లి మా గ్రామానికి వెంటనే సరపరా చేయాలని కోరగా వెంటనే స్పందించి యూరియాని మా గ్రామానికి పంపించిన ఎమ్మెల్యేకి మా గ్రామం తరపున, రైతుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాండ్రేగుల గాంధీ అన్నారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జోష్ణ, అగ్రికల్చర్ అసిస్టెంట్ పద్మిని,కూటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



**మాకవరపాలెం, జనవరి 31, మేజర్‌న్యూస్:** మండలంలో లచ్చన్నపాలెం లో ఘనంగా గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది .గ్రామంలో నెలరోజులపాటు ఉత్సవాలు జరపడం ఆనవాయితీ. అదేవిధంగా గురువారం,శుక్రవారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మండలంలో పలు గ్రామాల నుంచి భారీగా యువకులు మహిళలు పాల్గొన్నారు. గ్రామంలో భారీ విద్యుత్ అలంకరణ చేసారు. అనంతరం శనివారం ఉదయం గ్రామంలో ఉన్న మహిళలు గౌరీ పరమేశ్వరులకు పలు రకాల పిండివంటల తయారుచేసి సమర్పించుకొని గ్రామంలో ఊరేగిస్తూ నిమజ్జ కార్యక్రమం చేపట్టారు. గ్రామ సర్పంచ్ పోతల రాంబాబు , ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు స్వామివారిని దర్శించేందుకు ఏర్పాటు చేసి కార్యక్రమం ముగింపు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మాకవరపాలెం పోలీసులు బందోబస్తు ఏరాటు చేశారు.

## దేవరాపల్లిలో చేతి బోరు నిర్మాణానికి శంకుస్థాపన



**దేవరాపల్లి, జనవరి 31, మేజర్‌న్యూస్:** స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని చౌక్కాకుల కల్లాలలో నూతన చేతి బోరు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు సహకారంతో గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నుంచి లక్ష రూపాయలు వ్యయంతో స్థానిక రైతుల అవసరాల నిమిత్తం చేతి బోర్ నిర్మాణం చేపడుతున్నట్లు పంచాయతీ పాలకవర్గం తెలిపింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాడుగుల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, వార్డు సభ్యులు కొల్లి ఈశ్వరరావు, అల్లు అబద్ధం, బండారు అప్పలనాయుడు, అనిమిరెడ్డి పోతురాజు, సబ్బవరపు మాలి బాబు, కొల్లి శ్రీను (వజ్రం) రైతులు పాల్గొన్నారు.

## విస్తృతంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**దేవరాపల్లి, జనవరి 31, మేజర్‌న్యూస్:** సామాజిక పెన్షన్ల పంపిణీతో పేదలకు ఆర్థిక భరోసా చేకూరుతుందని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. దేవరాపల్లిలోని పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, పంచాయతీ ఈఓ అనంత ఉమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, కొల్లి ఈశ్వరరావు, సిమ్మ మణి, గుల్లిపల్లి అర్జునరావు, బండారు అప్పలనాయుడు, అల్లు అబద్ధం, సబ్బవరపు మాలిబాబు, శివశంకర్ కూటమి శ్రేణులు పాల్గొని లబ్ధిదారులకు నగదును అందజేశారు. మండలంలోని ఎం అలమండ గ్రామంలో మాజీ జడ్పిటిసి రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, ఏ. కొత్తపల్లిలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, గరిసింగిలో శరఖాన సూర్యనారాయణ, బి. కింతాడలో కడిమి నాగేశ్వరావు, కొమర బాబురావు పెన్షన్ దారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు పెన్షన్ దారులతో మాట్లాడుతూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.

## ఒకరోజు ముందుగానే పెన్షన్‌లు పంపిణీ



**మునగపాక, జనవరి 31, మేజర్‌న్యూస్:** మండలం లో పా టిపల్లి గ్రామంలో. ఎన్టీఆర్ భరోసా పించని పంపిణీ ఒకరోజు ముందుగానే పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వాని దేనని అన్నారు, స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం పాల్గొని కొత్త పెన్షన్ ముగ్గురికి. మిగిలిన పాత పెన్సిల్ అన్ని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఆడారి గోవింద్. ఆడారి భాస్కరరావు. పల్లా సన్యాసిరావు. మొల్లేటి భోగేశ్వరరావ్. పాలిశెట్టి మూర్తి. ద్రాక్ష రామచంద్ర రావు. కోయిలాడ లక్ష్మణరావు గొల్లవిల్లి త్రిమూర్తులు . స్కూల్ కమిటీ చైర్మన్. బి సెట్టి జోగి నాయుడు, గొల్లవిల్లి సత్యనారాయణ, బి శెట్టి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వాడ్రాపల్లిలో బొడ్డేడ జన్మదిన వేడుకలు



**మునగపాక, జనవరి 31, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో అనకాపల్లి పార్లమెంట్ వైసిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వాసన్ ఐ కేర్ ఉచిత కంటి వైద్య శిబిరం ను గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, బొడ్డేడ ప్రసాద్ మిత్రమండలి సభ్యులు ప్రారంభించారు, అయితే సాయంత్రం అభిమానుల సమక్షంలో బొడ్డేడు ప్రసాద్ కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు గడిపారు,వాడ్రపల్లి గ్రామంలో ప్రజలందరూ వచ్చి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం విజయవంతంగా జరిగింది, దీంట్లో భాగంగా గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు మాట్లాడుతూ బొడ్డేడ ప్రసాద్ మిత్రమండలి సహకారంతో జరుగుతున్నా ఈ కార్యక్రమానికి వైయస్సార్ నాయకులు మరియు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు అందరూ హాజరయ్యారు అలాగే గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ల కనుము నాయుడు, మాట్లాడుతూ సుమారు 100 మంది ఈ శిబిరానికి హాజరయ్యారు, ఐదుగురు కంటి ఆపరేషన్లకు ఎంపికై వారిని విశాఖపట్నం పంపించడం జరిగిందని మల్ల కనుమ నాయుడు తెలిపారు ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి పెంటకోట స్వామి సత్యనారాయణ,మండల బీసీ సెల్ అధ్యక్షులు,పెతకం శెట్టి రామ జోగి నాయుడు, రైతు విభాగం అధ్యక్షులు బొడ్డేడ సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు మొల్లటి రవి, మండల కార్యదర్శిమల్ల జోగి నాయుడు,మల్ల భూలేక,పేతకం శెట్టి లీల భాస్కర్,కాండ్రేగుల శ్రీను, పేతకం శెట్టి శివాజీ,కాండ్రేగుల లక్ష్మణరావు, మల్ల డీలరు అప్పలనాయుడు, మల్ల బుజ్జి,తదితరులు పాల్గొన్నారు

## కుష్టు వ్యాధిపై అవగాహన

### - పిహెచ్సి డాక్టర్ ఎన్ విమలగిరి



మునగపాక, జనవరి 31, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో "స్పర్శ్ - కుష్ఠ వ్యాధి పై అవగాహన కార్యక్రమం" జరిగింది. వైద్యాధికారి డా. ఎన్.విమల గిరి మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి కి పూర్తిగా చికిత్స ఉందని, కుష్ఠ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపించకూడదని తెలియజేశారు. "వివక్షతను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం" అనే అంశంతో ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి లక్షణాలు గూర్చి తెలియజేశారు. స్పర్శ కార్యక్రమం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీమతి . దేవకాంత, ఎం . నాగేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి నమూనాలపై రైతులకు అవగాహన

### - మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మ



**దేవరాపల్లి, జనవరి 31, మేజర్‌న్యూస్:** క్షేత్రస్థాయిలో మట్టి నమూనాలు ఏ విధంగా సేకరించాలి అనే అంశంపై మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ రైతులకు అవగాహన కల్పించారు. శనివారం మండలంలోని చేనులపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి, వ్యవసాయ శాఖ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. మండలం మొత్తం మీద ప్రకృతి వ్యవసాయం కు సంబంధించి 14 మంది సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది సహకారంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎంఎన్ఎఫ్ ) 11 ప్రకారం 12 గ్రామాల్లో 1206 మట్టి నమూనాలకు సేకరించాలని తెలిపారు. మట్టి నమూనాలు సేకరణ విషయంలో ఎటువంటి అలసత్వం వహించకుండా బాధ్యతగా పద్ధతులని పాటించి మట్టి నమూనాలు సేకరించాలని అన్నారు. గ్రామాల్లోకి వెళ్లే ముందు రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వడం ద్వారా రైతు తమ వివరాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# జాకరవలస పాఠశాలలో ప్లేట్ వితరణ



**డుంబ్రిగుడ, జనవరి 31, మేజర్‌న్యూస్:** మండలంలోని అరమ జాకరవలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రేమ బంధు ఫౌండేషన్ సభ్యులు శనివారం భోజన ప్లేట్ లను అందజేశారు. విద్యార్థులకు ఈ రకమైన ప్రోత్సాహకాలు అందించడం ద్వారా చదువుపై ఆసక్తి పెరిగి వారు మరింత ఉత్సాహంగా విద్య అభ్యసిస్తారని ఆ సంస్థ సభ్యులు రమేష్ పట్నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పి.ఆర్.టీ.యు జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మండ్యగురు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు టీ.కృష్ణ, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నేతలకు మంచి బుద్ధిని ప్రసాదించాలి!

**- రాజకీయ స్వార్థంతో విష ప్రచారం! - ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం**



**అరకులోయ, జనవరి 31, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలకులకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం శ్రీ వెంకటేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అరకు లోయలో కొలువై ఉన్న అలివేలు మంగ పద్మావతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయాన్ని ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి సందర్శించి ప్రత్యేకంగా కొలిచారు.తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల. పవన్‌కళ్యాణ్,కూటమి ప్రభుత్వ పాలకులు స్వార్థ రాజకీయాలతోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై,తమపార్టీ నాయకులపై చేస్తున్న ఆరోపణలు,విమర్శలు సత్యదూరం అన్నారు. న్యాయస్థానం నియమించిన సిట్ చార్జ్‌షీట్ ద్వారా పూర్తిగా నిరాధారమని స్పష్టమైనప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం తగదని ఆయన హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ స్వార్థం కోసం తిరుపతి లడ్డు పై విష ప్రచారం చేస్తున్నారని,శ్రీవారి భక్తులు తిరుపతి లడ్డుపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో దేశంలోనే ప్రముఖమైన ఎన్డిడిబి,ఎన్డిఆర్ఐ ల్యాబ్లు చేసిన పరీక్షల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆరోపించినట్లుగా ఎలాంటి జంతువుల కొవ్వుగాని,గొడ్డు కొవ్వు గాని,పంది కొవ్వు గాని,చేప కొవ్వు గానీ తిరుమల ప్రసాదంలో వినియోగించే నెయ్యిలో లేదని తేలిపోవడంతో అందరికీ చాలా సంతోషాన్ని ఇచ్చిందని,భక్తులకు ఊరటనిచ్చిందని ఆయన చెప్పారు.కూటమి ప్రభుత్వం తిరుపతి లడ్డు విషయంలో ఒక అబద్దం చెప్పి దాన్ని కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని అబద్ధాలు చెప్తూ వెంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.కలియుగ దైవం శ్రీ వెంటేశ్వరస్వామి కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని,కుట్ర పూరితమైన బుద్ధితో ఇతరులను సర్వనాశనం చేసే బుద్ధి గల వారికి తగిన శాస్తి చేయాలని ఆ భగవంతున్ని వేడుకుంటూ పూజా కార్యక్రమాలు జరిపినట్టు రేగం.మత్స్యలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకులోయ,డుంబ్రిగుడ మండలాల వైయస్సార్సీపి అధ్యక్షులు స్వాభి. రామ్మూర్తి, పాంగి.పరశురాం, జెడ్పీటీసీ శెట్టి.రోషిణి భర్త కమ్మిడి. అశోక్, పార్టీ అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి. అప్పాలు,పద్మాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. సుస్మిత, ఎంపీటీసీ సభ్యుడు దురియా. ఆనంద్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ గిరిజన నాయకులు పల్టాసింగి. విజయ్ కుమార్, పొండోయి. అశోక్, రాజ్ కుమార్, నాగేష్, శివ, పెట్టెలి. శుక్ర, కమ్మిడి. విజయ, మోహన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ కలెక్టర్ పింఛన్ల పంపిణీ



**అరకులోయ, జనవరి 31, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఇంటింటికీ వెళ్లి శనివారం పింఛన్లు పంపిణీ చేశారు.అమ్మా బాగున్నారా, ఇదిగో మీ పింఛన్! అంటూ గడపగడపకు వెళ్లి పింఛన్లు అందజేసి అవ్వా,తాతల బాగోగులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలోని మాడగడ పంచాయతీకి చెందిన బెంజిపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ పలు శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు బట్వాడ చేశారు. అవ్వా,తాతలు, వితంతువులు,దివ్యాంగుల నివాస గృహాలకు వెళ్లి స్వయంగా పింఛన్లు పంపిణీ చేసి వారితో మమేకమై బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భావించి ప్రతినెల ఇంటింటికీ వెళ్లి పేద ప్రజలకు సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు.వివిధ రకాల పింఛన్ల కింద జిల్లావ్యాప్తంగా 74,295 మందికి రూ.31.38 కోట్ల నగదును పింఛనుదారులకు ప్రతి నెల ఒకటోవ తేదీన ఠంచనుగా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రతినెల 1వ తేదీన పింఛన్ల పంపిణీ ప్రక్రియ జరగాల్సి ఉన్నప్పటికీ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగా పెన్షన్లను లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. సాధ్యమైనంత వరకు శత శాతం పింఛన్లు పంపిణీ అయ్యేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు, డిప్యూటీ ఎంపీడీవో వి.ప్రసాద్,హార్టికల్చర్ అసిస్టెంట్ యం.తాతబాబు, మాడగడ పంచాయతీ సెక్రటరీ,వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ చైర్ పర్సన్ బొరిబొరి.లక్ష్మి, వెలుగు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఉద్యానశాఖ అధికారి, పంచాయతీ సెక్రెటరీ, ఎఎంసి చైర్మన్ శ్రీమతి లక్ష్మీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ ఉద్యోగస్తులకు ఘన సత్కారం

**- సుదీర్ఘ పోలీస్ సేవలకు గుర్తింపు - అదనపు ఎస్పీ కెవి రమణ**



**శ్రీకాకుళం, జనవరి 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం విధినిర్వాహణలు నిర్వహించి, నిష్ఠతో సేవలందించిన ఎం. వెంకటరావు (ఎస్సై మహిళ పోలీసు స్టేషన్), ఎన్. నాగేశ్వర రావు (ఏఆర్ ఎస్సై ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం), జె. శంకర్ రావు (పోలీసు కానిస్టేబుల్ కొత్తూరు పోలీసు స్టేషన్)లు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఉద్యోగ విరమణ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు ఎస్పీ కేవీ రమణ , ఉద్యోగ విరమణ పొందిన పై ముగ్గురు పోలీస్ సిబ్బందిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా అభినందించారు. అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీస్ శాఖలో విధులు నిర్వహించడం కేవలం ఉద్యోగం కాకుండా ఒక సేవాభావమని, ప్రజల భద్రత కోసం వారు అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి అనుభవం, క్రమశిక్షణ, నిబద్ధత యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారు ఆరోగ్యంగా, కుటుంబ సభ్యులు తో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.వో సి.హెచ్.గోపినాథ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.కృష్ణం నాయుడు, పోలీస్ అసోసియేషన్ ట్రెజరర్ భుజంగరావు, కార్యవర్గ సభ్యులు జగదంబ, పోలీసు సిబ్బంది పాల్గొని ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి




**డుంబ్రిగుడ, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని ఫిబ్రవరి 5న మండలకేంద్రాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోని జరిగే దర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఆపార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఏకపక్షంగా మార్పు చేసి, జీ రాంజీ పథకాన్ని ప్రవేశ పెట్టడం దుర్మార్గమన్నారు.గిరిజన, పేద, దళిత వర్గాలకు ఎంతగానో ఉపయోగ పడే చట్టాన్ని పెట్టు బడిదారులు, భూ స్వామి వర్గాల ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకున్నారనీ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న తొంబై శాతం వాటాను కుదించి అరవై శాతం వరకు చెల్లించాలనీ తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోని మొత్తం నిధులు కేంద్రమే భరించాలాన్నారు.ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహారిస్తుంధని విమర్శించారు. వామపక్ష పార్టీలు పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి చట్టాన్ని తుంగలో తొక్కడం సరికాదన్నారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని కనీస కూలి రూ 6 వందలు చెల్లించి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉపాధి పని దినాలు రెండు వందలు రోజులు పెంచి, ఇప్పటి వరకు బకాయి పడ్డ నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్బీ పోతురాజు, సిపిఎం మండల నాయకులు పాంగి సురేష్ కుమార్, పాంగి సత్యనారాయణ, టీ సూర్యనారాయణ, పాంగి. డొంబు,గసబ సర్పంచ్పి సునీత తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రమాణాలు మెరుగుపరచాలి



**: గురుకులం సెక్రెటరీ మణికుమార్**

**డుంబ్రిగుడ, జనవరి 31, మేజర్‌న్యూస్:** విద్య ప్రమాణాలను మెరుగుపరచాలని గురుకులం సెక్రటరీ మణికుమార్ స్పష్టం చేశారు. డుంబ్రిగుడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ను ఆయన సందర్శించారు. ఆ పాఠశాలల్లో విద్యార్థులతో నేరుగా ఇంటరాక్ట్ అయిన ఆయన. ప్రధానంగా విద్యాప్రమాణాలు, విద్యార్థుల అకడమిక్ స్టాండర్ట్స్ ను పరిశీలించారు. తానే స్వయంగా విద్యార్థులతో ముచ్చటించి మ్యాథ్ మెటిక్స్, సైన్స్, బోధన చేసి సబ్జెక్టులలో విద్యార్థులను పలు ప్రశ్నలడిగారు. ఈ సందర్భంగా తన పరిశీలనకు వచ్చిన పలు అంశాలపై ప్రధానంగా 9వ, తరగతి విద్యార్థులు కూడా సాధారణ గణిత సమస్యలను పరిష్కరించలేకపోగా. 10వ తరగతి మరియు 11 వ తరగతి విద్యార్థులు బౌతిక శాస్త్రంలో కేవలం బట్టీ పట్టకుండా. అవగాహగతో కూడిన విషయ సంగ్రహణను పెంపొందించుకునేలా తగిన శిక్షణనివ్వాలని సూచించారు. అదే విధంగా స్టడీ అవర్స్ లో మ్యాథ్ మెటిక్స్ సబ్జెక్టును వీలైనంత ఎక్కువగా ప్రాక్టీస్ చేయించాలనీ ప్రధానోపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. వెనుకబడిన విద్యార్థులాన్దరికీ రాబోయే 2 నెలల్లో వారిపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ద తీసుకుని విద్యార్థులలందరికీ గణితం లో చతుర్విధ ప్రక్రియల్ని నేర్పాలని ఆదేశించారు.

## భవన నిర్మాణ కార్మికులు ఫిబ్రవరి 12 జరిగే సమ్మె జయప్రదం చేయాలి



**నర్సీపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మె జయప్రదం చేయాలని నర్సీపట్నంలో భవన నిర్మాణ కార్మికులు కరపత్రాలు విడుదల చేశారు అనంతరం భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి శివ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందజేయాలని గతంలో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు అధికారంలోకొస్తే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు కోటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న భవన్ నిర్మాణ కార్మికులకు ఎటువంటి ఫలాలు అందలేదని అన్నారు భవనిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో ఉన్న డబ్బులు వెంటనే విడుదల చేయాలని అన్నారు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో భవనం కార్మికులందరూ పాల్గొవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఈరెల్లి చిరంజీవి పాల్గొన్నారు

## మూడో రోజు కొనసాగుతున్న దేవి తల్లి తీర్థాలు



**దేవరాపల్లి, జనవరి 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలో శ్రీ ఉమా మహేశ్వరి దేవి (తీర్థ) కళ్యాణ మహోత్సవాలు శనివారం మూడో రోజుకి చేరుకున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రతిరోజు ప్రత్యేక అలంకరణ చేసి ఆలయ అర్చకులు జయంతి ప్రకాష్ శర్మ పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి ఆలయం భక్తులతో రద్దీగా మారుతుంది. ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద శనివారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి స్థానిక టిటిడి కళ్యాణ మండపం ఆవరణలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ముగింపు రోజు సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు సైట్ (జీనబాడు వెళ్లే దారిలో) జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు భారీ నగర బహుమతులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా అందజేయనున్నట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

## లక్కీడ్రా విజేతకు విగ్రహాలు బహుకరణ



**పాయకరావుపేట, జనవరి 31, మేజర్‌న్యూస్:** శబరిమల పంబ వ్యాలీ వద్ద అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో వినాయకుడు, సుబ్రమణ్యస్వామి, అయ్యప్ప స్వామి విగ్రహాలను లక్కీ డ్రా లో గెలుచుకున్న పాల్తేరు గ్రామ శివారు అంకంపేట గ్రామానికి చెందిన పెదకాపు సూర్యనారాయణకు స్వాముల విగ్రహాలను అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు చంటి స్వామి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదిమోహన్ రెడ్డి,రుద్ర కోటేశ్వరరావు,పలు గ్రామాలకు చెందిన అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దహనం టీడీపీ శ్రేణుల భారీ నిరసన

**– అంబటి రాంబాబు ఆంబోతులా వ్యవహరిస్తున్నాడు : చింతకాయల విజయ్ ధ్వజం**



**నర్సీపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నర్సీపట్నంలో స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రపంచం చంద్రబాబు వైపు చూస్తుంటే అంబటి రాంబాబు ఆంబోతులా వ్యవహరిస్తూ చంద్రబాబును విమర్శిస్తున్నారని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. విలువలు లేని వ్యక్తులను రాజకీయాలనుంచి సస్పెండ్ చేయాలని విజయ్ డిమాండ్ చేశారు. నర్సీపట్నంలో అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆదేశాల మేరకు, కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు ఆధ్వర్యంలో 24వ వార్డు తుని వెళ్లే ప్రధాన రహదారిపై భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు దిష్టిబొమ్మకు చెప్పుల దండ వేసి, వార్డులో తిప్పుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపి, అనంతరం దహనం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మధు మాట్లాడుతూ, 45 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు వంటి నాయకుడిపై అంబటి రాంబాబు అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. వైసీపీ నాయకులు తమ నోటిని అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. గత ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమైన వైసీపీ, భవిష్యత్తులో డిపాజిట్లు కూడా దక్కించుకోలేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో వార్డ్ యూత్, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# మాట తప్పని నాయకుడు అయ్యన్న 24 కోట్ల అభివృద్ధి పనులే నిదర్శనం

**- రూ. 18 లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన - చలిలో సైతం పెన్షన్లు పంపిణీ చేసిన కౌన్సిలర్ చింతకాయల పద్మావతి**



**నర్సీపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** "26వ వార్డులో జోరుగా పింఛన్ల పంపిణీ.. లబ్ధిదారులతో మమేకమైన కౌన్సిలర్ చలిలో సైతం పింఛన్లు పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని నర్సీపట్నం 26వ వార్డు కౌన్సిలర్, అసెంబ్లీ స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి స్పష్టం చేశారు. మాట ఇవ్వడం ఎవరైనా చేస్తారు. కానీ ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేసే ఏకైక నాయకుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు, అని కౌన్సిలర్ చింతకాయల పద్మావతి కొనియాడారు. శనివారం 24వ వార్డు పరిధిలోని శివాపురంలో రూ. 18 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన డ్రైనేజీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని, నేడు ఆ పనులన్నింటికీ మోక్షం లభిస్తోందని తెలిపారు. కేవలం మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే రూ. 24 కోట్లు ఖర్చు చేస్తున్నామని ఆమె వివరించారు. పనిచేసే నాయకుడిని ప్రజలు ఆదరిస్తే గ్రామాలు, వార్డులు ఎంత వేగంగా బాగుపడతాయో చెప్పడానికి జరుగుతున్న ఈ అభివృద్ధి పనులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, కౌన్సిలర్ రావాడ లక్ష్మి, వార్డు పార్టీ ప్రెసిడెంట్ లెక్కల నూకరాజు, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకన్న స్వామి ప్రసాదాన్ని వాడుకొని కోట్లాదిమంది మనోభావాలు దెబ్బతీసిన వారిని కలియుగ దైవం శిక్షించాలీ

**– ఎలమంచిలి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు**



**అచ్చుతాపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** శనివారం అచ్చుతాపురం కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీషీట్లో స్పష్టం చేయడం జరిగిందన్నారు. కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న వెంకటేశ్వర స్వామి తో ఆటలాడిన వారికి భవిష్యత్తు శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దేశంశెట్టి శంకర్రావు నాయకులు ఎంపీపీ కోన బుజ్జి, కో జడ్పీటీసీ నర్మాల కుమార్, సర్పంచులు పీలా నర్సింగరావు, గంగిరెడ్డి రాము, సియాద్రి బుజ్జి, దొడ్డి కృష్ణ, ఎంపీటీసీలు రావి శోభన్ బాబు, శనివాడ జువ్వాలనాయుడు, నగిరెడ్డి నాగేశ్వరరావు, కట్టమూరు శ్రీనివాసరావు, వైసీపీ యువ నాయకులు తోట వెంకటేష్, గంగోలి శీను, చందక శ్రీను, రవీందర్ రాజు, భీమిలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆవలో పర్యాటకులను దోచుకుంటున్న మత్స్యకారులు

**– డబ్బులు పట్టు ఫోటో కొట్టు ఉత్సవ నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం –**

**నిరుపయోగంగా బాత్రూం డబ్బాలు ఇబ్బంది పడుతున్న చిన్నపిల్లలు మహిళలు**



**అచ్యుతాపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** కొండకర్ల ఆవ వద్ద అనకాపల్లి ఉత్సవ్ లో భాగంగా నీటిపై తేలియాడే రబ్బర్ వంతెనపైకి పర్యాటకులు ఫోటోలు తీసేందుకు వెళ్తుంటే మత్స్యకారులు అడ్డుకుంటున్నారు. వంతెన పైకి వెళ్లాలంటే రుసుము చెల్లించాల్సిందని పట్టుపట్టారు. దీంతో పర్యాటకులు గొడవపడ్డారు. పర్యాటకులు ఆవను చూసేందుకు ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఆవ చూడడానికి డబ్బులు ఇస్తేనే గాని వెళ్లడానికి వీలు లేదని మత్స్యకారులు అడ్డుకుంటున్నారు.. అలాగే అనకాపల్లి ఉత్సవ్ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న శ్రేయాస్ మీడియా ప్రతినిధులపై కలెక్టర్ విజయకృష్ణన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ వద్ద వేదికను సక్రమంగా లేకపోవడం, స్పీకర్ అయ్యన్న, మంత్రి రవీంద్ర, ప్రజాప్రతినిధులు హాజరైనప్పటికీ సక్రమంగా ఏర్పాట్లు లేకపోవడంపై కలెక్టర్ మండిపడ్డారు. కనీసం కుర్చీలు ఏర్పాటుచేయకపోవడం, వేదిక కింద 100 లోపే కుర్చీలు ఉంచడం తాగునీరు, మరుగుదొడ్లు ఇలా అన్ని విషయాల్లోనూ విఫలమయ్యారని పేర్కొన్నారు. వివిధ పాఠశాలల నుంచి వందలాది మంది విద్యార్థులు హాజరైనా తాగునీరు సైతం అందుబాటులో ఉంచలేదు. విద్యార్థులందరూ కటిక నేలపై కూర్చొని కార్యక్రమాన్ని తిలకిం చారు. టెంట్లు వేసి, ఫ్లెక్సీలు పెట్టి వదిలేశారని అధికారులు సైతం విస్తుపోయారు. బయో టాయిలెట్స్ దిష్టిబొమ్మల వలే ఉంచారే తప్ప కనీసం వాటిలో కిందకి కూడా దించలేదని పర్యాటకులు మండిపడ్డారు.

## వృద్ధుల ఆనందమే...ప్రభుత్వానికి రక్ష

### - సామాజిక పెన్షన్ (ఎన్టీఆర్ భరోసా పెన్షన్) పంపిణీ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే ఎన్.ఇ.ఆర్



**రణస్థలం, జనవరి 31, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం, కృష్ణాపురం పంచాయతీలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడికుడి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వృద్ధులు, వికలాంగులు, కార్మికులు, వితంతువులు, వ్యాధిగ్రస్తులకు తదితర బలహీన వర్గాల వారికి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది నిరాశ్రయులైన వారికి ఆర్థిక భద్రత కల్పించే విధంగా మన కూటమి ప్రభుత్వం ప్రతినెల అర్హులైన పెన్షన్దారులందరికీ రూ. 4000/- రూపాయలు ఇచ్చి గౌరవిస్తుందని, అందులో భాగంగా లబ్ధిదారుల సంతోషాల కొరకై ఒకరోజు ముందే గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు ప్రకారం కూటమి ప్రభుత్వం శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిన కార్యక్రమం చేపట్టడం హర్షనీయమని, సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 63.12 లక్షల పింఛన్దారులకు ప్రతి నెల ఒకటో తేదీన రూ. 2743.99 కోట్లు కూటమి ప్రభుత్వం వెచ్చిస్తుందని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ బలహీన వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలియ చేశారు. స్థానిక శాసనసభ్యులు నడికుడి ఈశ్వరరావు , రణస్థలం డిప్యూటీ ఎంపీడీవో , కూటమి నాయకులు, సంబంధిత ఉద్యోగస్తులతో కలిసి రణస్థలం మండలం కృష్ణాపురం పంచాయతీ, గొర్లపేట గ్రామాలలో పెన్షన్ దారుల ఇంటి వద్దకి నేరుగా వెళ్లి పింఛన్ పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు లంక శ్యామ్, పిసిని జగన్నాథం నాయుడు, లంక ప్రభాకర్, మండపాక కనకారావు, పిన్నింటి బానోజీ నాయుడు, నడుపూరి శ్రీను, ముల్లు కృష్ణ, నడిపూరి రామారావు, గొర్లె అప్పలనాయుడు, మహంతి ప్రసాద్, మజ్జి వెంకటరమణ, నాగేశ్వరరావు, మాత అప్పారావు, దుంగ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అప్పారావు సేవలు మరువలేనివి



**ఆమదాలవలస, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మున్సిపల్ కార్యాలయంలో ఎల్.జి.ఎస్.గా పనిచేసిన పైడి అప్పారావు సేవలు మరువలేనివని మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి అన్నారు. ఎల్.జి.ఎస్ ఉద్యోగిగా బాధ్యతలు నిర్వహిస్తూ శనివారం అప్పారావు పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా అప్పారావును మున్సిపల్ కార్యాలయం తరుపున కమిషనర్ తో పాటు సిబ్బంది శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలక సంఘంలో కమిషనర్ కు సహాయకునిగా సేవలు అందించడంతో పాటు పురపాలక సంఘంలో 34 ఏళ్ల పాటు సేవలు అందించి అందరి అభిమానాన్ని పొందరన్నారు. అప్పారావు చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. 1992లో ఉద్యోగంలో చేరి 34 ఏళ్ల పాటు నిర్విరామంగా పనిచేశారన్నారు. ఉద్యోగాన్ని ఒక బాధ్యతగా తీసుకొని క్రమశిక్షణతో పని చేస్తూ ప్రతి ఒక్కరి అభిమానాన్ని పొందిన వ్యక్తి అప్పారావు అంటూ కొనియాడారు. ఉద్యోగస్తులకు విరమణ తప్పదని, తదుపరి జీవితం కుటుంబంతో సరదాగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మున్సిపల్ మేనేజర్లు లక్ష్మీనారాయణ బిసై , ఈశ్వరరావు ఏఈలు మనోహర్, జాన్సన్ సీనియర్ అసిస్టెంట్లు చక్రవర్తి స్వామి, సుబ్రహ్మణ్యం, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, తమ్మినేని అమర్, చిగుళ్ల శ్రీనివాసరావు, ఏ.వి. శ్రీనివాసరావు మున్సిపల్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, టిడిపి నాయకుడు బి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు వరం...

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతిఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్నారని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం నాడు నరసన్నపేట పట్టణంలో, హడ్కోకాలని ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలతో కలసి పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు స్వయంగా అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు, నిరాశ్రయులకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాగానే పింఛను మూడు వేల నుండి నాలుగు వేలకు పెంపు చేయడం, పింఛన్లు ఒకటవ తారీఖున సెలవు కావడంతో 31 తారీకునే అందజేయడం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. నూరు శాతం పింఛన్ల పంపిణీకి కృషి చేయాలని సంబంధిత సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి ఆలస్యం లేకుండా పెన్షన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయిస్తున్నట్లు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ ఛైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పొన్నాం పంచాయతీలో అభివృద్ధికి చర్యలు

### - నవనంబాడు కాలనీలో మురుగునీరు ప్రవాహానికి కాలువ ఏర్పాటు - తాగునీటి సమస్యలు పరిష్కారానికి కృషి - పరిసరాల పరిశుభ్రత రహదారుల నిర్మాణానికి ప్రణాళికలు - గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యం : శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జనవరి 31, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం రూరల్ మండలం పొన్నం పంచాయతీలో అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శనివారం పొన్నం పంచాయతీ సందర్శించి త్రాగునీటి సమస్యలు, పరిసరాల పరిశుభ్రత పై, మురుగునీరు ప్రవాహం , రహదారుల నిర్మాణం కొరకు రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులు, కూటమి నాయకులతో క్షేత్రస్థాయిలో పర్యటించి తక్షణం మురుగునీరు ప్రవాహం కొరకు నవనంబాడు కాలనీలో ఆక్రమణ గురైన వాటిని తొలగించి మురుగునీరు ప్రవాహానికి కాలువ ఏర్పాటు చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉంటున్న భూ సమస్యలను కూడా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తాసిల్దారును ఆదేశించారు. త్రాగునీర సమస్య పరిష్కారం కొరకు రహదాల నిర్మాణానికి, పరిసరాల పరిశుభ్రతకు, అవసరమైన మేర ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, మండల స్థాయి అధికారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## నేత్రదానం వెలుగుల దానం

### - రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు



**శ్రీకాకుళం, జనవరి 31, మేజర్‌న్యూస్:** "నేత్రదానం" వెలుగుల దానమని, రెడ్ క్రాస్ ఛైర్మన్ పి. జగన్మోహనరావు అన్నారు. గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా (మండలవీధి కి చెందిన) తాళ . లక్ష్మీ 59సంవత్సరాలు తనువుచాలించారని, వారి నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు ( తాళ్ళ.కుమార స్వామి, రవికుమార్) నిర్ణయించుకోవటం మహోత్తర ఆలోచనని, కుటుంబ సభ్యులుకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. నేత్ర సేకరణలో భాగముగా మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి.సుజాత, పి. చిన్ని కృష్ణల ద్వారా అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారన్నారు. సహకరించిన కుటుంబ సబ్యులకి డి రమేష్ గారికి పేరు పేరునా కృతజ్ఞతలని, ఛైర్మన్ జగన్ మోహన రావు, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, కోశాధికారి కె.దుర్గా శ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన, చైతన్యం ప్రజల్లో పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేత్ర దానం చేయాలనుకునే వారు 78426 99321 నంబరుకు సంప్రదించాలన్నారు.

## గత ప్రభుత్వ పాలనలో కల్తీ కానిదేది?

### - రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోనంకి..

**నరసన్నపేట, జనవరి 31, మేజర్‌న్యూస్:** గత వైసిపి పాలనలో ఐదు సంవత్సరాలులో కల్తీ కానిది ఏది, ఏమైనా ఉందా, సర్వము కల్తీ, అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కళింగ వెల్ఫేర్, డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం అయిన తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు ఇచ్చే పవిత్రమైన ప్రసాదం లడ్డును, గత ప్రభుత్వ పాలకులు, భక్తుల మనోభావాలను దెబ్బతీసి కల్తీ నెయ్యితో అపవిత్రం చేసినది, ఈ విషయములో భారతదేశ అత్యుత్తమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ,దర్యాప్తు సంస్థ నియమించ బడి నివేదిక లో కల్తీ తెలియజేసినప్పటికీ నేటికి కూడా వైసిపి పార్టీ నాయకుల వికృతచేష్టలు చేస్తూ ఇంకా ప్రజలను నమ్మించాలని చూడడం వాళ్ళ మానసిక స్థితికి నిదర్శనం, పాలు లేకుండా నేతిని తయారు చేయడను అనే కొత్త సైన్స్ ని , కొత్త విజ్ఞానము , ప్రపంచంలో కనిపెట్టిన ఘనత పిసిపి పార్టీ నాయకులు చెందుతుంది, ఇంకా చెప్పుకుంటూ పోతే శనివారం కూడా వాళ్ళు సోషల్ మీడియాలో ఇస్తున్నటువంటి ప్రచారం వారి వికృత శాష్టలు పరాకాష్టకు చేరిందడానికి నిదర్శనమని ఆయన అన్నారు.



# డిఎల్ఎన్ దయవల్ల కొండకర్ల జాతరకు కుటమి కార్యకర్తలు దూరం

**- జాతరలో జనం కరువు - జాతరకు ప్రభుత్వం సొమ్ము వృధా అంటున్న ప్రజలు - అనకాపల్లి ఉత్సవు దేశం డుమ్మా**





**అచ్చుతాపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా ప్రతిష్ట అంబరాన్ని అంటేలా జరపాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఎలమంచిలి నియోజకవర్గంలో బేఖాతరు అయ్యాయి. జిల్లాలో అనకాపల్లి, ఎలమంచిలి, పెందుర్తి నియోజకవర్గాలలో ఆయా ఎమ్మెల్యేల సారధ్యంలో జరపాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వ పెద్దలు సూచించారు. అనకాపల్లిలో కొణతాల రామకృష్ణ ఎలమంచిలిలో సుందరపు విజయకుమార్, పెందుర్తిలో పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా తొలిరోజు ఉత్సవాలు జరిగాయి. అనకాపల్లి, పెందుర్తి నియోజకవర్గాలలో తెలుగు దేశం, జనసేన, బీజేపీ శ్రేణులు ఐక్యతగా ఉత్సవ్ లో పాల్గొన్నారు. ఎలమంచిలి నియోజకవర్గంలో మాత్రం తెలుగు దేశం పార్టీ నాయకులు దుమ్మా కొట్టడం సర్వత్రా చర్చనీయాంశంగా ఉంది. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు మధ్య విభేదాలు కొనసాగుతున్నా యనడానికి ఈ అనకాపల్లి ఉత్సవ్ ను ఉదాహరణగా పేర్కొనవచ్చు. జిల్లా అధికార యంత్రాంగం మాత్రం ప్రగడ కు ఆహ్వానం పంపినట్లుగా సమాచారం, మరి ప్రగడతో పాటు పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు, గవర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణతో పాటు జిల్లా, మండల స్థాయి నాయకులు ఎవరూ ఎందుకు పాల్గొనలేదు ? జనసేన, టీడీపీ రెండు కళ్లుగా భావిస్తున్నానని ఇటీవల చెప్పిన ఎమ్మెల్యే సుందరపు వీరిని ఆహ్వానించలేదా ? లేక ఆహ్వానించినా వీరు హాజరు కాలేదా? ఏదేమైనప్పటికీ జరిగిన, జరుగుతున్న పరిణామాల పట్ల ఇరు పార్టీల కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతున్న ఎలమంచిలి నియోజకవర్గంలో రెండు పార్టీలు ఐక్యతగా పనిచేస్తే కూటమికి కంచుకోటగా మారుతుందని, ఇరు పార్టీల కేడర్ మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని, కానీ రోజు రోజుకు దూరం పెరుగుతుందని వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధ్యక్షులకు బాధ్యత లేదా...? కూటమి పార్టీల మధ్య ఎవరూ చిచ్చు పెట్టలేదని, మరో పదిసంవత్సరాలు కలిసి అధికారంలో ఉంటామని ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబు, అటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్బుతుంటే ఈ నియోజకవర్గంలో మాత్రం ఎందుకిలా? ఇరు పార్టీల అధ్యక్షులు ఏం మెట్టు దిగని సుందరపు, అగ్రనాయకుల సాక్షిగా బయటపడ్డ వర్గపోరు చేస్తున్నారు? అంటూ కేడర్ మండిపడుతున్నారు. అవకాపల్లి ఉత్సవ్ ఘనంగా జరపాలని ప్రభుత్వ పెద్దలు ఆదేశించినప్పటికీ వీరు పట్టినట్లుగా ఎందుకు ఉన్నారు ప్రధానంగా ఈ బాధ్యత టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు పై ఉంది. అనకాపల్లి ఉత్సవ్ నిర్వహణకు ముందు ఎలమంచిలి నియోజకవర్గంపై వీరు ఎందుకు దృష్టి సారించలేదు ? ఇరు వర్గాల నాయకులను కలిపే ప్రయత్నం ఎందుకు చేయలేదు ? ఎలమంచిలి. నియోజకవర్గంలో రెండు వర్గాలుగా ఉండే వైసీపీ ఇపుడు ఐక్యతతో ముందుకు సాగుతుంది. కొత్తరెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో వైసీపీ శ్రేణులు చేపట్టిన పోరు బాటకు నియోజకవర్గంలో కూటమి పార్టీలు, ఖంగుతిన్నాయి. తర్వాత తెలుగు దేశం పార్టీ తేరుకుని ప్ర భుత్వంపై పత్తిడి తీసుకువచ్చింది. పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉండే వైసీపీ శ్రేణులు ఏకమైనపుడు మరి వీరి కెందుకు పనికిమాలిన ఇగోలు అంటూ తెలుగు దేశం, జనసేన పార్టీ శ్రేణులు తలలు పట్టుకుంటున్నాయి. ప్రజల దృష్టిలో, ప్రతిపక్షాలు దృష్టిలో ఇంకా పలుచన అవ్వకముందే ఇరు పార్టీల అధ్యక్షులు మేల్కొని ఈ ఎపిసోడ్ కు ఫుల్ స్టాప్ పెట్టాలని వీరు కోరుతున్నారు.

# పూడిమడకలో మాఘ పౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం





**అచ్యుతాపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** పూడిమడక మాఘ పౌర్ణమి జాతర వేడుకలు ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం జగన్నాథ స్వామి ఆలయంలో జాగరణ, ఆదివారం ఉదయం మాఘపౌర్ణమి సందర్భంగా భక్తుల పుణ్య సముద్ర స్నానాలు, ఉదయం ఐదు గంటలకు సుదర్శన స్వామికి చక్రస్నానం, అనంతరం ఆలయంలో గల వేణుగోపాల స్వామి, లక్ష్మీదేవి, సుభద్ర బలరామ సహిత జగన్నాథస్వామి దర్శించుకుంటారు. జాతర పతిష్ట బందోబస్తు, ఏర్పాట్లును పరిశీలించిన డీఎస్పీ పూడిమడక తీరంలో మాఘ పౌర్ణమికి జరుగుతున్న జాతరను శు క్రవారం డీఎస్పీ విష్ణు స్వరూప్ సందర్శించారు. సముద్ర స్నానాలకు లక్ష మంది పైగా తరలి రానున్నందున వారికి ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టేందుకు సిఐ చంద్రశేఖరరావుతో చర్చించారు. గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచడం, వాహ నాల పార్కింగ్ సాంస్కృతిక కార్యక్రమాల వేదికల వద్ద చేప ట్టాల్సిన బందోబస్తు ఏర్పాటులను పరిశీలిం చారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ భక్తులు సముద్రంలో ఎక్కువ దూరం వెళ్లకుండా నివారించేందుకు తీరంలో పడ వల్ని ఒకదానితో మరొకటి తాళ్లతో కట్టి ఉంచు తున్నామన్నారు. తీరంలో హై మాస్ట్ లైట్లు, మైక్లు, సీసీ కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు. సీఐలు, పది మంది ఎస్సైలు, 150 మంది పోలీసులతో బందోబస్తు, తీరంలో 30 మంది గజఈతగాళ్లను అందుబాటులో వుంచుతామని కెమెరాలతో పర్యవేక్షించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. చెప్పారు. ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండా డ్రోన్ మాఘ పౌర్ణమి జాతరకు 45 ప్రతేక బస్సులు, ప్రత్యా మ్నాయ రహదారులు అనకాపల్లి డిపో నుంచి 45 ప్రత్యేక బస్సులు నడుపు తున్నామని డిపో మేనేజర్ అనుమశ్రీ పారు. అచ్యుతాపురం జంక్షన్లో ఫ్లైఓవర్ నిర్మాణం జరుగు తున్నందున పూడిమడకకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేశామని సీఐ చెప్పారు. అనకాపల్లి, పరవాడవైపు నుంచి వచ్చే భక్తులు మడుతూరు జంక్షన్ మీదుగా సెజ్ రోడ్డు లో పూడిమడకకు వెళ్లేందుకు మార్గం ఏర్పాటు చేశా మన్నారు. అలాగే అచ్యుతాపురం జంక్షన్ దాటిన తర్వాత మండల కాంప్లెక్స్ రోడ్డు, మార్టూరు రోడ్డు మీదగా కూడా పూడిమడక వెళ్లవచ్చున్నారు. ఎలమంచిలి నుంచి వచ్చే భక్తులు అచ్యుతాపురానికి ఐదు కిలోమీటర్ల దూరంలోని ఎలమంచిలి రోడ్డులో గల వెంకటాపురం జంక్షన్ సెజ్ షనరావాస కాలనీ మీదుగా వెళ్లవచ్చున్నారు

# ఉప్పవరంలో వితంతువు పెన్షణ్ కు నాలుగేళ్ల నిరీక్షణకు ముగింపు

**- కూటమి ప్రభుత్వంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా మంజూరు**



**అచ్యుతాపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం ఉప్పవరం గ్రామానికి చెందిన అలమండ నాగమణి (భర్త: చంటి) గత నాలుగు సంవత్సరాలుగా వితంతు పెన్షన్ కోసంకార్యాలయాల చుట్టూ తిరుగుతూ నిరీక్షణలోనే మిగిలిపోయింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, మన ప్రియతమ నాయకులు గౌరవనీయులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ గారి చొరవతో ఈ నెల నుండి ఆమెకు నూతన వితంతు పెన్షన్ మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత నాయకులు ఆమె నివాసానికి వెళ్లి ఎన్టీఆర్ పెన్షన్ భరోసాను స్వయంగా అందజేశారు. నాలుగేళ్లుగా ఎదురుచూసిన న్యాయం లభించడంతో నాగమణి ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోటిడిపి సీనియర్ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ కూనిశెట్టి సత్తిబాబు, కొలగాని శేషు, చిన్ని ధర్మరాజు, షేక్ వెంకోజీ,జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులుచిన్నదొరబాబు,జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోమాకుల రవిప్రసాద్, కాయలఅప్పలరాజుమరియు ఉప్పవరం సచివాలయ అధికారి శ్రావణ్ గారు తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు వేగంగా అందుతున్నాయనడానికి ఇదే స్పష్టమైన ఉదాహరణగాస్థానికులు అభిప్రాయపడుతున్నరు.

# ఉపమాక వెంకన్న ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత





**నక్కపల్లి, జనవరి 31, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నైతిక విలువలు), ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఉపమాక వెంకన్న ఆలయాన్ని దర్శించి ప్రవచనం అందించనున్న నేపథ్యంలో ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర హోం మంత్రి అనిత పరిశీలించారు.ప్రవచన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరు కానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.వేదిక, తాగునీరు, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని మంత్రి అనిత దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమము లో నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్,కొప్పిసెట్టి బుజ్జి ,గింజాల లక్ష్మణరావు, కురశీదాసు నూకరాజు, కొప్పిసెట్టి కొండబాబు, వైబోయిన రమణ, గుర్రం రామకృష్ణ, ఆబద్దం, తోలేటి శ్రీను, వాసు తడితరులు పోల్గొన్నారు.

# ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుందరుపు విజయకుమార్



**అచ్చుతాపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా.. ఎలమంచిలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పర్యటన. అచ్చుతాపురం మండలం అప్పన పాలెం చోడపల్లి గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేసిన ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి, ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న. ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన అప్పన్నపాలెం చోడపల్లి గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

: ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో స్థానిక బ్రాహ్మణ వీధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరించారు అలాగే రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ఇంటి వద్దకే చేరుతాయని పింఛన్ పెంచి ఒకటో తారీకు సెలవు దినాలు అయితే ముందు రోజే పంపిణీ చేసిన ఘనత దేశ చరిత్రలోనే ఒక్క చంద్రబాబు నాయుడు చెందుతుందని ఎమ్మెల్యే కొనియాడారు కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చర్చ్ పునర్నిర్మాణం కొరకు లక్ష రూపాయలు ధన సాయం చేసిన ముత్యాల వెంకటేశ్వరరావు



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 31, మేజర్‌న్యూస్:** దేవుడు పనిలో భాగస్వామి ని చేసినందుకు తనకెంతో సంతోషంగా ఉందని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక నర్సింగరావుపేటలోని గల ఎం.వి.ఆర్ ప్రధాన కార్యాలయం నందు పట్టణంలోని గాంధీ చౌక్ పరిధిలోగల ఇమ్మానుయేల్ ప్రేయర్ ఫెలోషిప్ సభ్యులు పాస్టర్ సిహెచ్ రాజు ఆధ్వర్యంలో వారి యొక్క చర్చ్ పునర్నిర్మాణం కోసం కలిశారు. ఈ మేరకు ఎం.వి.ఆర్ సానుకూలంగా స్పందించి వారికి లక్ష రూపాయలను ధన సాయం అందించారు. ఈ సందర్భంగా ఎం వి ఆర్ మాట్లాడుతూ, ఈ విధంగా చర్చ్ కి ధన సాయం చేయడం నేను ఒక వరం లా భావిస్తున్నానని మా ఇంటి ఆడపడుచులు వచ్చి నన్ను ధన సాయం చేయమంటే, చేయకుండా ఎలా ఉండగలుగుతానని అన్నారు. ఆ క్షణమే అక్కడికి వచ్చిన వారందరిలోని , ఎం వి ఆర్ తాలుకా సేవా గుణాన్ని చూసి ఎంతో ఆనందపడ్డారు. దీనిలో భాగంగా, వారందరూ ఎం వి ఆర్ కు సాలువా కప్పి మెడలో పూలమాలను వేసి, ఎం.వి.ఆర్ మీద ఉన్న ప్రేమాభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ యువసేన సభ్యులు గైపుర్ రాజు తో పాటు చర్చ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెట్రో డ్రగ్స్ ను పరిశీలించిన ఏపీపీసీబీ చైర్మన్ కృష్ణయ్య



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 31 ,మేజర్‌న్యూస్:** నక్కపల్లిలోని మెస్సర్స్ హెటెరో గ్రూప్ ఆఫ్ యూనిట్లను శనివారం ఏపీపీ సీపీ చైర్మన్ కృష్ణయ్య సందర్శించారు. హెట్రో డ్రగ్స్ వద్ద ఉన్నసహజ కాలువ, దానికి సమాంతరంగా నిర్మించిన ఛానల్ మరియు ఉప్పుటేరును కూడా సందర్శించారు. చైర్మన్ వెంట పొల్యూషన్ కంట్రోల్ పోర్ట్ ఈఈ ముకుందరావు, అనకాపల్లి జిల్లా మత్స్యశాఖడిడి, చీఫ్ సైంటిఫిక్, సిఎంఎఫ్ఆర్ఐ కూడా ఉప్పుటేరు సందర్శనలో పాల్గొన్నారు.

## పంట నమోదు తప్పనిసరి

– రైతులకు టెక్కలి ఏడీఏ జగన్మోహన్ రావు సూచన



**పాతపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** మండలంలోని పాతపట్నం కొరసవాడ గ్రామాల్లో జరుగుతున్న పంట నమోదు ను టెక్కలి సహాయ వ్యవసాయ సంచాలకులు కె జగన్మోహన్ రావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు తప్పకుండా చేసుకోవాలని తెలియజేశారు అదేవిధంగా మొక్కజొన్నలో పాటించవలసిన సస్యరక్షణ చర్యలు గురించి రైతులతో చర్చించి వివరించారు. రైతులు యూరియా కోసం ఎటువంటి అపోహాలొద్దని తప్పనిసరిగా రైతుకు కావలసిన యూరియా అందిస్తామని తెలియజేశారు యూరియా వాడకం శాస్త్రీయంగా ఉండాలని మితిమీరి వాడినట్లయితే నేలకు నష్టం జరగడమే కాకుండా మానవాళిపై కూడా దుష్ప్రభావం చూపుతొందని అదేవిధంగా చీడపీడ లాశించి పంట దిగుబడి కూడా తగ్గుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే సింహాచలం , గ్రామ వ్యవసాయ సహాయకులు ఝాన్సీ చాందిని , రైతులు పాపన్న ,ఆదినారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్కు వినతి

మెలియాపుట్టి. జనవరి 31. మేజర్ న్యూస్: మెలియాపుట్టి మండల



కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు టిడిపి పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. శనివారం పాతపట్నంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ. మెలియాపుట్టి చింతల గాదింగల చెరువు కు పెద్ద పద్మాపురం లిఫ్ట్ ఇరిగేషన్ నుండి చెరువుకు అదనంగా ఒక పాయింట్ ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టాయిలెట్లు, త్రాగడానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని, మెలియాపుట్టి లో.సులబ్ కాంప్లెక్స్ మంజూరు చేయాలన్నారు.అలాగే స్థానిక జూనియర్ కళాశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు, కోనేరు చెరువును అభివృద్ధి చేసి చెరువుగట్టుపై పార్కు ఏర్పాటు చేయాలని ,వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయుటకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామంలో పలు వీధులలో కాలువల లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ కు వివరించారు. మెలియాపుట్టి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి సహకరించాలని ఆయన కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు.

## కూటమి నేతల అపచారాలకు పరిహార పూజలు



**పాతపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీషీట్‌లో స్పష్టం చేయడం జరిగింది. కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఈరోజు పాతపట్నం నియోజకవర్గంలోని పాతపట్నం నందు మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, కలియుగ దైవం శ్రీ వెంటేశ్వర స్వామి వారు – కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరారు. నియోజకవర్గం మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు వివిధ హోదాల్లో ఉండే నాయకులు అభిమానులు పాల్గొని తిరుమల లడ్డూపై... చంద్రబాబు ఘోర అపచారాలు – పరిహార పూజలు చేశారు.

## ఉల్లాసంగా పలాస మున్సిపల్ చైర్మన్ గిరిబాబు వివాహ వార్షికోత్సవ వేడుకలు



**పాతపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు ఉష దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పలాస మండలంతో పాటు నియోజకవర్గ నలుమూలల నుంచి శనివారం వచ్చిన పలువురు ప్రముఖులు గిరిబాబు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మద్దు రామ్ ప్రసాద్ మాట్లాడుతూ చైర్మన్ గిరిబాబు నిరంతరం ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ.. తన సేవా తత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.అలాగే ఆయన సతీమణి ఉషారాణి మున్సిపల్ కౌన్సిలర్ గా కొంతకాలం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘానికి సేవలు అందించారని, ప్రస్తుతం ఆమె లైన్స్ క్లబ్ మహిళా విభాగం తరపున పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరి మనసుల్లో చోటు సంపాదించుకున్నారని అన్నారు. గిరిబాబు దంపతుల ప్రయాణం సుఖ సంతోషాలతో నిండి ప్రేమాభిమానాలు మరింతగా పెరగాలని భవిష్యత్తులో కూడా వారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి.. ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆ జంటపై ఉండాలని అన్నారు.కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, మున్సిపల్ సిబ్బంది, గిరిబాబు అభిమానులు డబ్బీరు నాగభూషణరావు, బడగల మధు, చక్రి, ప్రసాద్, మురళి తదితరులు ఉన్నారు.

## పింఛన్లతో వృద్ధులకు భరోసా



**మెలియాపుట్టి, జనవరి 31, మేజర్‌న్యూస్:** పింఛన్ల తో వృద్ధులకు భరోసా అని పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మెలియాపుట్టి లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రతీనెలా ఒకటో తేదీన – పింఛన్లు లబ్దిదారుల ఇంటివద్దనే అందచేయడం పింఛనుదారుల కళ్లల్లో పట్టరాని ఆనందం వ్యక్తమవుతుందని తెలిపారు. అయితే ప్రతినెల 1వ తేదీ న కూటమి ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఈనెల ఒక్క రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దుక్క. శంకర్ రెడ్డి, కార్యదర్శి శిష్టు కిషోర్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ ఈ .మోహనకృష్ణ, వీఆర్వో రాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ముకుందరావు, ,ఏఎన్ఎంలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి బొడ్డేడ ప్రసాద్

## – మాజీమంత్రులు కన్నబాబు, అమర్నాథ్



**మునగపాక, జనవరి 31, మేజర్‌న్యూస్:** ప్రజల నుంచి వచ్చి, ప్రజల కష్ట సుఖాలు తెలుసుకుని, ఇశీతటి జన సముద్రమైన ప్రజల అభిమానాన్ని పొందిన ప్రజా నాయకుడిగా బొడ్డేడ ప్రసాద్ గుర్తింపు లభించిందని మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్ అన్నారు, స్థానిక నందీశ్వర కళా ప్రాంగణము నందు అనకాపల్లి పార్లమెంట్ వైసిపి కన్వీనర్, అరుకు పార్లమెంట్ పరిశీలకులు, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ జన్మదినం పురస్కరించుకొని నాయకులు ప్రజల సమక్షంలో భారీ కేకులు కట్ చేసి, పేద ప్రజలకు దుప్పట్లు, చీరలు, పంపిణీ చేశారు, నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన మునగపాక ప్రాంతం అంటే రాష్ట్రంలోనే ఒక గుర్తింపు ఉందని, ఆ మునగపాకలో బొడ్డేడ ప్రసాద్ జన్మించడం ఎంతో అదృష్టమని అన్నారు సుమారు వందమంది కష్టపడి పనిచేసే రైతుల భార్యాభర్తలను సన్మానించి, వారికి నూతన వస్త్రాలను అందజేసి, అభిమానించారు,ఈ సందర్భంగా బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ అధికారం ఉన్న లేకపోయినా మీ అందరి సహాయ సహకారాలు, ఆశీస్సులే నన్ను ఇంతటి వాడిని చేశాయని, అన్నారు, నాకు చిన్నప్పట్నుంచి వ్యవసాయం,విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు అల వర్చుకొని, మీ అభిమానాలు, భగవంతుని ఆశీస్సులు నాకు శ్రీరామరక్ష అని అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశి బాబు,సర్పంచులు దిమ్మల అప్పారావు, బీశెట్టి గంగ అప్పలనాయుడు, ఆడారి త్రిమూర్తులు,మద్దాల నాగప్పారావు, సుందరపు తాతాజీ, బొడ్డేడ శ్రీనివాసరావు, కాండ్రేగులను నూకరాజు, కర్రీ పెద్దఅబ్బాయి, యందల సింహాచలం నాయుడు,,దొడ్డి కోటేశ్వరరావు ఎంపీటీసీలు మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు, మద్దాల వీరు నాయుడు, మల్ల కాశి సురేష్, బొడ్డేడ బుజ్జి, కాండ్రేగుల కిరణ్,కాండ్రేగుల శేషు, కర్రి మురళి, మాజీ ఎంపీపీలు దాసరి అప్పారావు, దొడ్డి వరాహ, దొడ్డి బుజ్జి, నాయకులు పెథకం శెట్టి రామ జోగినాయుడు, మల్ల కనుమ నాయుడు,పిట్ట మంగారెడ్డి, ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్, బీ సెట్ ఈశ్వరరావు, శ్రీపతి రామకృష్ణ, మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు చీర రమణమ్మ, అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్‌లో ఆర్టీవోగా ఎంపికైన సంతోషిని అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో ప్రాంతీయ రవాణా శాఖ అధికారి గా ఎంపికైన లగుడు సంతోషి శనివారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో స్పీకర్ ఆమెను ప్రత్యేక అభినందనలు తెలిపారు. నర్సీపట్నం మండలం సుబ్బారాయుడుపాలెం గ్రామానికి చెందిన సంతోషి, రెండు రోజుల వ్యవధిలోనే గ్రూప్-2 (ఏఎస్ఓ), గ్రూప్-1 (ఆర్టీవో) ఫలితాల్లో విజయం సాధించి ద్వంద్వ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ. సామాన్య నేపథ్యం నుండి వచ్చి, పట్టుదలతో శ్రమించి అత్యున్నత గెజిటెడ్ హోదాను సాధించడం గర్వకారణమని, ఆమె విజయం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంతోషి భర్త గోపి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్పెల్ బి పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థికి స్టేట్ లో థర్డ్ ప్రైజ్




**రావికమతం, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఇంగ్లీష్ మాద్యమంలో విద్యార్థుల ప్రావీణ్యం గుర్తించేందుకు నిర్వహించిన స్పెల్ బి పోటీలలో మర్పక మోడల్ స్కూల్ విద్యార్థి కె చైతన్య రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నిలిచారు. శనివారం విజయవాడలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు కు పోటీలు నిర్వహించారు. దీనిలో చైతన్య మూడో స్థానంలో నిలిచారు. ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ కృష్ణారెడ్డి చైతన్యకు మేమేంటో సర్టిఫికెట్ ఇచ్చి సత్కరించారు. స్పెల్ బి పోటీలలో మండల స్థాయి డివిజన్ స్థాయి జిల్లా స్థాయిలలో నిర్వహించిన పోటీలలో చైతన్య ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రస్థాయిలో మోడల్ స్కూల్ కు పేరు తెచ్చిన చైతన్యను ఉపాధ్యాయులు సహచర విద్యార్థులు అభినందించారు.

# హైస్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



**రావికమతం, జనవరి 31, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయ సిబ్బంది సమకూర్చిన నిధులతో స్టడీ మెటీరియల్ ప్రధానోపాధ్యాయులు బి.వి శ్రీనివాసరావు శనివారం పంపిణీ చేశారు .ఈ ఏడాది పాఠశాల నుంచి పదవ తరగతి పరీక్షలకు 80 మంది విద్యార్థులు హాజరుకాన్నారు. వీరందరూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఇప్పటికే వంద రోజుల యాక్షన్ ప్లాన్ అనుగుణంగా తరగతులు నిర్వహిస్తున్నారు. దీనికి తోడు మేధావి వర్గం రూపొందించిన స్టడీ మెటీరియల్ ను కూడ విద్యార్థులు చదివినయెడల మెరుగైన ఫలితాలు వస్తాయని ఉపాధ్యాయ సిబ్బంది భావించారు. ఖరీదైన ఈ మెటీరియల్ ను విద్యార్థుల తల్లిదండ్రులు కొనుగోలు చేసేందుకు వెనకడుగు వేసే అవకాశం ఉన్నందున ఉపాధ్యాయులు చందాలు వేసుకుని ఈ పుస్తకాలను సమకూర్చారు.

# ముఖ్యమంత్రి తల్లిని ఉద్దేశించి మాజీ మంత్రి అంబాటి రాంబాబు వాక్యాలు సరికాదు వెంటనే క్షమాపణ చెప్పాలి

## – ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు



**అచ్చుతాపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లిని ఉద్దేశించి మాజీ మంత్రివైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయా నీయమైనవి, ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు మాట్లాడుతూ అంబటి రాంబాబు మనుషులు మాట్లాడే భాష మాట్లాడకుండా అత్యంత నీచమైన భాషతో అవమానించిన అంబటి రాంబాబు బే షరతుగా క్షమాపణలు చెప్పాలి, తిరుపతి కల్తీ లడ్డు వ్యవహారం సీట్ కోర్టుకు సమర్పించడంతో దిక్కు తోచని స్థితిలో వైఎస్సార్సీపి, డై వర్షన్ రాజకీయాలలో భాగంగా నడిరోడ్డుపై చంద్రబాబు అమ్మను అత్యంత నీచమైన బాష తో అవమానించి శాంతిభద్రతలకు విగాథం కలిగించే విధంగా ప్రవర్తించిన అంబటి రాంబాబు తక్షణమే క్షమాపణ చెప్పాలని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు డిమాండ్ చేశారు.

# ఉపమాక లో చాగంటి ప్రవచనం



**నక్కపల్లి, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారి ఆహ్వానం మేరకు ఉప్మాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆవరణలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు కార్యక్రమం కోరకు స్థలపరిశీలన చేస్తున్నట్లు పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మాజి జడ్పీటీసీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు అన్నారు.ఫిబ్రవరి 5న ఉపమాక చాగంటి ప్రవచనాలు చేస్తున్నట్టు వాళ్ళు తెలిపారు. వారి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ కుర్మేశ్వరరావుగారు,పిఎసియస్ ఛైర్మన్లు కొప్పిశెట్టి బుజ్జి,దార్ల కృష్ణ, సత్య,టీడీపీ నాయకులు ఏరిపిల్లి అప్పలరాజు, తోలేటి శ్రీను, ఏడిద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువతను ఉర్రూతలూగించిన మిరియాల రామ్ సాంగ్స్





**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 31, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఉత్సవ్ లో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. స్థానిక కళాకారులు, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మిరియాల రామ్ ఆధ్వర్యంలో సాగిన కన్సర్ట్ విశేషంగా ఆకట్టుకుంది. ఆఖరి రోజు వేడుకలను వీక్షించేందుకు ప్రజలు పెద్దఎత్తున విచ్చేశారు. స్పీకర్ ఆయన్న పాత్రుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, సుందరపు విజయ్ కుమార్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జివిఎంసి మేయర్ పీలా శ్రీనివాస్ రావు, డి సిఎం ఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, పెద్ద ఎత్తున ప్రేక్షకులు పాల్గొన్నారు.

# మాథ్స్ ఒలింపిడ్ టెస్ట్ లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల జయకేతనం




**పోలాకి, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ తరఫున నిర్వహించిన మాథ్స్ ఒలింపిడ్ ప్రతిభా పరీక్ష యందు పోలాకి మండలం ఈదులవలస లో గల పీ.ఎం. శ్రీ ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ 8, సిల్వర్ 13 మరియు బ్రాంజ్ 12 మంది విద్యార్థులు మెడల్స్ సాధించారు. అదేవిధంగా 273 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. లెవెల్ 2 కు ఎనిమిది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పైడి ప్రవీణ మోడల్స్ తో విద్యార్థులకు సత్కరించి భవిష్యత్తులో మరింత ప్రతిభను విభిన్న పరీక్షలలో ప్రదర్శించి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బొడ్డేపల్లి శ్రీరామ్ మూర్తి గణిత విభాగ మరియు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాభివందనాలు తెలియజేశారు.

# పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

## - ఉత్తమ ఎంఈఓ కు సి ఆర్ ఎం టి కి ఘనసన్మానం

## - పూర్వ విద్యార్థుల ఘన సన్మానం





**నరసన్నపేట, జనవరి 31, మేజర్ న్యూస్:** రిపబ్లిక్ డే 2026 జిల్లా కలెక్టర్ చే ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా సత్కారం పొందిన ఉప్పాడ శాంతారావు, బెస్ట్ సి ఆర్ పి పాగోటి లక్ష్మణ రావు 2 పి దాలి నాయుడు ను ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో డిప్యూటీ తాసిల్దార్ గా ఎంపిక కాబడిన పాఠశాల పూర్వ విద్యార్థి దుంప మణికంఠ ను అతని సోదరుడు పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుతం హాంకాంగ్ దేశంలో చార్టెర్డ్ అకౌంటెంట్ పని చేస్తున్న దుంప ధర్మరాజును ఘనం గా సత్కరించుట జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట రావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రూపవతి, సాయి శ్రీనివాస్ శర్మ ఎంవీ రమణ, రాజేంద్ర నాయుడు, టి ఉపేంద్ర, డి లక్ష్మణ్ రావు, రమణా రావు,భారతి,నీలవేణి ఉపాధ్యాయులు, సీఆర్పీలు హాజరు అయ్యారు

# పారా మోటింగు లో విహరించిన ఎమ్మెల్యే పంచకర్ల



**పరవాడ, డిసెంబర్ 31, మేజర్‌న్యూస్:** మండలం లో గల ముత్యాలమ్మపాలెం బీచ్ లో అనకాపల్లి ఉత్సవ ఏర్పాట్ల ను పరిశీలిస్తు అక్కడ ఏర్పాటు చేసిన పారా మోటింగు లో బీచ్ లో షికారు చేశారు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలపై హోం మంత్రి అనిత ఫైర్

## - వైసీపీ నేతలు దిగజారిన రాజకీయాలు చేస్తున్నారు



**నక్కపల్లి, జనవరి 31, మేజర్‌న్యూస్:** వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర హోం మంత్రి అనిత తీవ్రంగా మండిపడ్డారు. అంబటి రాంబాబు చంద్రబాబు నాయుడు గారిపై మాట్లాడిన తీరు అత్యంత అనుచితమని ఆమె ధ్వజమెత్తారు. గతంలో గౌరవంగా "అంబటి రాంబాబు గారు" అని పిలిచేదాన్నని, కానీ ఇప్పుడు ఆ "గారు" అనే పదానికి కూడా ఆయన అర్హుడు కాదని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడిపై అంబటి రాంబాబు అత్యంత నీచంగా మాట్లాడారని, ఇటువంటి మాటలు ప్రజాస్వామ్యానికి హానికరమని అనిత అన్నారు. "ఇంటికి వెళ్లి నీ భార్యను, నీ కూతుర్ని అడగండి" అంటూ చేసిన వ్యాఖ్యలు సమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆమె తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలు విధ్వంసం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హోం మంత్రి స్పష్టం చేశారు. పోలీసులపై కూడా అత్యంత దారుణంగా దూషించారని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంబటి రాంబాబు లాంటి వ్యక్తుల కోసం మాట్లాడాల్సి రావడమే సిగ్గుచేటని అనిత వ్యాఖ్యానించారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో పట్టాభి గారు ఒక పదం ఉపయోగించారనే కారణంతో టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడి చేశారని గుర్తు చేశారు.నిబద్ధత కలిగిన నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడని అనిత పేర్కొన్నారు. చంద్రబాబు గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే ఖచ్చితంగా కఠిన చర్యలు ఉంటాయని, తప్పనిసరిగా కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. "సీఎం చంద్రబాబును ఒక మాట అంటే రాష్ట్ర ప్రజలందరినీ అవమానించినట్లే" అని అన్నారు. చంద్రబాబు నాయుడిపై అన్యాయంగా కేసులు పెట్టి జైలులో ఉంచినందుకే వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమైందని అనిత విమర్శించారు. మళ్లీ మంచి వ్యక్తిని టార్గెట్ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కల్తీ నెయ్యి అంశంలో వైసీపీపై రాష్ట్ర ప్రజలు ఉమ్మేస్తున్నారని, వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో కూడా కల్తీ చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ విషయంలో 250 కోట్ల రూపాయలకు పైగా స్కామ్ జరిగిందని అనిత తెలిపారు. ఈ అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అంబటి రాంబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మరోసారి స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎంత ముఖ్యమో, ప్రజల రక్షణ కూడా అంతే ముఖ్యమని హోం మంత్రి అనిత అన్నారు.

# తక్షణ మరమ్మత్తు.. లేదంటే తరలింపు

## - లక్ష్మీవానిపాలెం స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన గంటా



**మధురవాడ, జనవరి 31, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 6 వ వార్డు లక్ష్మీవానిపాలెం స్కూల్ భవనం మరమ్మతులను యుద్ధప్రాతిపదికన మొదలు పెట్టాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శనివారం 6 వ వార్డు పర్యటనలో భాగంగా స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. భవనం పెచ్చులూడి పోతున్నందున విద్యార్థుల భద్రత పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మరమ్మతులతో సమస్య పరిష్కారం కాని పక్షంలో స్కూల్ ను వేరే సురక్షిత భవనానికి తరలించాలని సూచించారు. ప్రహరీ గోడ కూడా పడిపోయే పరిస్థితిలో ఉన్నందున ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్కూల్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. సౌకర్యాల గురించి, విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

## - పార్కు నిర్వహణ భేష్



పీఎం పాలెం ఆఖరి బస్టాప్ హెచ్.బి.కాలనీ సమీపంలోని యోగా థీమ్ పార్కును నిర్వహిస్తున్న అసోసియేషన్ ను గంటా అభినందించారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసుకోవడం సహా పార్కుకు వచ్చే వారు కూర్చోవడానికి వెసులుబాటు కల్పిస్తున్నామని, ఫంక్షన్ల కోసం పార్కు ప్రదేశాన్ని అద్దెకు ఇస్తున్నామని నిర్వాహకులు వివరించారు. పార్కును చక్కగా అభివృద్ధి చేస్తున్న అసోసియేషన్ ను ఆదర్శంగా తీసుకుని.. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఆయా కాలనీ అసోసియేషన్లు పార్కులను దత్తత తీసుకోవాలని సూచించారు. కాలనీ వాసులు రూ.5 లక్షలు ఖర్చు చేసి పార్కులో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలియజేయగా.. ఇకమీదట పార్కులో కావాల్సిన పనులు జీవీఎంసీ చేపడుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పీఎం పాలెంలో జీవీఎంసీ ఓపెన్ స్పేస్ స్థలాన్ని సందర్శించి.. ఆ ఖాళీ స్థలంలో తక్షణమే పార్కు, వాకింగ్ ట్రాక్ వంటి వసతులను ఏర్పాటు చేయాలన్నారు.

## - రోడ్డు మీద డెబ్రీస్ ఇంకా ఎంతకాలం ఉంచుతారు?




పీఎం పాలెం మెయిన్ రోడ్డు వెంబడి డ్రైనేజీ పక్కనే కుప్పలుగా వేసిన డెబ్రీస్ ను తక్షణమే తొలగించాలని గంటా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ప్రధాన కాల్వల పైన వేసిన ప్రైవేట్ పలకలను పగలగొట్టడం వల్ల పోగైన డెబ్రీస్ కారణంగా ట్రాఫిక్ కు కూడా ఇబ్బంది కలుగుతోంది. సంక్రాంతి ముందు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో డెబ్రీస్ ఇప్పటికీ ఎందుకు క్లియర్ చేయలేదని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడిని, ఏసీపీ శాస్త్రిని ప్రశ్నించారు. ఇంకా ఎంతకాలం ఉంచుతారని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, యార్లగడ్డ జీవన్ కుమార్, గరే గుర్నాథ్, మాన్యాల సోంబాబు, మొల్లి లక్ష్మణరావు, దాసరి శ్రీనివాస్, లొడగల జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, కృష్ణయ్య, సంతోష్ నాయుడు, గొల్లంగి ఆనంద్ బాబు, మామిడి దుర్గారావు, అచ్యుతరావు, నాగోతి సూర్య ప్రకాష్, పి. నాగేశ్వరరావు, వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.కులు పాల్గొన్నారు.

# ఒక్కరోజు ముందుగానే సంక్షేమం..



**నరసన్నపేట, జనవరి 31, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటం ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యతిస్తుందని, ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా సంక్షేమము ఆగకుండా ఒక్కరోజు ముందుగానే వృద్ధులకు వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని చిట్టిబాబు అన్నారు. స్థానిక నేతాజీ వీధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తిరుపతి లడ్డు కల్తీ కి గత ప్రభుత్వం చేసిన ప్రయత్నం భగవంతుడు కూడా క్షమించరని, ఏడుకొండలవాడి ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన అన్నారు.

# అవంతి లో విజయవంతగా రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు- సినర్జీ




**మాకవరపాలెం, జనవరి 31, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జనవరి 30,31 న సినర్జీ –షేపింగ్ టుమారో విత్ టెక్నాలజీ అనే శీర్షికతో ప్రారంభమైన రెండు రోజుల జాతీయ సాంకేతిక సమావేశం విజయవంతంగా ముగిసాయి. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత, రాజ్యసభ మాజీ సభ్యులు ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం విశ్వమానవ సోదర తత్త్వం కలిగిన దేశం అని అన్నారు. ఇటువంటిదేశంలో పుట్టినందుకు గర్వపడాలి అన్నారు. ఆంగ్ల భాష నేర్చుకోవాలి కాని మాతృమూర్తిలాంటి మాతృబాష తెలుగును మరచిపోతున్నారన్నారు. ఆంగ్ల భాషపై వ్యామోహంతో మాతృబాష చరిత్ర మరుగున పడవేయవద్దని చెప్పారు. సాంకేతికతను అభివృద్ధి చేసుకొని ఇతర దేశాలలో మంచి ఉద్యోగాలు సంపాదించాలకానీ భరత మాతను మరచి పోవద్దని సూచన చేసారు. అనంతరం భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము జీవిత సాఫల్యాన్ని రచించిన పుస్తకాన్ని అవంతి కళాశాలకు ఆయన బహుకరించారు.అనంతరం అవంతి విద్యా సంస్థలు అధినేత ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంకేతిక అభివృద్ధికి బాషా అడ్డంకి కాదని, అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఆంగ్ల బాషా లేకుండా అద్భుతమైన సాంకేతికతను అబివృద్ధి చేస్తున్నాయని ఉదహరిస్తూ, ప్రయోగాత్మక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. రెండురోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో అవంతి కళాశాల తో పాటు వివిధ కళాశాల నుంచి వివిధ విభాగాల నుండి 55 సాంకేతిక నమూనాలు, 280 కి పైగా పేపర్ ప్రజెంటేషన్స్, 88 కి పైగా పోస్టర్ ప్రజెంటేషన్స్, 180 గ్రూప్స్ టెక్నికల్ క్విజ్, కోడ్ హంట్ తో పాటు వ్యాసరచనలలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి గా రూ.10000/- ద్వితీయ బహుమతి గా 5000/- నగదు బహుమతి ప్రదానంచేశారు. కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రెటరీ డా.ఎమ్. ప్రియాంక, ఇన్ఫోసిస్ గ్రూప్ మేనేజర్ కిషోర్ కుమార్, బార్కు సైంటిఫిక్ ఆఫీసర్ పి. నారాయణరావు, అమ్సూర్ టెక్నాలజీస్ డైరెక్టర్ సునీల్ కోడి, కళాశాల ప్రిన్సిపాల్ సి. మోహన్ రావు హాజరయ్యారు.

# నేడు అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

**– జిల్లా అధ్యక్షుడు భరణికాన బాబురావు**



**కసింకోట, జనవరి 31, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక నేడు (ఆదివారం) కసింకోట నూకాంబిక ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భరణికాన బాబురావు తెలిపారు. కశింకోటలో స్థానిక నూకాంబిక ఫంక్షన్ హాల్ లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా యాదవ సంక్షేమ సంఘానికి సంఘ నిబంధన ప్రకారం మూడు సంవత్సరాలు పూర్తయ్యాని తెలిపారు. అందువలన ఆదివారం జిల్లా సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంతవరకు ఏడు నియోజకవర్గాలలో నియోజకవర్గస్థాయి, మండల స్థాయి సంఘ ఎన్నికలు నిర్వహించినట్లు చెప్పారు. ఆదివారం నిర్వహించ దలచిన జిల్లా యాదవ సంఘం ఎన్నిక కార్యక్రమానికి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలోని నియోజకవర్గ, మండల స్థాయి యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఇంతవరకు జిల్లా సంఘం ఆధ్వర్యంలో యాదవ సామాజిక వర్గానికి సంఘం తరుపున పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. ముఖ్యంగా యాదవులలో విద్యకు ప్రాముఖ్యత సంఘం కల్పించిందని చెప్పారు. యాదవ కులంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లలో అత్యంత ప్రతిభా చూపిన విద్యార్థులకు తమ సొంత నిధులతో నగదు ప్రోత్సాహాలు అందించామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వలన ప్రమాదల వలన నష్టపోయిన గొర్రెలు, మేకలు పెంపకం దారులైన యాదవులకు తన సొంత నిధులు, దాతల సహాయంతో ఆర్థికంగా తోడ్పడ్డామని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు వైద్య పరంగా తమ సంఘం సేవలందించిందని తెలిపారు. నిరాశ్రయులకు యాదవ సంఘం భరోసా కల్పించిందని బాబురావు చెప్పారు. ఈ కార్యక్రమానికి యాదవ్ సంఘం ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు విధిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంఘ ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీ నివాసరావు, కరక సోమునాయుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు భరణికాన నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు వియ్యపు సింహాచలం, అనకాపల్లి నియోజకవర్గ సంఘం అధ్యక్షులు పంచదార్ల సూరిబాబు, అనకాపల్లి మండల సంఘం అధ్యక్షుడు పంచదార్ల కన్నారావు, జిల్లా ప్రచార కార్యదర్శి లండ అప్పన్న, జిల్లా నాయకులు బంధం వెంకటరమణ, బోరా సోమునాయుడు, యువజన నాయకులు బాధపు హరికృష్ణ, బాలిబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రీ వెంటనే రాజీనామా చేయాలి

**– మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు**



**విమాడుగుల, జనవరి 31, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో లడ్డు తయారీవిషయంలో నెయ్యితో జంతువులు కొవ్వు కలిసిందం టూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమిప్రభుత్వం చేసిన తప్పుడు ప్రసారము పూర్తి అసచ్ఛమని సుప్రీంకోర్టుకు సమర్పించిన చార్జ్ సీట్లో సీట్ పేర్కొందని మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు శనివారం ఉదయం మాడుగుల మండలంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ కు కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధిప్రసాదించాల ని కోరుతూ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి జరిగిందని తప్పుడు ప్రసారం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే రాజీనామా చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు డిమాండ్ చేశారు దేవాలయాలు కడిగినంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోతాయని దీనికి తగ్గ మూల్యం చెల్లించవలసి వస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ వైస్ ఎంపీపీ కొత్తపల్లిశ్రీనివాసరావు ఎంపీపీ పొలిమేర విజయలక్ష్మి మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతిమాజీ మార్కెటకమిటీ చైర్మన్ సానా పతి కొండలరావు సర్పంచులు గొల్లవిల్లి సంజీవరావు కర్రి గణేష్ తాళ్లపరెడ్డి రాంబాబు కృష్ణమూర్తి ఎంపీటీసీలో సర్పంచులు కో ఆప్షన్ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ సాయి హాస్పిటలలో మెగా బ్లడ్ బ్యాంక్

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మరియు పప్పల చలపతిరావు**



**అచ్చుతాపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** పవన్ సాయి చారిటబుల్ మరియు పవన్ సాయి వ్యవస్థాపకులు పి రామారావు ఆధ్వర్యంలో అచ్యుతాపురం జంక్షన్‌లోని పవన్ సాయి హాస్పిటల్ ప్రాంగణంలో నిర్వహించిన మెగా రక్తదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు లిపల్లా శ్రీనివాసరావు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ రక్తదాన శిబిరంలో అనేకమంది స్వచ్ఛంద రక్తదాతలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయడం అభినందనీయం. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న బాధితులకు సకాలంలో రక్తం అందించాలనే గొప్ప సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన పవన్ సాయి హాస్పిటల్ వ్యవస్థాపకులు పి రామారావు కి గాజువాక తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు అభినందనలు ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలిచి, మరెందరో యువతను సేవా మార్గంలో ముందుకు నడిపిస్తాయని ఆశిద్దాం.

# మార్చి 10న మోదకొండమ్మ తీర్థ మహోత్సవం



**విమాడుగుల, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రప్రజల ఆరాధ్య దేవత, ఈ ప్రాంత ప్రజల ఇలవేల్పు అయిన మాడుగుల మోదకొండమ్మ తల్లి తీర్థ మహోత్సవం మార్చి 10న అనగా మంగళవారం నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు తెలిపారు. మంగళవారం ఆలయ పాలకవర్గం తో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తీర్థానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు నిర్ణయించి త్వరలో పూర్తి చేస్తామని పుర ప్రజలు, భక్తులు, ఆరోజు అమ్మవారి చల్లని ఆశీస్సులు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో ఆలయ కమిటీ నిర్వాహకులు దంగేటి సూర్యారావు, శ్రీనాధు శ్రీనివాసరావు, భీమరశెట్టి పైడి నాయుడు, చల్లా రామస్వామి, ఇంకా పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వర్లను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 31, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం లో గల గౌరి పరమేశ్వర ఉత్సవం సందర్భంగా శనివారం రావులపాలెంలో గల గౌరీ పరమేశ్వరుల ఆలయం లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్కు ఆలయ అధికారులు సాంప్రదాయప్రకారం స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బాలికల భద్రతే లక్ష్యం..

- శంఖభ్రత-సంకల్పం"తో ఆత్మరక్షణలో కొత్త ధైర్యం
- విద్యార్థుల భద్రత పై సీపీ బాధ్యత
- పోలీసుల వినూత్న కార్యక్రమానికి ప్రజల హర్షాతిరేకం



**పెందుర్తి, జనవరి 31, మేజర్‌న్యూస్:** బాలికల భద్రతకు భరోసా కల్పిస్తూ,ఆత్మవిశ్వాసం,ఆత్మరక్షణ సామర్థ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా విశాఖ పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి దృఢ సంకల్పంతో ప్రారంభమైన "శంఖబ్రత--సంకల్పం" కార్యక్రమం క్షేత్రస్థాయిలో బలంగా ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా పెందుర్తి పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల బాలికలకు నిర్వహించిన ఆత్మరక్షణ శిక్షణా కార్యక్రమం విశేష స్పందన లభించింది. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని చినముషిడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలను ఉద్దేశించి ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ నాయకత్వంలో ఎస్సై షేక్ జిలాని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారు. ఆపత్కాలంలో ఎలా



స్పందించాలి..ప్రాయోగిక శిక్షణ బాలికలకు ఎదురయ్యే అనుకోని ప్రమాదాలు, ఆపత్కాల పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, దురుద్దేశంతో ఎదురయ్యే వ్యక్తుల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై సులభమైన విధానంలో ప్రాయోగిక శిక్షణ అందించారు. భయాన్ని జయించి ధైర్యంగా నిలబడేలా, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించే పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడంతో బాలికలు ఎంతో ఉత్సాహం చూపారు. పోలీసుల మాటలతో పెరిగిన ఆత్మవిశ్వాసం శిక్షణా కార్యక్రమం సందర్భంగా పోలీస్ అధికారులు బాలికలతో స్నేహపూర్వకంగా మెలిగి, వారికి ధైర్యం నింపే మాటలతో అవగాహన కల్పించారు. ఏ సమస్య ఎదురైనా పోలీస్ వ్యవస్థ తమ వెంట ఉందన్న విశ్వాసాన్ని బాలికల మనసుల్లో నాటారు. కమిషనర్ ఆలోచనకు క్షేత్రస్థాయిలో కార్యరూపండా. శంఖబ్రత బాగ్చి దూరదృష్టిని క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ, బాలికల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్న పెందుర్తి పోలీసుల కృషి ప్రశంసనీయమని స్థానిక ప్రజలు, విద్యా సంస్థల ప్రతినిధులు కొనియాడుతున్నారు. ఇలాంటి కార్యక్రమాలు బాలికలకు కేవలం రక్షణనే కాదు, సమాజంలో ధైర్యంగా ముందుకు సాగే శక్తిని కూడా ఇస్తాయని వారు అభిప్రాయపడ్డారు. సురక్షిత భవిష్యత్తుకు బాటలు బాలికలు భయంలేకుండా చదువుకొని, తమ లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలంటే భద్రత అత్యంత కీలకమని భావించిన కమిషనర్ ఆలోచనతో రూపొందిన "శంఖబ్రత--సంకల్పం" కార్యక్రమం రాబోయే రోజుల్లో మరిన్ని ప్రాంతాల్లో కొనసాగనుంది. విశాఖ సిటీ పోలీసులు చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమం బాలికల భద్రతలో కొత్త అధ్యాయాన్ని తెరలేపుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# తిరుమల పవిత్రతపై చంద్రబాబు ఆడిన కపట నాటకం బట్టబయలు

## భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త చిన్న శ్రీను

**భీమిలి, జనవరి 31, మేజర్‌న్యూస్:** తిరుమల లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కూటమి నేతలు చేసిన విష ప్రచారం పూర్తిగా అసత్యమని సిబిఐ విచారణలో తేలిపోయిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మరియు విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పేర్కొన్నారు. భక్తుల మనోభావాలతో ఆడుకుంటున్న కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు భీమిలి, కీతినపేటలోని ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిన్న శ్రీను మాట్లాడుతూ.. "చంద్రబాబు నాయుడు రాజకీయ స్వార్థం కోసం తిరుమల వేదికగా ఆడిన నాటకం బట్టబయలైంది. కోట్లాది మంది భక్తులు ఆరాధించే వేంకటేశ్వర స్వామిని, పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకోవడం అత్యంత నీచమైన చర్య. రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇంతటి దుర్మార్గపు ప్రచారాన్ని ఎన్నడూ చూడలేదు," అని మండిపడ్డారు. చంద్రబాబు చేసిన దుష్ప్రచారాన్ని సాక్షాత్తు తిరుమల వేంకటేశ్వర స్వామియే తిప్పికొట్టారని, సుప్రీంకోర్టు వ్యాఖ్యలతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలతో



ఆటలా అని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిశించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం భక్తుల సెంటిమెంట్లను దెబ్బతీస్తూ, పవిత్ర ఆలయ ప్రతిష్టను మసకబార్చేలా చంద్రబాబు వ్యవహరించారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల పవిత్రతను కాపాడటంలో రాజీ పడలేదని, చంద్రబాబు అలవాటు ప్రకారం చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎంపీపీ వాసు రాజు, మండల పార్టీ అధ్యక్షులు గాడు శ్రీను , 1వ వార్డు కార్పొరేటర్ అక్రమాన్ని రామ్ నాయుడు , జగ్గుపల్లి ప్రసాద్ , భాస్కర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జీరో వెంకట రెడ్డి , హరికిరణ్ , దబ్బీర్ ప్రశాంతి , వెంకటేష్ , నరసింగరావు, మధు, ఎల్లాజీ ,స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డుపై తోపుడు బండ్లు ను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు

- ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు ఆధ్వర్యంలో తోపుడు బండ్లు తొలగింపు



**ఆనందపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వేములవలస జంక్షన్ లో నిత్యం ప్రజలు రద్దీగా తమ కార్యకలాపాలు సాగిస్తూ ఉంటారు. ఇంతటి రద్దీ ప్రాంతంలో పాత బ్రిడ్జి క్రింద రోడ్డుకు ఇరువైపులా రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ కొందరు తోపుడు బళ్ళు పెట్టేస్తున్నారు. ఇది గమనించిన ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తోపుడుబలును తొలగించి ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలగకుండా తోపుడుబళ్లను తొలగించారు. ఇప్పటికే ఆనందపురంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువయ్యాయని, ఇలా రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు చేస్తే క్షమించేది లేదని తోపుడు బండ్ల వ్యాపారస్తులను హెచ్చరించారు. వాహన చోదకులకు ఇబ్బంది కలుగకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ఎన్నిసార్లు చెప్పినా కూడా ఇలా రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగే పరిస్థితి తీసుకురావటం మానడం లేదని, రాబోయే రోజుల్లో మరలా ఇలాంటి పరిస్థితి వస్తే కేసులు కూడా పెట్టడానికి వెనుకాడమని ఎస్ ఐ హెచ్చరించారు. ఆనందపురంలో ట్రాఫిక్ సమస్య వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండటం కోసం కృషి చేస్తున్న ఆనందపురం ట్రాఫిక్ పోలీసులను పలువురు వాహన చోదకులు అభినందించారు.

# పింఛన్లను పంపిణీ చేసిన నగర మేయర్



**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతోనే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఆర్థిక భరోసా కలుగుతుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన పెందుర్తి జోన్ జోన్ 96 వ వార్డు పరిధిలోని ద్రోణశీ రాజు నగర్ లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలతో పాటు దారిద్యరేఖకు దిగువన ఉన్న వారికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కనీస అవసరాలు తీర్చుకోలేని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దీర్ఘకాలిక రోగులకు చంద్రబాబు అండగా ఉంటూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రతినెల 1వ తేదీన అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందిస్తున్నారని, ఫిబ్రవరి నెల కు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛను ఒక్కరోజు ముందుగా ద్రోణశీరాజు నగర్ లోని అర్హులైన వారికి జనవరి 31న అందించడం జరిగిందని తెలిపారు. సామాజిక పింఛన్ల పెంపు అనేది తెలుగుదేశం ప్రభుత్వం తోనే సాధ్యమని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జోన్ జోనల్ కమిషనర్ హెచ్. శంకర్రావు, జీవీఎంసీ ఏపీడి, 96 వ వార్డు టిడిపి పార్టీ సెక్రెటరీ పీలా జితేంద్ర తోపాటు వార్డు నాయకులు అచ్చిబాబు గణేష్ ,రమేష్, పెంటకోట శ్రీను, అయితం శెట్టి నూకరాజు, సచివాలయం వార్డు కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం కూడా ఫ్లవర్ షో కొనసాగింపు

**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్సవ్ లో భాగంగా వి ఎం ఆర్ డి ఎ ఆధ్వర్యంలో సెంట్రల్ పార్క్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫ్లవర్ షో ఆదివారం కూడా కొనసాగుతోందని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ తెలిపారు. పుష్ప ప్రదర్శనకు వస్తున్న అనూహ్య స్పందన మరియు సందర్శకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అవకాశాన్ని సందర్శకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# పోక్సో చట్టంపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలి



**శృంగవరపుకోట, జనవరి 31, మేజర్‌న్యూస్:** పోక్సో చట్టంపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని అర్బన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. నారాయణమూర్తి అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎంఈఓ నరసింహారావు అధ్యక్షతన విద్యార్థినిలకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా చట్టంలోని నేరాలు గురించి మరియు వాటికి విధించే శిక్షలు గురించి, ఏ చర్యలు చట్టపరిదిలో నేరంగా పరిమించబడతాయో తెలియజేస్తూ పిల్లలకు గుడ్ షర్ట్స్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించామన్నారు. మరియు పిల్లలు ఏదైనా లైంగిక పరమైన చర్య గురించి టీచర్లకు తెలియజేస్తే టీచర్స్ ఏ విధంగా పోలీసులకు తెలియపరచాలో వివరించడమైనదని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత నైపుణ్యాభివృద్ధి పై
# అవగాహన శిబిరం



**ఆనందపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆనందపురం మండలంలోని ముచ్చెర్ల గ్రామంలో పరిశుభ్రత, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా నిర్వహించారు. జెడ్‌పిహెచ్ పాఠశాల చుట్టుపక్కల గ్రామ పరిసరాలను ఎన్ఎస్ఎస్ గ్రూప్ శుభ్రం చేసింది. ఇందులో భాగంగా వారు తాగునీటి ట్యాంక్ చుట్టూ శుభ్రం చేసి, విరిగిన నీటి కుళాయిలను మరమ్మతు చేశారు. అనంతరం గ్రామం లోని మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం, ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు పరిశుభ్రమైన పరిస్థితులను సమగ్రపరచడం వంటి అవగాహనను కల్పించడం ద్వారా పరిశుభ్రతను కాపాడుకోవడం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ పీవో ఎ. సౌధామి. పి.దుర్గ సారథ్యం వహించారు.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్ జత రాష్ట్రానికి అరిష్టం

**• శ్రీవారి భక్తులకు చంద్రబాబు అండ్ కో మోకరిల్లి క్షమాపణ చెప్పాలి • 54 ఎకరాల ప్రభుత్వ భూమి గీతం కబ్జాకు రెగ్యులైజేషన్ చట్ట విరుద్ధం • కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీవారికి పూజలు • వాసుపల్లి ఆధ్వర్యంలో అల్లిపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు**



**విశాఖపట్నం, జనవరి 31, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ పాపాన జతకట్టారో అప్పటి నుండి రాష్ట్రానికి అరిష్టం పట్టుకుందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ 33వ వార్డ్ అల్లిపురం వెంకటేశ్వర మెట్ట, వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వాసుపల్లి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, గుడి బయట కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం ప్రతి ఇంటికి కొబ్బరికాయ పూజ సామాగ్రి నీ ప్రజలకు అందజేసి రాష్ట్రానికి పట్టిన అరిష్టం పోవాలని శ్రీ వెంకటేశ్వర స్వామికి శాంతి పూజలు చేయాలని కోరారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేసిన తప్పులు, పాపాలకు రాష్ట్రంలో ఎటువంటి నష్టం జరగకుండా వెంకటేశ్వర స్వామికి పూజలు చేయమని, ఇంటింటికి వెళ్లి కొబ్బరికాయలు అందజేశామన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఆరిలోవ, జనవరి 31, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు శ్రీ కృష్ణాపురంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు ఆరిలోవ పోలీసులు తెలిపారు. హనుమంతవాక నుంచి సింహాచలం వైపు గుబ్బల మహేశ్ (37) అనే వ్యక్తి బైక్పై వెళ్తుండగా చెట్టు కొమ్మ తగలడంతో బైక్ అదుపు తప్పి డివైడర్ ను ఢీ కొట్టింది. ఘటనా స్థలంలో మహేష్ మృతి చెందినట్లు తెలిపారు. వెనుకాల కూర్చున్న వ్యక్తికి స్వల్ప గాయలైయ్యాయన్నారు.

# ఏటీఎం ల్లో 'సహాయం' పేరుతో మోసం..

- **కార్డులు మార్చి లక్షల రూపాయల దోపిడీ**
- **వృద్ధులు-మహిళలే టార్గెట్...**
- **పాత నేరస్తుడి అరాచకం**
- **అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచన**



**(మధురవాడ :మేజర్ న్యూస్)**

విశాఖ నగరంలో ఏటీఎం కేంద్రాలను వేదికగా చేసుకుని అమాయకులను మోసగించి, కార్డులు మారుస్తూ నగదు అపహరిస్తున్న కిలాడీ దొంగను పీ.ఎం.పాలెం క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.2.55 లక్షల నగదును స్వాధీనం చేసుకుని, కోర్టు రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వేగవంతమైన దర్యాప్తుతో మరోసారి ఏటీఎం మోసాలకు చెక్ పడింది.ఈ నెల 20న పీ.ఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఏటీఎం కేంద్రంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బ్యాలెన్స్ చెక్ చేసుకుంటున్న ఓ యువతిని గమనించిన నిందితుడు, సహాయం చేస్తున్నట్లు నటిస్తూ మాటల్లో పెట్టాడు.పిన్ నంబర్ తెలుసుకుని కార్డు మార్పిడినిందితుడు వింజమూరి సత్య శివరామ ప్రసాద్ (60),వాంబే కాలనీ, అన్నా కాంటీన్ ఎదురుగా బి-బ్లాక్, జి.ఎఫ్--1 నివాసిగా పోలీసులు గుర్తించారు.చాకచక్యంగా యువతి పిన్ నంబర్ తెలుసుకున్న నిందితుడు తన వద్ద ఉన్న పనికిరాని కార్డుతో ఆమె ఏటీఎం కార్డును మార్పిడి చేసి అక్కడి నుంచి తప్పించుకున్నాడు.మధురవాడలో రూ.3 లక్షల విత్‌డ్రాకార్డు మార్చుకున్న అనంతరం నిందితుడు మధురవాడ కార్ షెడ్ కూడలి వద్ద ఉన్న ఎస్‌బిఐ ఏటీఎం నుంచి సుమారు రూ.3 లక్షల నగదును విత్‌డ్రా చేసినట్లు విచారణలో వెల్లడైంది.తర్వాత ఖాతాలో నగదు లేకపోవడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది.

### సీసీ కెమెరాలే ఆధారం గా అరెస్ట్

బాధితురాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీ.ఎం.పాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.ఏటీఎం కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజ్‌ను జల్లెడ పట్టి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు.గతంలో పలు కేసుల్లో ఉన్న నిందితుడు. ఏడేళ్ల జైలు శిక్ష అనుభవించిననిందితుడు గతంలో త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడ్డాడని,అలాగే ఏటీఎం కార్డు మార్పిడి కేసుల్లో ఇప్పటికే ఏడేళ్ల జైలు శిక్ష అనుభవించి వచ్చిన వాడేనని పోలీసులు వెల్లడించారు.ప్రధానంగా వృద్ధులు, మహిళలు, సాంకేతిక పరిజ్ఞానం లేని వారినే లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నాడని తెలిపారు.ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు విశాఖ సిటీ క్రైమ్ డీసీపీ కె. లతామాధురి, ఏసీపీ ఏ. నరసింహ మూర్తి పర్యవేక్షణలో జరిగింది. సీఐ బి.ఎస్.ఎస్. ప్రకాష్, ఎస్ఐ సివ్వల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో నిందితుడిని పట్టుకున్నారు.నిందితుడి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన ఏఎస్ఐ అమర్ శేఖర్, హెచ్‌సి బాలరాజు, పిసి రవి, నాగరాజు, మల్లిక్, నాయుడు, నాగేశ్వరరావులను ఉన్నతాధికారులు అభినందించారు. పోలీసుల హెచ్చరిక ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దని, పిన్ నంబర్ నమోదు సమయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని పోలీసులు ప్రజలకు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రిపబ్లిక్ డే పెరేడ్లో మెరిసిన గీతం ఎన్సిసి కేడెట్లు

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 31, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం చెందిన ఇద్దరు ఎన్.సి.సి కేడెట్లు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే క్యాంప్ (ఆసి) -2026లో ఆంధ్రప్రదేశ్-తెలంగాణ ఎన్సిసి డైరక్టరేట్కు ప్రతినిధులుగా పాల్గొని ప్రతిభను చాటారు. జాతీయ స్థాయిలో ఏటా ఎన్ సి సి కేడెట్లు ఈ ఆర్డిసి శిబిరానికి ఎంపిక కావడం తమ కెరీర్లో ప్రతిష్టాత్మకంగా భావిస్తారు. అతి తక్కువ మందికి మాత్రమే ఈ అవకాశం లభిస్తుంది.గీతం విశ్వవిద్యాలయంలో బి.ఎ. సైకాలజీ (హనర్స్) చదువుతున్న సర్జెంట్ వెలగా మోహిత్ మౌర్య మూడు నెలల పాటు సాగిన కఠినమైన ఎంపిక ప్రక్రియలో తన ప్రతిభను చాటి ముఖ్యంగా ఐదు వరస శిక్షణా శిభిరాలు, యాభై రోజులకు పైగా కఠినమైన శిక్షణలో పాల్గొని శారీరక దృఢత్వం, డ్రిల్లో నైపుణ్యం, నాయకత్వం లక్షణాలు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పనిచేసే సామర్థ్యం, దీర్ఘకాల ఒత్తిడిని తట్టుకునే మానసిక ధైర్యాన్ని ప్రదర్శించారు. ఆర్డిసి-2026లో ఆయనను యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ కోసం స్పాన్సర్ కేడెట్గా ఎంపిక చేయడంతో పాటు, కిర్గిజాజన్ దేశానికి చెందిన ప్రతినిధి బృందానికి డెలిగేషన్ లీడర్ గా నియమించారు. ఈ బాధ్యత ద్వారా ఆయన అంతర్జాతీయ వేదికపై భారత్ కు ప్రాతినిధ్యం వహించారు. రిపబ్లిక్ డే క్యాంప్లో అత్యంత అత్యంత ప్రాముఖ్యత గల కార్యక్రమమైన ప్రధాన ర్యాలీలో పాల్గొనే గౌరవం ఈ ఏడాది ఆయనకు లభించింది.అలాగే గీతం విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సర్జెంట్ స్వర్ణ కొలగోట్ల సహితం ఆర్డిసిలో గీతం తరుపున పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థి దశ నుంచే ఎన్స సి




కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్న అమె ఎన్ సి సి "ఎ" సర్టిఫికేట్ను విజయవంతంగా పూర్తిచేశారు. ఎన్ సి సి డైరక్టరేట్ స్థాయిలో నిర్వహించిన అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా ఎంపికయ్యారు. ఆర్డిసిలో పాల్గొనడం ద్వారా ఆమెకు జాతీయ స్థాయి శిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం లభించడంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న కేడెట్ల పరస్పర మెలకువ పెరిగింది. ఇది ఆమె దేశ భక్తి, జాతీయ ఐక్యత మరియు సామాజిక బాధ్యత విలువలను మరింత బలోపేతం చేసింది. కాగా గీతం విద్యార్థుల ప్రతిభను గీతం వి సి ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం ఎన్.సి.సి అధికారులు అభినందించారు.

# ఆనందపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఆర్.ఎం.పి డాక్టర్స్ ఘన సన్మానం

**ఆనందపురం, జనవరి 31, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వేములవలస గ్రామంలోని ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆనందపురం ప్రెస్ క్లబ్ నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత ప్రశంసనీయమని పేర్కొన్నారు. గ్రామీణ వైద్యుల సేవలను వెలుగులోకి తీసుకువచ్చేది పత్రికలేనని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా పత్రికలు నిలుస్తున్నాయని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డబ్బీర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్ఎంపీ వైద్యులు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి దొంతల చిన్న శ్రీను మాట్లాడుతూ వైద్యులు దైవంతో సమానమని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స అందించేది గ్రామీణ వైద్యులేనని తెలిపారు. గ్రామీణ వైద్యులు సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని, వృత్తి నిర్వహణలో సేవాభావం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ రెడ్డి విజయ్ లక్ష్మయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దాల కల అయిన ప్రెస్ క్లబ్ ఏర్పాటు సాకారమైందని ఆనందం వ్యక్తం చేశారు. కోశాధికారి రౌతు నాగరాజు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ఇంటికే వెళ్లి వైద్య సేవలు అందించేది గ్రామీణ వైద్యులేనని గుర్తుచేశారు. మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నప్పటికీ గ్రామాల్లో ప్రాథమిక వైద్యం అందించడంలో ఆర్ఎంపీ వైద్యుల పాత్ర కీలకమని అన్నారు.

